ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-7-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 179, పేజీలు : 10+4 వెల : 6.50

అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ముందడుగు 5లో

3 పేపర్లకు.. 3 జిల్లాల్లో పరీక్ష కేంద్రాలు 6లో



నీటిలో తేలియాడుతున్న హన్మకొండ

# జల విపత్తు

## వణుకుతున్న వరంగల్లు

### నీటిపై తేలియాడుతున్న వందల కాలనీలు

### పునరావాస కేంద్రాల్లో బాధితులు

**ప్రభాతవార్త- హన్మకొండ:** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన కుంభవృష్టి ఓరుగల్లును కుదిపేసింది. చారిత్రాత్మకమైన వరంగల్, హన్మకొండ, కాజీపేట త్రిసిటి నగరాలు నీటమునిగి నదులను తలపిస్తున్నాయి. ఇంకా వందల కాలనీలు జల దిగ్బంధంలోనే చిక్కుకొని వేల ఇండ్లు నీటమునగా వేలాది మంది నిరాశ్రయులుగా పునరావాస కేంద్రాల్లోనే బిక్కుబిక్కు మంటున్నారు. శుక్రవారం వరం ≫2

## వివిధ ప్రాంతాల్లో 17మంది మృతి

### జల దిగ్బంధంలో 52 గ్రామాలు

### పలు కాల్వలు, చెరువులకు గండి

7లో




భద్రాద్రిలో సహాయకార్యక్రమాలకు సిద్ధంగా ఉంచిన హెలికాప్టర్

## భద్రాద్రి వద్ద గోదావరికి మూడో ప్రమాద హెచ్చరిక

### ద్వీపకల్పంగా మారిన బూర్గంపహాడ్

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి ఉప్పెనగా మారి శుక్రవారం రాత్రి 8.43 గంటలకు 53 అడుగులకు చేరుకుని 14,32,336 క్యూసెక్కుల వరద నీటితో ప్రవహిస్తుంది. దీంతో జిల్లా కలెక్టర్ మూడవ ప్రమాద హెచ్చరిక ఉత్తర్వులను జారీ చేశారు. చివరి ప్రమాద హెచ్చరికను అధిగమించి నేటి ఉదయానికి 60 అడుగులకు చేరే అవకాశం ఉన్నట్లు జిల్లాకలెక్టర్ ప్రియాంకఅలా తెలియజేశారు. వరదల అత్యవసర సమయాల్లో ఉపయోగించడానికి హెలికాప్టర్ సిద్ధం చేసినట్లు తెలియజేశారు. గోదావరి బేసిన్‌లోని ఉపనదులైన ఇంద్రావతి, ప్రాణహిత, తాలిపేరు, కిన్నెరసాని వంటి నదులతో పాటు వాగులు, వంకలు ≫2



## ఏ చర్యలు తీసుకున్నారు?

### వరద ప్రాంతాల పరిస్థితిపై 31న నివేదిక ఇవ్వండి: ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై28:** తెలంగాణ హైకోర్టులో పలు కీలక పిటీషన్లపై శుక్రవారంనాడు ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణలో గత కొన్ని రోజులుగా కురుస్తోన్న భారీ వర్షాలు, వరదలపై ప్రభుత్వం తీసుకున్న సహాయక చర్యలపై డాక్టర్ చెరుకు సుధాకర్ వేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ వరద బాధితుల సహాయార్థం వరద ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పిటీషనర్ తరఫున వాదించిన న్యాయవాది చిక్కుడు ప్రభాకర్... భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టుల పరిసర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు భయాందోళనలో ఉన్నారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మా సనం స్పందిస్తూ వరద ≫2

## అభిషేక్, కవిత, నళిని పిటిషన్లపై జవాబివ్వండి

### ఇడికి 'సుప్రీం' ఆదేశం

3లో

# 3 నుంచి అసెంబ్లీ

### ఎన్నికల నేపథ్యంలో ఇవే చివరి సమావేశాలు

### సమరానికి కత్తులు నూరుతున్న అధికార, విపక్షాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై28:** తెలంగాణలో అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు వచ్చే నెల(ఆగస్టు) మూడో తేదీ నుంచి జరగనున్నాయి. సమావేశాల నిర్వహణపై ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 12వ తేదీన ముగిశాయి. ఆర్నెల్లు గడువు ప్రకారం ఆగస్టు 11లోపు ఉభయ సభలు తిరిగి సమావేశం కావాల్సి ఉంది. దీంతో మూడో తేదీ నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నవంబర్ లేదా డిసెంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇవే చివరి సమావేశాలు అయ్యే అవకాశం ఉంది. దీంతో ఎన్నికలే లక్ష్యంగా ఈ సమావేశాల్లో వివిధ అంశాలపై చర్చ జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కీలక నిర్ణయాలపై ప్రకటన చేసే అవకాశం ఉంది. కొత్త బిల్లులు సహా గవర్నర్ తిప్పి పంపిన బిల్లులపై కూడా ఉభయ సభల్లో చర్చించే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రధాన ప్రతిపక్షాలు వ్యూహాలతో సిద్ధమైపోయాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో ప్రధానంగా నెలకొన్న సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తనున్నాయి.

రాష్ట్రాన్ని చిగురుటాకులా వణికిస్తున్న భారీ వరదల సమయంలో రాష్ట్రం ప్రభుత్వం చేసిన సహాయక చర్యల అంశం, జిహెచ్‌ఎంసీ అభివృద్ధి.... ఇలా చాలా అంశాలు చర్చకు రానున్నాయి. ఎన్నికలకు ముందు ఈ సమావేశాలే చివరి సమావేశాలు కావడంతో మంత్రుల అవినీతి, పలు శాఖల్లో అక్రమాలు, ఓఆర్ఆర్ టెండర్ తదితర అంశాలు ఉభయ సభల్లో చర్చించనున్నారు. ఈనేపథ్యంలో ఈసారి సమావేశాలు హాట్‌హాట్‌గా నడుస్తాయని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ప్రతిపక్షాల వ్యూహాలకు తిప్పికొట్టే విధంగా అధికార బిఆర్‌ఎస్ కూడా సిద్ధమైంది. ఈనేపథ్యంలో రాష్ట్రంలో వచ్చిన వర్షాలు.... వాటివల్ల సంభవించిన వరదలు, ఇంకా ఇతర అంశాలపై చర్చించేందుకు ఈనెల 31న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సిఎం కెసిఆర్ అధ్యక్షతన 40నుంచి 50 అంశా ≫2

## 31న కేబినెట్ భేటీ

### దాదాపు 50 అంశాలపై చర్చించే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై 28:** రాష్ట్ర మంత్రివర్గం సోమవారం సమావేశం కానుంది. 31వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగనుంది. దాదాపు 40 నుంచి 50 అంశాలపై కేబినెట్ సమావేశంలో చర్చ జరగనున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. రాష్ట్రంలో కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు, సంబం ≫2



శుక్రవారం జిహెచ్‌ఎంసి కార్యాలయం వద్ద ధర్నా జరుపుతున్న కాంగ్రెస్ నేతలు

## వరద సాయం కోసం జిహెచ్‌ఎంసి ముట్టడి

### బాధితులకు 15వేలు ఇవ్వాలని కాంగ్రెస్ నేతల డిమాండ్

**హైదరాబాద్, జులై 28 ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసి ముట్టడి బైఠాయింపులతో కాంగ్రెస్ నేతలు ప్రజల వరద బాధలపై ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు. వరద బాధితులను ఆదుకోవాలని కోరుతూ హైదరబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. శుక్రవారం గన్‌పార్క్ నుంచి జిహెచ్ ఎంసి కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. జిహెచ్‌ఎంసి కార్యాలయం ముట్టడించి లోనికి చొచ్చుకొని పోయేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లు రవి, వి.హనుమంతరావు, మాజీ ఎంపి అంజన్‌కుమార్, కోదండరెడ్డి అనీల్‌యాదవ్, విజయారెడ్డిల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వ నిర్లక్ష్యవైఖరిని నిందిస్తూ నినాదాలు చేశారు.వర్షాకాలంలో కాలనీల్లో వరద చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. పోలీసులు కార్యకర్తలను కట్టడి చేశారు. ఈ సందర్భంగా పోలీసులతో వాగ్వాదంకు కార్యకర్తలు నేతలు దిగారు. చివరకు వినతి పత్రం ఇవ్వడానికి ప్రధాననేతలను అనుమతించారు. జిహెచ్‌ఎంసి కమీషనర్ రొనాల్డ్ ≫2

## అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు



### క్షేత్ర స్థాయి పరిస్థితులపై సిఎం కెసిఆర్ ఆరా

### ముంపు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలపై మంత్రులకు ఫోన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై28:** రాష్ట్రంలో కుండపోతగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రెండో రోజు క్షేత్ర స్థాయి పరిస్థితులపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆరా తీశారు. శుక్రవారంనాడు సిఎం కెసిఆర్ ప్రగతి భవన్ నుంచి స్వయంగా సమీక్షించారు. వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో కొనసాగుతున్న సహాయ, పునరావాస కార్యక్రమాలపై మంత్రులు,ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులతో మాట్లాడి క్షేత్ర స్థాయిలో పరిస్థితులను తెలుసుకున్నారు. పలు ముంపు, వరద ప్రభావిత ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగానికి సలహాలు, సూచనలిచ్చారు.వరదలు తగ్గుముఖం పట్టి బురదమయైన ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమన్వయం చేశారు. రక్షణ,పునరావాస,సహాయ చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, సహాయక బృందాలు అప్రమత్త మయ్యాయి. సిఎం ఆదేశాలతో పునారావాస కేంద్రాల్లో విస్తృతంగా సౌకర్యాలు ఏర్పాటుచేశారు. సురక్షిత ప్రాంతాలకుతరలించిన ప్రజలకు వైద్యం,వసతి భోజన ≫2

## 6 లక్షలు పైగా ఎకరాలు నీట మునక

7లో

## మరో మూడు రోజులు మోస్తరు వర్షాలు

2లో

## కళ్ల ముందే మృత్యువు ఒడిలోకి

### హృదయ విదారక ఘటన

**ఏటూర్‌నాగారం, జులై 28, ప్రభాతవార్త:** వరద భీభత్సంతో కళ్ల ముందే మృత్యువు ఒడిలోకి చేరిన ములుగు జిల్లా, ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే .. భారీ వర్షాలు, వరదల వల్ల జంపన్న వాగు ఉధృతికి కొండాయి గ్రామంలో 8 మంది గల్లైంతయ్యారు. గ్రామంలో వరద నీరు చేరుతుండటంతో సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్తున్న క్రమంలో గ్రామస్థులలో 8 మంది వరద ఉధృతికి కొట్టుకుపోయి మృతి చెందడంతో కళ్ల ముందే తోటి వారు మృత్యువు ఒడిలోకి చేరడంతో గ్రామస్థులు జీర్ణించుకోలేక పోతున్నారు. జంపన్న వాగులో గురువారం గల్లంతైన 8 మృత దేహాలు శుక్రవారం లభ్యం కాగా, ఏడు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఏటూర్‌నాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు.

ఒక మృతదేహానికి గ్రామంలోనే అంత్య క్రియలు నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం,ఓఎస్‌డి అశోక్ కుమార్, ఎండిఆర్‌ఎఫ్ బృంధాలు, స్థానిక ఎస్‌ఐ కృష్ణ ప్రసాద్, పోలీస్ సిబ్బంది ప్రత్యేక చొరవతో మృత దేహాలను దొడ్ల గ్రామం సమీపంలోని జంపన్న వాగు ఒడ్డు వద్ద మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. గురువారం జరిగిన విషాద సంఘటనతో కొండాయి, మలాల్య, దొడ్ల గ్రామాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.





హన్మకొండలో వరదనీటిలో ఆహారపదార్థాలను తరలిస్తున్న దృశ్యం

# జల విపత్తు

≫ వేలాది క్యూసెక్కుల నీటితో ప్రవహిస్తూ గోదావరి నదిలోకి కలుస్తుంది. దీనికి తోడు గోదావరి బేసిన్‌లోని ఎగువభాగమైన మహారాష్ట్రలోని భారీ వర్షాల కారణం చేత శ్రీరామసాగర్‌కు భారీ స్థాయిలో వరద నీరు చేరుతుంది. శ్రీరామ్‌సాగర్ గేట్లు ఎత్తి లక్షలాది క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. లక్ష్మీబ్యారేజ్ నుండి 85 గేట్లను తెరిచి 14,01,250 క్యూసెక్కుల వరద నీటితో దిగువనకు ప్రవహిస్తుంది. ఈ వరద ఉధృతితో ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరి ఉగ్రరూపందాల్చి ప్రమాదస్థాయినిమించి ప్రవహిస్తూ తెలంగాణ సరిహద్దులో ఒడిస్సా,ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర రహదారులపైకి వరద నీటితో రాకపోకలు నిలిచిపోయాయి. భద్రాచలంలో ఎగువ భాగాన నుండి వస్తున్న వరదతో గోదావరి ఉగ్రరూపం దాల్చి పొంగి ప్రవహిస్తుంది. ఇప్పటికే భద్రాచలం డివిజన్‌లో ఏడు రోడ్డు మార్గాలను పూర్తిస్థాయిగా భారికేడ్లు పెట్టి ప్రజలెవ్వరూ ప్రయాణించకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశారు. భద్రాచలం - చర్ల జాతీయ రహదారి, భద్రాచలం-కూనవరం జాతీయ రహదారి, సారపాక-బూర్గంపహాడ్ జాతీయ రహదారి, సారపాక - నెల్లిపాకబంజర్, 28వ జాతీయ రహదారులపై వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు మార్గాలను పూర్తిగా మూసివేసి అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, అనుదీప్ దురిశెట్టి, పీవో ప్రతీక్‌జైన్, ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్పీ వినీత్, ఏఎస్పీ పారితోష్‌పంకజ్, వరదప్రభావిత ప్రాంతాల డివిజన్, మండల స్థాయి అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించి లోతట్టు ప్రాంత ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలని, ప్రజలెవ్వరూ గోదావరిని చూడడం కొరకు, చేపల వేటకు నది పరివాహక ప్రాంతానికి చేరకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఇప్పటికే 30 గ్రామాలలో 45 ఆవాసాల్లో 22 పునరావాస కేంద్రాల్లోకి 1593 కుటుంబాలను 4987 మంది నిర్వాసితులను తరలించినట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. పునరావాస కేంద్రాలను మరింత పెంచుతూ ప్రజలను అప్రమత్తం చేస్తూ గోదావరి ముంపుకు లోనయ్యే మరిన్ని లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించడం జరుగుతుందని తెలియ జేశారు. పునరావాసకేంద్రాల్లో తలదాచుకుంటున్న ప్రజలకు నాణ్యమైన భోజనం, మంచి నీటివసతి, కల్పించాలని తహసిల్దార్‌లకు, ఎంపీడీవోలకు ఆదేశించారు. వైద్యశాఖ అధికారు లకు అత్యవసర వైద్యశిభిరాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో వరద ప్రభావితమండలాలలో అధికారులు విడివిడిగా పర్యటిస్తూ స్థానిక వరద సహాయక చర్యల ప్రత్యేకాధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

**ద్వీపకల్పంగా మారిన బూర్గంపహాడ్**

భద్రాచలానికి గోదావరి అవతలి ఒడ్డున ఉన్న బూర్గంపహాడ్ మండలంలో గోదావరి వరదల ఉధృతి తీవ్రస్థాయిలో ఉంది. భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారీ సమయానికే బూర్గంపహాడ్ మండల కేంద్రం నుండి పారిశ్రామిక ప్రాంతమైన సారపాక 28వ జాతీయ రహదారి, బూర్గంపహాడ్ నుండి ఆంధ్ర ప్రాంతమైన కుక్కునూరు జాతీయ రహదారి, సారపాక నుండి నెల్లిపాక బంజర వెళ్లే జాతీయ రహదారి వరద నీటితో సంబంధాలు తెగిపోయాయి. దీంతో బూర్గంపహాడ్ మండల కేంద్రం ద్వీపకల్పంగా మారింది. ఇప్పటికే సుమారు 250 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు అధికారులు తెలియజేశారు. వరద ఉధృతి మరింత పెరిగితే మరిన్ని కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సి వస్తుందని, అందుకు అధికారులంతా సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

# వణుకుతున్న వరంగల్లు

≫ గల్‌లో వాన తగ్గినా వరద నీరు తగ్గక ప్రధాన రహదారులన్ని ఎటు చూసినా జలమయంగానే మారాయి. భారీ వర్షాలకు హన్మకొండ వరంగల్ మధ్యలో చారిత్రాత్మకమైన భద్రకాళి చెరువు వరద ఉధృతికి తెగడంతో పోతన నగర్, కాకతీయ నగర్, రంగంపేట, ఎంజిఎం జంక్షన్‌తో పాటు ములుగు రోడ్డు జంక్షన్, ఆటోనగర్, కరీమాబాద్ సిరంగరాజుతోట, గేటుబజార్ అనేక కాలనీలు నీటమునిగాయి. హన్మకొండలోని వడ్డెపెల్లి చెరువు, బట్టపల్లిలోని ఊర చెరువు నిండుకుండలా నిండి మత్తడి పోస్తుండటంతో హన్మకొండ వరంగల్ వర్షపు నీటితో పాటు నగరంలో నాలాల డ్రైనేజి నీరు తోడవ్వడంతో వరద ఉధృతితో నగరంతో నాలాలు ఉప్పొంగి నదులను తలపిస్తున్నాయి. లోతట్లు ప్రాంతాల కాలనీల ప్రజలు గత మూడు రోజులుగా తమ ఇండ్లలోనికి నీరు రావడంతో కట్టుబట్టలతో పరుగో, పరుగో అంటూ ఆవాస పునరావాస కేంద్రాలకు పరుగులు పెట్టారు. కాగా వరద నీటితో ఇండ్లలో ఉన్న వస్తువులు, నగదు వంట సామాగ్రి సర్వం నీటి పాలు అవ్వగా కట్టు బట్టలే మిగిలాయని పునరావాస కేంద్రాల్లో వరద బాదితులు ముర్రో అంటున్నారు.

వృద్దులు పిల్లలతో మహిళలతో గత నాలుగు రోజులుగా మునిగిన తమ సొంత ఇండ్లను వదిలి కట్టుబట్టలతోనే ఉంటున్నామని బాధితులు పడుతున్న బాద వర్ణానాతీతం కాగా జిల్లా యంత్రాంగం, నగర ఎమ్మెల్యేలు పునరావాసాల్లో ఉన్న బాదితులను పరామర్శించి తక్షణ అవసరాలరిత్య ఆహార పొట్లాలను అందిస్తున్నప్పటికి తమకు జరిగిన భారీ నష్టాన్ని ఎవరు పూడ్చగలరని బాదితులు బావురుమంటున్నారు.

కాగా నీట మునిగిన అనేక కాలనీలకు విద్యుత్ లేక అందకారంలోనే మగ్గుతున్నాయి. భారీ వర్షాలకు హన్మకొండ వరంగల్ ప్రధాన రహదారి కొట్టుకుపోయి నయింనగర్ పెద్దమోరి వద్ద వంతెన కూలడంతో కరీంనగర్ హన్మకొండ జాతీయ రహదారి రాకపోకలు బందయ్యాయి. అదేవిధంగా హన్మకొండ హంటర్ రోడ్డు సంతోషిమాతకాలనీ పూర్తిగా నీటమునగగా వరంగల్ హంటర్ బ్రిడ్జి ఏరియా ఇంకా నీటితోనే సముద్రాన్ని తలపిస్తుంది. వరంగల్ నుండి ఖమ్మంకు పోయే రహదారి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. కాజీపేట వరంగల్ హన్మకొండకు లింక్‌గా ఉన్న హంటర్ రోడ్డు రాకపోకలు సైతం బందయ్యాయి. హన్మకొండ నగరంలోని జవహార్‌కాలనీ, ఆర్టీసి కాలనీ, పరిమిలకాలనీ, గోపాలపురం, వాజ్‌పయ్‌నగర్, కేయూ జంక్షన్ నయీంనగర్ ప్రాంతాలు ప్రధాన రహదారులన్ని వరద నీటితోనే నిండి ఉన్నాయి. ఖాజీపేట, మడికొండలోని వైఎస్ఆర్ నగర్ కాలనీ, డిజిల్‌కాలనీ, హన్మకొండలోని న్యూశాయంపేట, ప్రకాష్‌రెడ్డిపేట, లోతట్లు ప్రాంతమైన పోస్టల్ కాలనీలు రహదారులన్ని జలద్రిగ్భందంలోనే చిక్కుకున్నాయి.

కాగా అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టినప్ప టికి పదుల సంఖ్యలో కాలనీల నీరు ఇంకా నీటమునిగే ఉండటం ఆయా కాలనీల వరద బాధితులు అధికార యంత్రాంగంపై మండి పడుతున్నారు.

## అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు

≫ సదుపాయాలు కల్పించారు.మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార పొట్లాలు, తాగునీరు, మందులను హెలికాప్టర్ ద్వారా అందించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి మూడో రోజూ గోదావరి ముంపునకు గురైన వరద ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఖమ్మం జిల్లా మున్నేరు వాగు తగ్గు ముఖం పట్టే వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని మంత్రి పువ్వాడ అధికారులను ఆదేశించారు. ముగులు జిల్లాలో భారీ వర్షాలు,ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలపై మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్ష చేపట్టారు. వరద ఉధృతి తగ్గి పరిస్థితులు కుదుటపడుతున్న జిహెచ్‌ఎంసీ పరిధిలో సహాయక కార్యక్రమాలను కొనసాగించాలని మంత్రి కెటిఆర్ అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు తగ్గి పరిస్థితులు కుదుటపడుతున్నందున పలువురు మంత్రులు ఆయా ప్రాంతాల్లో సహాయక చర్యలతో పాటు అంటు వ్యాధులు ప్రబలకుండా పటిష్ట కార్యాచరణను అనుసరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు.



శుక్రవారం గుజరాత్ గాంధీనగర్‌లో సెమికాన్ ఇండియా ఎగ్జిబిషన్ సందర్శించిన ప్రధాని మోడీ

# 31న కేబినెట్ భేటీ

≫ ధిత అంశాలు,ప్రభుత్వ చర్యలపై మంత్రివర్గం సమీక్షించనుంది. అకాల వర్షాల నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ రంగంలో తలెత్తిన పరిస్థితులపై అంచనా వేస్తూ... అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. వర్షాలు,వరదల కారణంగా ఆస్తి నష్టం, పంట నష్టం,ప్రాణ నష్టం జరగడంతో మంత్రివర్గం ఈ విషయాలపై చర్చించేందుకు సన్నద్ధమైంది. రాష్ట్రంలో ఉధృతంగా కురిసన వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లి రోడ్లు తెగిపోవడం, రవాణా మార్గాలకు జరిగిన నష్టంపై కూడా మంత్రివర్గం అంచనా వేయనుంది. యుద్ధ ప్రాతిపదికన రోడ్లను తిరిగి పునరుద్ధరించడం కోసం చేపట్టనున్న చర్యలపై మంత్రివర్గం చర్చించనుంది. టిఎస్‌ఆర్టీసికి సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఆర్టీసి ఉద్యోగులకు జీతభత్యాల పెంపు,తదితర అంశాలపై చర్చించి మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. శాసనసభ వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలు,బిల్లులపై కేబినెట్‌లో చర్చించనున్నారు. వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పురోగతి,తీసుకోవాల్సిన చర్యలు, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రాజకీయపరమైన అంశాలు సహా ఇతర అంశాలపై చర్చ జరగనుంది.

## ఏ చర్యలు తీసుకున్నారు?

≫ బాధితుల సహాయార్థం వరద ప్రాంతాల్లో ఎలాంటి చర్యలు తీసుకు న్నారో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే...వరదల్లో ఎంత మంది మరణించారు? బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించారా? అనే దానిపై నివేదిక ఇవ్వాలని కోరింది. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారా...లేదా? అనే విషయాలను కూడా వివరించాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పునరావాస కేంద్రాల్లో ఎలాంటి సదుపాయలు కల్పించారో చెప్పాలని హైకోర్టు తెలిపింది. వరదల పర్యవేక్షణ, సాయం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారా? డ్యామ్ పరిరక్షణ చట్టానికి అనుగుణంగా చర్యలు తీసుకున్నారా? అనే విషయాలపై సమగ్ర వివరాలతో ఈనెల 31వ తేదీన నివేదికఇవ్వాలనిహైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## 3 నుంచి అసెంబ్లీ

≫ లపై కేబినెట్ సమావేశంలో చర్చ జరగనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో కురుస్తున్న భారీ నుంచి అతి భారీ వర్షాల నేపథ్యంలో సంభవించిన వరదలు,సంబంధిత అంశాలు, ప్రభుత్వ చర్యలపై మంత్రివర్గం సమీక్షించనుంది. వరదలతో తలెత్తిన పరిస్థితులపై అంచనా వేస్తూ... అవనుసరించాల్సిన ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాలపై కూడా కేబినెట్ చర్చించనుంది. రోడ్డు, రవాణా పునరద్ధరణపై కేబినెట్‌లో చర్చించనున్నారు. ఆగస్టు 3వ తేదీ నుంచి ప్రారంభమయ్యే శాసనసభ వర్షాకాల సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలు, ఉభయ సభల్లో ఏయే బిల్లులను ప్రవేశపెట్టాలనే దానిపై కేబినెట్‌లో చర్చించనున్నారు. అలాగే ప్రతిపక్షాల వ్యూహాలను ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై కేబినెట్‌లో భేటీలో నిర్ణయాలు తీసుకోనున్నారు.

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై తగ్గిన వరద

### వాహనాల రాకపోకలకు అనుమతి

**హైదరాబాద్, జులై 28 ప్రభాతవార్త:** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వరద ప్రవాహం తగ్గింది. 26గంటల తరువాత ఐతవరం వద్ద రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. మున్నేరువాగుఉధృతితో ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలో ఐతవరం వద్ద గురువారం సాయంత్రం నాలుగు గంటలనుంచి వాహానాల రాకపోకలు నిలిపివేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. శుక్రవారం సాయంత్రానికి వరద తగ్గుముఖం పట్టడంతో ఐతవరం వద్ద జాతీయ రహదారిపై వాహానాల రాకపోకలకు అనుమతించారు. మొదట హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్ళే వాహానాలను అనుమతించారు. పోలీసులు దగ్గరుండి ఒక్కో వాహానాన్ని పంపిస్తున్నారు. 26 గంటల తరువాత ఐతవరం వద్ద రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఆర్టీసిఎండి సజ్జనార్ బస్సులు రద్దు చేశారు. అయితే రోడ్డు ఓపెన్ కాగానే మళ్లీ బస్సులు పునరుద్ధరించారు.

## మరో మూడు రోజులు మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** తెలంగాణలో వర్షాలు తగ్గుముఖంపట్టాయి. మరో మూడు రోజుల పాటు తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

తదుపరి మరో అల్పపీడనం ఏర్పడితేనే తప్ప ఇప్పట్లో వర్షాలు లేవని స్పష్టం చేసింది. దక్షిణ ఒడిశా పరిసరాల్లోని ఉత్తర ఆంధ్రప్రదేశ్ వద్ద ఉన్న అల్పపీడనం శుక్ర వారం బలహీన పడిందని తెలిపింది. షియర్ జోన్ 18 ఎన్ అక్షాంశం వెంబడి సగటు సముద్ర మట్టం నుండి 5.8 కిలోమీటర్ల ఎత్తు వద్ద కొనసాగుతోం దని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న తెలిపారు. శుక్రవారం దిగువ స్థాయి లోని గాలులు పశ్చిమదిశ నుండి తెలంగాణలోకి వీస్తున్నాయని పేర్కొన్నారు.

## లక్షమంది విద్యార్థులతో

# ఆగస్టు 1న కదన భేరి

## పెరేడ్ గ్రౌండ్స్‌లో భారీ సభ

## ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విధ్వంసం చేసిందని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చింతకాలయ ఝాన్సీ విమర్శించింది. తెలంగాణలో దగాపడ్డ విద్యార్థి మార్పు కోసం ఆగస్టు 1న సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో కథనభేరి పేరుతో లక్ష మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన విషయాలను ఆమె ఏబీవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ శ్రవణ్‌తో కలిసి హైదరాబాద్‌లోని ఒక హోటల్‌లో మీడియాకు తెలిపారు. 1200 మంది అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ ఏక కుటుంబ పాలనలో దగాపడిందన్నారు. రాష్ట్రం వస్తే మా బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని.. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని తెలంగాణ ప్రజానీకం ఆశించిందన్నారు. రాష్ట్రం వచ్చిన దశాబ్ది కాలంలో విద్యారంగం పూర్తిగా విధ్వంసం అయిందని.. కేజీ టు పీజీ ఉచిత నిర్బంధ విద్య అన్న ముఖ్యమంత్రి వాగ్దానం కేవలం నినాదంగానే మిగిలి పోయిందని విమర్శించారు. నిధులు లేక నియామకాలు చేపట్టకపోవడంతో తెలంగాణ విద్య వ్యవస్థ చిన్నాభిన్నమైందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన నాడు విద్యారంగానికి 11 శాతం నిధులు కేటాయిస్తే .. అదికాస్త నేడు 6 శాతానికి తగ్గించి ఝాన్సీ మండిపడ్డారు.

## వరద సాయం కోసం జిహెచ్‌ఎంసి ముట్టడి

≫ రాస్ కాంగ్రెస్ నాయకుల నుంచి వినతిపత్రం స్వీకరించడానికి ససేమిరా అనడంతో ఆయన పేషి ముందు సీనియర్ నేతలు మల్లురవి, వి.హనుమంతరావు, కొదండరెడ్డి, విజయరెడ్డి బైఠాయించారు. కమీషనర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బైఠాయించిన నేతలు మాట్లాడుతూ మునిసిపల్ పరిపాలన మంత్రి తారక రామారావు హైదరాబాద్‌ను విశ్వనగరం చేస్తానని చెప్పారు కానీ ఇపుడు చెత్తనగరంగా మార్చినారని వారు ఆరోపించారు.టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మాజి ఎంపి మాట్లాడుతూ ప్రధాననగరల్లో ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతుంటే ఈ ప్రభుత్వం కనీసం ప్రజల బాధలు పట్టించుకోవడం లేదని అన్నారు. వరదవల్ల కాలనీలు చెరువులుగా మారుతున్నాయని ఆయనచెప్పారు. ప్రభుత్వం నుంచి వరదసహాయక చర్యలు శూన్యమని నిష్ఠూరాలు పలికారు.రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ శ్రేణులు వరదసహాయక చర్యలలో పాల్గొంటున్నారని ఆయన గుర్తుచేశారు. సీతక్క పొంగులేటి బాధితులకు ఆహార పదార్థాలు అందజేసి ప్రత్యామ్నాయ ప్రభుత్వ బాధ్యతలు నిర్వహించారని చెప్పారు. సెక్రటేరియట్, ప్రగతిభవన్ భవనాలు నిర్మిస్తే సరిపోదు బంగారు తెలంగాణ అంటే పేదల కాలనీలు కూడా బాగుపడాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ ఫ్లడ్‌రీలీఫ్ కమిటీ ఏర్పాటు చేసిందని చెప్పారు. గ్రేటర్ ఎన్నికల సమయంలో 10వేలు వరద సహాయం ప్రకటించి ఇపుడు ఎందుకు అలాంటి ప్రస్తావన చేయడంలేదని ప్రశ్నించారు.

విహనుమంతరావు మాట్లాడుతూ వరదకు ముంపుకు గురైన ప్రాంతాల్లోని బాధితులకు 15వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజులలో మోడిఔట్ రాహూల్ ప్రధాని అని హన్మంత్‌రావు జోస్యం చెప్పుకున్నారు. కిసాన్‌సెల్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి మాట్లాడుతూ కేంద్రం 150 కోట్లరూపాయలు అందజేసింది అవి ఏం చేశారని ప్రశ్నించారు.

## వారం - వర్జ్యం

**29-7-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
ఏకాదశి ఉ.08-17; జ్యేష్ఠ రా.08-30
వర్జ్యం లేదు
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. రుణాలు చేయాల్సి వస్తుంది.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. అన్ని వ్యవహారాల్లో విజయం.

**మిథునం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కర్కాటకం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వృత్తి వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. ప్రశాంతత కరువవుతుంది.

**కన్య:** ఆర్థిక లాభాలుంటాయి. కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. అనుకోని వార్తలు వింటారు. స్త్రీలకు శుభ యోగం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి యథాతథం. స్త్రీలకు బాగుంటుంది.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:28/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 823175
2nd Prize Rs.7000/- 38328
3rd Prize Rs.3500/-
08301 08880 24614 29641 42396
44076 47962 55208 85482 99151
4th Prize Rs.200/-
1543 1833 1990 2382 6559 6577 6662
7421 8552 8949
5th Prize Rs.100/-
3356 3652 4863 5152 5439 6721 8056
9134 9382 9444
6th Prize Rs.50/-
0098 1704 2435 5053 6278 7852 9152
0228 1791 2573 5261 6289 7980 9164
0247 1804 2577 5391 6536 8019 9494
0274 1831 2701 5495 6805 8037 9521
0550 1877 2989 5506 6822 8050 9597
0566 1883 3097 5626 6831 8213 9721
0638 1959 3147 5759 6951 8262 9746
0648 2004 3998 5764 6957 8420 9974
0652 2050 4125 5812 7075 8465 9982
0895 2124 4141 5883 7250 8486 9998
0909 2175 4166 5939 7362 8488
1013 2177 4335 5990 7375 8513
1073 2304 4439 6003 7467 8699
1398 2320 4492 6046 7725 8963
1650 2370 4892 6132 7832 9147

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 184759
2nd Prize Rs.7000/- 27162
3rd Prize Rs.3500/-
00108 05405 09952 34206 41698
53620 63421 63832 70640 82930
4th Prize Rs.200/-
0027 1801 2099 4287 4625 6037 7496
8309 8966 9695
5th Prize Rs.100/-
0002 1453 1745 2533 4533 5387 6969
7328 7406 7579
6th Prize Rs.50/-
0001 1105 3130 4860 5860 7172 9397
0082 1146 3290 4862 5921 7295 9428
0208 1158 3365 4871 6019 7653 9429
0256 1180 3430 4873 6085 7744 9465
0337 1230 3674 4894 6201 7789 9488
0411 1324 3810 4939 6205 7945 9585
0659 1436 3983 5136 6288 7976 9689
0786 1489 4149 5154 6459 8095 9691
0788 1531 4214 5170 6518 8428 9751
0789 1533 4217 5307 6548 8600 9886
0923 1908 4239 5325 6773 8812
0930 2536 4340 5379 6852 8983
1035 2665 4366 5428 6869 9064
1040 2969 4391 5489 6925 9344
1066 3071 4580 5711 7054 9345

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:28/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 549131
2nd Prize Rs.7000/- 52416
3rd Prize Rs.3500/-
12902 31568 31852 45671 48867
56686 56986 57036 64571 97153
4th Prize Rs.200/-
0267 0316 2145 3532 3808 7233 7490
7983 8088 9890
5th Prize Rs.100/-
0585 1514 1565 2150 3451 3466 3685
8569 9566 9923
6th Prize Rs.50/-
0182 1622 3048 4961 6285 7511 9040
0201 1650 3235 5102 6347 7574 9086
0362 1676 3385 5149 6370 7658 9127
0381 1928 3519 5368 6551 7682 9198
0392 2280 3783 5442 6591 7707 9319
0402 2303 3809 5545 6810 7744 9324
0588 2365 3896 5622 6881 7771 9462
0752 2443 4092 5674 6888 7945 9500
0809 2500 4272 5930 6910 7981 9662
1043 2580 4474 5976 6983 8072 9700
1095 2652 4737 6093 7015 8157
1262 2666 4766 6112 7033 8458
1271 2842 4807 6133 7120 8472
1455 2876 4880 6235 7279 8486
1605 2998 4919 6242 7439 8645

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 722786
2nd Prize Rs.7000/- 86702
3rd Prize Rs.3500/-
26489 36133 50955 51186 60111
66026 83502 87847 88743 98580
4th Prize Rs.200/-
0659 1188 1213 2909 3941 4746 6902
6934 7360 7619
5th Prize Rs.100/-
0091 0261 0292 2014 2361 3202 5871
5923 8776 9784
6th Prize Rs.50/-
0274 1130 2602 4546 5846 6987 8835
0328 1144 2661 4654 6003 7158 9176
0339 1236 2683 4698 6164 7187 9309
0419 1326 2740 4721 6169 7588 9347
0424 1387 2795 4836 6188 7668 9379
0538 1436 2821 4861 6252 7903 9540
0540 1503 2970 4907 6311 8000 9626
0550 1722 3099 5088 6390 8041 9840
0601 1852 3233 5313 6391 8142 9900
0610 1904 3273 5426 6484 8305 9917
0644 2088 3338 5482 6545 8499
0762 2111 3392 5655 6564 8508
1032 2330 3473 5666 6688 8710
1058 2416 3527 5687 6771 8734
1067 2583 3530 5712 6954 8811

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 239540
2nd Prize Rs.7000/- 91846
3rd Prize Rs.3500/-
05728 08343 29840 57515 60485
71705 72004 78530 98936 99370
4th Prize Rs.200/-
0458 1763 2778 3171 3855 5304 6355
6777 9065 9492
5th Prize Rs.100/-
0079 1417 1505 3632 4061 5460 6274
6723 8814 9132
6th Prize Rs.50/-
0054 1166 2492 4671 6205 7755 9283
0069 1320 2516 4706 6250 7872 9387
0178 1539 2634 4717 6276 7899 9445
0250 1810 2876 5311 6788 8183 9528
0432 1910 2990 5343 6849 8202 9694
0532 1928 3279 5350 6897 8223 9701
0594 2073 3483 5445 6941 8327 9716
0628 2093 3666 5566 6958 8407 9908
0631 2166 3727 5698 7000 8646 9926
0690 2251 3777 5705 7027 8647 9956
0725 2264 3899 5724 7306 8669
0760 2312 4082 5856 7326 8681
0787 2320 4091 5929 7410 8761
0975 2417 4284 5999 7620 8941
1022 2474 4542 6043 7668 9280

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 718462
2nd Prize Rs.7000/- 41687
3rd Prize Rs.3500/-
05850 12722 20427 36060 47748
49239 55203 69884 78309 91881
4th Prize Rs.200/-
3475 3668 5405 6054 6428 8206 9423
9524 9939 9963
5th Prize Rs.100/-
0797 2931 3205 4270 5189 5767 7151
7240 7270 8023
6th Prize Rs.50/-
0185 1783 3584 4920 6332 7500 8977
0248 1835 3594 5122 6338 7611 9402
0293 1886 3748 5523 6452 7676 9417
0548 2226 3795 5534 6586 7693 9565
0609 2232 3963 5695 7005 7826 9609
0772 2466 4314 5714 7070 8178 9653
1124 2498 4324 5787 7079 8275 9843
1141 2607 4325 5912 7101 8298 9845
1144 2794 4335 5920 7105 8342 9897
1199 2913 4355 5963 7334 8474 9907
1262 3016 4446 5970 7342 8605
1354 3021 4578 6092 7351 8742
1423 3262 4598 6122 7359 8752
1759 3374 4762 6237 7434 8901
1774 3540 4869 6250 7445 8909

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:28/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234773
2nd Prize Rs.7000/- 36688
3rd Prize Rs.3500/-
00941 26013 31367 63247 72045
73120 73592 74438 76008 93318
4th Prize Rs.200/-
1814 2054 2157 2396 2406 3562 4728
8663 9324 9651
5th Prize Rs.100/-
0329 1869 2737 3630 4167 5417 6595
8686 8908 8952
6th Prize Rs.50/-
0012 1808 3522 5264 6672 7888 9474
0177 1972 3633 5299 6739 7900 9490
0193 2131 3684 5330 6797 8134 9507
0281 2236 3875 5409 6821 8167 9523
0325 2282 3916 5424 6831 8178 9602
0452 2332 3977 5449 7106 8191 9655
0515 2415 4014 5602 7157 8214 9717
0548 2474 4119 5692 7158 8318 9847
0593 2823 4544 5964 7303 8366 9953
0902 3018 4626 6025 7622 8402 9995
0925 3111 4713 6267 7716 8455
0928 3281 4826 6356 7766 8462
1015 3322 4834 6508 7810 8512
1446 3343 5074 6587 7816 9064
1795 3446 5220 6629 7825 9326

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 435281
2nd Prize Rs.7000/- 77619
3rd Prize Rs.3500/-
08416 08778 14145 20401 40771
48612 48827 77153 84852 88087
4th Prize Rs.200/-
0527 0967 1841 2252 3273 5975 7535
7752 8321 9529
5th Prize Rs.100/-
2467 3041 3100 4771 7159 7706 8016
8175 8511 8639
6th Prize Rs.50/-
0067 1865 3634 5464 6586 7644 9337
0220 1981 3688 5685 6612 7739 9375
0308 2053 3790 5824 6694 7741 9415
0341 2185 3857 5878 6789 7884 9530
0614 2619 3938 5976 6885 8079 9669
0646 2660 3948 6032 7053 8134 9708
0703 2673 3993 6047 7200 8487 9732
0810 2794 4119 6195 7292 8503 9750
0858 2809 4340 6328 7313 8600 9974
0948 2871 4364 6357 7324 8872 9990
1210 2948 4432 6406 7423 8894
1397 2962 4435 6417 7437 9066
1527 3130 4887 6428 7443 9173
1542 3164 4916 6479 7568 9185
1633 3411 5187 6559 7616 9203

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:28/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 923182
2nd Prize Rs.7000/- 63890
3rd Prize Rs.3500/-
02123 03840 05363 31997 37086
46188 49335 52180 79670 96632
4th Prize Rs.200/-
0002 0309 1246 2311 2578 2980 4878
5361 7631 8818
5th Prize Rs.100/-
1268 2103 2171 3005 5278 6463 8682
9114 9794 9942
6th Prize Rs.50/-
0182 1897 3441 4843 6243 7138 8578
0218 2048 3473 4849 6288 7246 8690
0348 2072 3508 4856 6301 7313 8788
0377 2114 3767 4953 6327 7609 9104
0434 2152 3883 5105 6426 7667 9192
0521 2419 3886 5122 6477 7781 9403
0649 2435 4040 5126 6619 7874 9701
0823 2662 4167 5189 6729 7912 9737
0895 2885 4229 5198 6742 7913 9759
1169 3000 4379 5337 6777 7988 9937
1213 3013 4435 5613 6791 8069
1257 3027 4575 5727 6836 8252
1375 3076 4581 5891 6879 8354
1766 3159 4748 5972 6889 8446
1892 3287 4827 6073 6890 8501

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 134848
2nd Prize Rs.7000/- 74427
3rd Prize Rs.3500/-
29012 29721 31368 34867 74046
74481 88533 90615 90724 96703
4th Prize Rs.200/-
1638 3501 3607 5527 6337 6494 7116
8490 8934 9340
5th Prize Rs.100/-
1361 1819 2631 3872 4328 5769 6947
7308 9149 9937
6th Prize Rs.50/-
0016 1859 4106 5390 6566 7829 8833
0050 1936 4433 5478 6606 7840 8899
0131 2493 4491 5524 6734 7907 9018
0252 2754 4584 5568 6795 7985 9141
0678 3050 4586 5811 6942 7996 9297
0737 3165 4658 5827 6968 8147 9432
0758 3245 4668 5877 7128 8157 9475
0777 3284 4702 5910 7145 8322 9542
0853 3333 4752 5933 7197 8328 9555
1136 3379 4799 5945 7276 8458 9846
1400 3672 4919 6189 7288 8539
1658 3769 4975 6213 7362 8568
1776 3818 4989 6326 7465 8741
1790 3820 5057 6401 7593 8750
1834 3863 5210 6565 7804 8816

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:28/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 139834
2nd Prize Rs.7000/- 52802
3rd Prize Rs.3500/-
17922 28286 39134 41431 52318
63606 74641 74988 85531 96609
4th Prize Rs.200/-
0562 1705 2058 2132 2444 3102 5623
5766 7508 9239
5th Prize Rs.100/-
0710 1385 2305 4547 5373 6011 7082
7188 8397 8931
6th Prize Rs.50/-
0021 2304 2795 4575 5359 7110 8792
0260 2348 2980 4618 5540 7135 8802
0606 2363 2987 4671 5611 7173 8868
0624 2371 3376 4691 5645 7251 9458
0941 2390 3552 4849 5704 7493 9742
0960 2397 3661 4873 5723 7533 9787
1067 2399 3664 4878 5956 7816 9864
1093 2428 3738 4891 6009 7866 9900
1096 2476 3812 4966 6041 7973 9996
1283 2496 4007 4982 6497 7999 9997
1367 2522 4022 5045 6600 8094
1499 2544 4027 5093 6767 8157
1919 2607 4090 5174 6932 8242
1978 2644 4128 5322 7005 8412
1993 2656 4330 5331 7064 8580

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 816137
2nd Prize Rs.7000/- 62287
3rd Prize Rs.3500/-
16771 27529 27867 38717 49149
49681 62830 73962 84364 95496
4th Prize Rs.200/-
0420 1622 2046 2452 2496 5013 6874
6975 9483 9682
5th Prize Rs.100/-
0117 0516 1082 4013 4679 4725 6597
8260 9396 9433
6th Prize Rs.50/-
0074 2176 3419 4636 6024 8111 9111
0083 2316 3441 4683 6221 8115 9127
0088 2619 3533 4767 6310 8185 9244
0317 2638 3624 4878 6366 8190 9452
0359 2685 3897 4923 6405 8213 9462
0900 2700 3905 4926 6472 8285 9563
1027 2762 3946 5128 6608 8456 9679
1052 2767 4092 5228 6663 8493 9764
1078 2863 4125 5280 6691 8555 9836
1251 3003 4281 5329 6847 8589 9964
1295 3066 4320 5487 6891 8625
1460 3134 4345 5570 7084 8664
1581 3142 4402 5692 7102 8700
2098 3226 4423 5845 7581 8720
2164 3415 4463 6004 7635 8975

# ఎంపికి సమాచారం ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటి?

## ఆర్టీఐపై హైకోర్టు ఆగ్రహం

### రేవంత్‌రెడ్డి పిటిషన్‌పై ఆగస్టు 4కు విచారణ వాయిదా

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** ఔటర్ రింగ్ రోడ్డు టోల్‌గేట్ టెండర్‌పై ఒక ఎంపి సమాచారం అడిగితే వివరాలు ఇవ్వడానికి అభ్యంతరమేంటని రాష్ట్రప్రభుత్వంను హైకోర్టు ప్రశ్నించింది. తదుపరి విచారణను ఆగస్టు 4కు వాయిదా వేసింది. ఓఆర్ఆర్ టోల్‌గేట్ టెండర్లపై టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి వేసిన పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టింది. ఎంపికి సమాచారం ఇవ్వడం లేదంటే అసలు సమాచార హక్కు చట్టం ఉన్నది ఎందుకు అని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రతిపక్షాలకు వివరాలు ఇవ్వకపోతే అసెం బ్లీలో, పార్లమెంటులో వాళ్లు ఏం మాట్లాడుతారని హైకోర్టు నిల దీసింది. రెండు వారాల్లోపు రేవంత్‌రెడ్డి అడిగిన వివరాలు ఇవ్వాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఆర్టీఐ దరఖాస్తుకు హెచ్ఎండి ఏ అధికారులు స్పందిం చడంలేదని రేవంత్‌రెడ్డి పేర్కొంటూ హైకోర్టు లో పిటీషన్ దాఖలు చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్‌ను, హెచ్ఎండిఏను ప్రతివాదులుగా చేర్చినారు. ఆర్‌టిఐ కింద అడిగిన సమాచారం ఇచ్చేలా ఆదేశించాలని కోరడంతో హైకోర్టు తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేయడంతో ప్రభుత్వ తరుపు న్యాయవాది కోర్టు ఆదేశాలుపాటిస్తామని తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్లలో అక్రమాలుజరిగాయని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపణలు చేయడం రివాజుగా మారింది.

# జల విలయం.. స్తంభించిన జనజీవనం

- నిండుకుండల్లా జలాశయాలు
- ఉమ్మడి ఆదిలాబాద్ అతలాకుతలం
- ఉగ్రరూపం దాల్చిన గోదావరి

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలోకి భారీగా వరద నీరు చురుతుండడంతో ఉగ్రరూపాన్ని తలుస్తుంది. బాసర నుండి కోటపల్లి వరకు గల 300 కిలోమీటర్ల పరివాహక ప్రాంతంలో ఉన్న వేల ఎకరాల పంట భూములను వరదలు ముంచెత్తాయి. ఇసుక మేటలు వేసి వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టాన్ని కలిగించాయి. అనేక గ్రామాలు జలదిగ్భంధంలో ఉన్నాయి. ఎగువన గరిష్ట స్థాయిలో కురుస్తున్న వర్షాల వల్ల కడెం, శ్రీరాంసాగర్ ప్రాజెక్టల నుండి దిగువకు నీటిని వదలడం వల్ల ఎల్లంపల్లి ప్రాజెక్ట్ వరద తాకిడి పెరగడంతో 48 గేట్లు ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. గోదావరికి అనుసంధానంగా ఉన్న వాగుల బ్యాక్ వాటర్‌తో అనేక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. నిర్మల్ జిల్లా గడ్డన్న రిజర్వాయర్ నుండి నీటిని దిగువకు వదలడంతో భైంసాలోని లోతట్టు ప్రాంతాలు జలదిగ్భంధంలో ఉన్నాయి. సిరాల గ్రామం పూర్తిగా జలమయం అవడంతో దాదాపుగా 250య మంది ప్రజలు దేవుని గుట్టపై తల దాచుకోవడం జరిగింది. అదేవిధంగా మంచిర్యాల జిల్లాలో ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుండి వదులుతున్న వరద నీటి వల్ల మంచిర్యాల ప్రాంతం ముంపు గురైంది. మంచిర్యాలలోని గోదావరి సమీపంలో నిర్మించిన మాత శిశు సంక్షేమ ఆసుపత్రి వరదనీటిలో చిక్కుకుంది. ఎన్టీఆర్ నగర్, ఎల్ఐసి కాలనీ, రామ్ నగర్ కాలనీలు జలదిగ్భందంలో ఉన్నాయి. ఈ ఏరియాలలో నివసిస్తున్నటువంటి ప్రజలందరూ ఇల్లను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాల్సి న పరిస్థితి ఏర్పడింది. జైపూర్ చెన్నూర్ ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. చెన్నూర్‌లోని బతుకమ్మ వాగు పొంగి పొరలటంతో చుట్టుపక్కల గ్రామాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇళ్లలోని వస్తువులు ఏవి కూడా వినియోగానికి ఉపయోగం లేకుండా పనికి రాకుండా పోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో పెన్‌గంగా వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. వీలైతే పంట నష్టం పదుల సంఖ్యలో గ్రామాలు జలదిగ్భంధంలో చిక్కుకున్నాయి. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు ప్రాణహితల వల్ల వదర ముప్పుపొంచి ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాలలో వరదల ఉధృతికి రోడ్లు తెగిపోయి రవాణా సౌకర్యం స్తంభిం చింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి తరలించడం జరిగింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారు.

### కడెం ప్రాజెక్ట్‌ను సందర్శించిన సెంట్రల్ సేఫ్టీ అధికారులు

డ్యాం సేఫ్టీ నిపుణులు ఎబి పాంధ్య ఆధ్వర్యంలో 24 మంది బృందం సభ్యులతో కలిసి ప్రాజెక్ట్ స్థితిగతులను పరిశీలిస్తున్నారు. భారీ వరదలకు ప్రాజెక్ట్ తుట్టుకునే పరిస్థితుల్లో ఉందో లేదో ప్రాజెక్ట్ సేఫ్టీ మెజర్స్ గేట్లలో ఎదురైన సమస్యలు, కోతకు గురైన ప్రాంతాలను సెంట్రల్, స్టేట్ డ్యాం సేఫ్టీ సిడిఎస్‌వో, ఓస్‌డిఎస్‌వో బృందం సభ్యులు పరిశీలిస్తున్నారు. నిన్న వరదలకు గేట్లలో ఎదురైన సమస్యలను ప్రాజెక్ట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ స్థితిగతులు సేఫ్టీ సమస్యల పట్ల స్టేట్ సెంట్రల్ ఉన్నతాధికారులకు నివేదికలు అందిచనున్నట్లు వారు తెలిపారు.



### ప్రాజెక్ట్ వద్ద బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల ఆందోళన

కడెం ప్రాజెక్ట్ డేంజర్ జోన్‌లోకి వెళ్ళడానికి కారణం ఎమ్మెల్యే నిర్లక్ష్యమే కారణమని వారు ఆరోపించారు. అక్కడున్న అధికారులను ఈ విషయంపై నిలదీయడం జరిగింది. ఇదివరకే ఒకసారి డేంజర్ జోన్‌లోకి వెళ్లిన విషయం తెలిసి కూడా, నాయకులు ముందు చూపు లేకపోవడంతో మరోసారి ప్రజలు ఇబ్బంది పడాల్సి న పరిస్థితి ఏర్పడిందని, ఇప్పటికైనా భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా, ప్రమాదాన్ని ఎలా నివారించాలో అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


తెలంగాణ ప్రభుత్వం
సూపరింటెండింగ్ ఇంజనీర్, మిషన్ భగీరథ సర్కిల్-భువనగిరి కార్యాలయం
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్

ఇ-ప్రొక్యూర్‌మెంట్ నం.01/T4/MB circle Bhongir/2023-24, తేదీ: 03.08.2023, 1వ పిలుపు. పనుల సంఖ్య: 4. యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 పనుల కొరకు మొత్తం అంచనా ధర: 114 లక్షలు. టెండర్ తేదీలు: 03.08. 2023 నుండి 10.08.2023 మ.3.00గం.వరకు. టెండరు తెరచుట: 10.08.2023 సా.04.00 గం. వద్ద. తదుపరి వివరాలకు https://tender.telangana.gov.in/ వద్ద సంప్రదించవలసిన నం.9100120084.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు.
DIPR.No. 1137-DP/CL/Advt/1/2023-24 తేదీ: 28.07.2023


# అభిషేక్, కవిత, నళిని పిటిషన్లపై జవాబివ్వండి

## ఇడికి సుప్రీంకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** తన భార్యను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కార్యాలయానికి పిలవడంపై తృణమూల్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సైతం తనను ఈడీ కార్యాలయానికి పిల వడంపైనా సుప్రీం కోర్టులో ఇదివరకే పిటిషన్ దాఖలు చేశారు. దీంతో పాటు కేంద్ర మాజీమంత్రి చిదంబరం సతీమణి నళినీ చిదంబరం కూడా తనను ఈడీ కార్యాల యానికి విచారణ నిమిత్తం పిలవడంపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ఈ మూడు పిటిషన్లను శుక్రవారం నాడు జస్టిస్ సంజయ్ కిషన్ కౌర్ ధర్మాసనం విచా రించింది. ఈ మూడు పిటిషన్లపై ఆరు వారాల్లోగా జవాబు ఇవ్వాలని సుప్రీం ధర్మాసనం ఈడీని ఆదేశించింది. అయితే ఇదే సమయంలో అభిషేక్ బెనర్జీ సతీమణిపై ఇ చ్చిన లుకవుట్ నోటీసులను ఉపసంహరించినట్లు ఈడీ సుప్రీం కోర్టుకు తెలిపింది. అయితే ఒక ఎంపి సతీమణిపై లుకవుట్ నోటీసులు ఎందుకు ఇచ్చారని, ఆ అవసరం ఎందుకొచ్చిందని సుప్రీం కోర్టు ఈడీని ప్రశ్నించింది.

ఈ విషయమై రిజిస్ట్రీతో మాట్లాడి విచారణపై సోమవారం నాడు నిర్ణయిస్తామని ధర్మాసనం తెలిపింది. ఇదే సమయంలో మహిళలను ఈడీ కార్యాలయాలకు పిలవడంపైనా విచారిస్తామని పేర్కొంది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం VI
ప్రాథమిక ప్రకటన

నెం.35/2023 తేది: 15.07.2023
నెం. జి/748/2023 తేది: 15.07.2023

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనాలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) ననుసరించి)

తెలంగాణ ప్రభుత్వానికి/మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద లట్టుపల్లీ మామిడిమాడ కాలువ యొక్క కర్నె తండా లిఫ్ట్ ఇరిగేషన్ K.M. 0.000 నుండి KM 0.300 మరియు K.M. 0.475 నుండి K.M. 4.575 వరకు భూమి ఎకరములు 28-13 గుంటలు వనపర్తి జిల్లాలో ఘనపూర్ మండలంలో గల షాపూర్ గ్రామం పరిమితిలో అవసర నిమిత్తం సేకరించనైనది. భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా ఘనపూర్ మండలంలో గల షాపూర్ గ్రామము ప్రామాణిక కొలత కంటే తక్కువ (ఎకరములు 28-13 గుంటలు) కొలిచే డివిజన్ భూమి, దీని వివరాల వివరణ ఈ క్రింది సముపార్జన కోసం ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది.

షెడ్యూల్

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 78 | పట్టా | మెట్ట | 0-26 | కొడవత్ వాస్య తండ్రి: టీక్య | 79 | VB | 77 | 80 |
| 2 | 78 | పట్టా | మెట్ట | 0-06 | కె.కాలు తండ్రి: కె.గౌడ్ | 79 | VB | 77 | 80 |
| 3 | 78 | పట్టా | మెట్ట | 0-06 | కొడవత్ గోపాల్ తండ్రి: కె.గౌడ్ | 79 | VB | 77 | 80 |
| 4 | 80 | పట్టా | మెట్ట | 0-08 | కేతవాత్ సోమ్లు తండ్రి: గమ్య | 81 | VB | 78 | 84 |
| 5 | 80 | పట్టా | మెట్ట | 0-19 | కేతవాత్ గమ్య తండ్రి: శత్రు | 81 | VB | 78 | 84 |
| 6 | 80 | పట్టా | మెట్ట | 0-12 | కేతవాత్ రెడ్యా తండ్రి: జంల | 81 | VB | 78 | 84 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 60 | 101 | పట్టా | మెట్ట | 0-01 | ఇస్లావత్ మోహన్ తండ్రి: దాక్య | 67 | 102 | 100 | 107 |
| 61 | 101 | పట్టా | మెట్ట | 0-03 | ఇస్లావత్‌మణిసింగ్ తండ్రి:జేమ్య | 67 | 102 | 100 | 107 |
| 62 | 101 | పట్టా | మెట్ట | 0-05 | ఇస్లావత్‌లోక్య తండ్రి: సంక్రియ | 67 | 102 | 100 | 107 |
| 63 | 101 | పట్టా | మెట్ట | 0-05 | ఇస్లావత్ మాన్య తండ్రి: సంక్రియ | 67 | 102 | 100 | 107 |
| 64 | 101 | పట్టా | మెట్ట | 0-05 | ఇస్లావత్ మేగ్య తండ్రి: సంక్రియ | 67 | 102 | 100 | 107 |
| 65 | 101 | పట్టా | మెట్ట | 0-05 | ఇస్లావత్ లోక్య తండ్రి: సంక్రియ | 67 | 102 | 100 | 107 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| 111 | 52 | పట్టా | మెట్ట | 1-02 | చిక్కి భర్త : నాను | VB | 51 | 53 | 48 |
| 112 | 52 | పట్టా | మెట్ట | 0-02 | అరుణ భర్త : నర్సింహులు | VB | 51 | 53 | 48 |
| 113 | 52 | పట్టా | మెట్ట | 0-02 | నర్సింహులు తండ్రి: రాములు | VB | 51 | 53 | 48 |
| 114 | 52 | పట్టా | మెట్ట | 0-08 | రవి తండ్రి: హరియ | VB | 51 | 53 | 48 |
| 115 | 52 | పట్టా | మెట్ట | 0-08 | నానుక్ భర్త : భాస్కర్ | VB | 51 | 53 | 48 |
| 116 | 52 | పట్టా | మెట్ట | 0-08 | చిక్కి భర్త : శ్రీను | VB | 51 | 53 | 48 |
| | | | మొత్తం | 28-13 | | | | | |

| చెట్లు | | | నిర్మాణములు | | |
|---|---|---|---|---|---|
| సర్వే నెం. | చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | సర్వే నెం. | వర్గము | విస్తీర్ణం |
| - | - | - | - | - | - |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావాసం మరియు పునరావాసం చట్టం 2013 (నెం.30/2013)లోని నిబంధన 11(1) ప్రకారం సరసమైన పరిహారం మరియు పారదర్శకత వివరముల కొరకు కార్యాలయం పని సమయములో ఏదైనా పని రోజున భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.ఐ.పి.II పెబ్బేర్ కార్యాలయంలో భూమి యొక్క ప్రణాళికను పరిశీలించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్-కమ్-తగిన ప్రభుత్వం ఆఫీసర్ భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.ఐ.పి.II పెబ్బేర్ వద్ద మరియు అతని సిబ్బందికి భూమి పైకి ప్రవేశించడానికి మరియు భూమిని ప్రవేశపెట్టడానికి, ఏదైనా భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి అధికారం ఇవ్వడానికి సంతోషిస్తున్నాము మరియు చెప్పిన చట్టంలోని సెక్షన్ 12 అమలు చెయ్యడానికి పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అవసరమైన అన్ని చర్యలను చెయ్యండి.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ప్రకారం, ఏ వ్యక్తి ఎటువంటి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క ఏదైనా లావాదేవీకి కారణం కాదు, అమ్మకం/కొనుగోలు మొదలైనవి చేయకూడదు లేదా ముందస్తు అనుమతి లేకుండా అటువంటి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి అటువంటి భూమిపై ఏదైనా ఆక్రమణలను సృష్టించకూడదు.

అధీకృత అధికారి చట్టం యొక్క ఏదైనా ఉంటే సముపార్జనకు అభ్యంతరాలు, మరియు వారి భూముల పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావితమైన వ్యక్తుల నుండి వచ్చిన వాదనలు, ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై రోజులు) లోపు భూమిపై ఆసక్తి ఉన్న వ్యక్తి భూసేకరణ చట్టంలోని సెక్షన్ 15 క్రింద భూసేకరణ అధికారికి తెలియజేయగలరు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేరు — సం/-అదనపు కలెక్టర్, వనపర్తి — సం/-జిల్లా కలెక్టరు వనపర్తి

DIPR RO.NO: 485/LA/PP/Advt/Pub/2023-24


# జంపన్నవాగులో గల్లంతైన 8 మృతదేహాలు లభ్యం

## కల్వల ప్రాజెక్టుకు గండి, కొట్టుకుపోయిన సిరాలా ప్రాజెక్టు

## ఉత్తర తెలంగాణలో పలు ప్రాజెక్టుల వద్ద గోదావరి ఉగ్రరూపం

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** వరంగల్ జిల్లాలో వర్షం బీభత్సం సృష్టించడంతోపాటు తీవ్రవిషాదం నింపింది. ములుగు జిల్లా ఏటూరునాగరం మండలం కొండాయిలో జంపన్న వాగులో గురువారం గల్లంతైన ఎనిమిది మందిలో ఎనిమది మంది మృతదేహాలు శుక్రవారం మేడారం వద్ద లభ్యమైనాయి. జంపన్న వాగు ఉగ్రరూపం దాల్చడంతో కొండాయి గ్రామ ప్రజలు ఎత్తైన ప్రదేశానికి తరలి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన ఎనిమిది మంది వరదలో చిక్కుకొని గల్లంతైనారు. భద్రాచలం వద్ద గోదావరి 60 అడుగుల ఎత్తుకు చేరుకుంది. గంట గంటకు నీటి ప్రవాహం పెరుగుతోన్నది. లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఎగువన మహారాష్ట్రాలో కురిసిన వర్షాలతో అదే విధంగా చత్తీస్‌ఘడ్ ఒడిశాలో కురిసిన వర్షాలతో గోదావరి నదిలో భద్రాచలం వద్ద 11,37,367 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నది. ఉత్తర తెలంగాణ మొత్తంగా వరదలో చిక్కుకుంది. కాళేశ్వరం లిఫ్ట ఇరిగేషన్, శ్రీపాద ఎల్లంపల్లి,దేవాదుల నిండు కుండలా మారినాయి. తెలంగాణ గోదావరి ముఖద్వారమైన నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద శుక్రవారం ఉదయం నది ఉగ్రరూపంలో ఉరకలెత్తుతున్నది. నిజామ్‌సాగర్ గేట్లు ఎత్తడంతో మంజీరా నది నుంచి అటు మహారాష్ట్రా ఎగువ ప్రాంతంలో కురిస వాన వరదతో ఉదయం వేళ త్రివేణి సంగమం వద్ద 3.08లక్షల క్యూసెక్కుల నీరు చేరుకోవడంతో బీతావాహంగా గోదావరి పోటెత్తినది. మంజీరానది నుంచి నీరు వస్తుండటంతో తెలంగాణ-మహారాష్ట్రా సరిహద్దులో వున్నహైలెవల్ వంతెను తాకుతూ వరద గోదారమ్మ ప్రవహిస్తున్నది. 32 ఎస్సారెస్పీ గేట్లు గురువారం రాత్రి ఎత్తగా నీటి ప్రవాహం తగ్గడంతో 26గేట్లను మాత్రమే శుక్రవారం మధ్యాహ్నం మూడుగంటల సమయంలో తెరిచి వుంచారు. శుక్రవారం మధ్యాహ్నం ఎస్సారెస్పీలో 79.301 టిఎంసి ల నీరు నిలిచి ఉంది. ఎస్సారెస్పీకి 2,33,000 క్యూసెక్కుల వదర నీరు వస్తున్నది. 26గేట్లు ఎత్తి 1,88,000 వరదను కిందికి వదులుతున్నారు. 1091 అడుగుల నీటినిల్వ సామర్థ్యంకు గాను ప్రస్తుతం 1088 అడుగుల నీరు ప్రాజెక్టులో వుంది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కల్వల ప్రాజెక్టుకు గండి పడింది. గురువారం సాయంత్రం కట్టకోతకు గురవుతుందని తెలియడంతో మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అధికారులతో చేరుకొని ఇసుకబస్తాలను కోతకు గురైన ప్రాంతంలో వేశారు. అయితే శుక్రవారం మత్తడి వద్ద కట్టకు గండి పడింది. దిగువన వున్న వీణవంక మండల కేంద్రంతో పాటు ఆ మండంలోని బ్రహ్మణపల్లి, మల్లన్నపల్లి, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి పోతిరెడ్డిపల్లి, జమ్మికుంట మండలం కాపులపల్లి, విలాసాగర్ గ్రామాలకు చేరే అవకాశం వుంది దీనితో గ్రామస్తులను అప్రమత్తం చేశారు. బైంసా మండలం సిరాల ప్రాజెక్టు వరద ఉధృతికి కొట్టుకు పోయింది.

### జంట జలాశయాలకు భారీ వదర

హైదరాబాద్‌లోని జంట జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుకుంటోంది. ఉస్మాన్‌సాగర్‌లోకి 1600 క్యూసెక్కుల నీరు వస్తున్నది. 1790 అడుగులకు గాను 1787.95 అడుగులకు నీరు వచ్చింది. నాలుగు గేట్లు ఒక్క అడుగు మేరకు ఎత్తారు. 852క్యూసెక్కుల నీరు మూసి నదిలోకి వదిలారు. హిమాయత్‌సాగర్ లోకి 3000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుకుంటుంది.

### కృష్ణానదిలో 36,500 క్యూసెక్కుల వరద

కృష్ణ నది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం కొనసాగుతున్నది, ఎగువ నుంచి 35వేల క్యూసెక్కుల నీరు జూరాలలోకి ప్రవాహం వస్తున్నది. 9 గేట్లను ఎత్తి నీటిపారుదల అధికారులు శ్రీశైలంకు 54621 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. జూరాలలో 3.64 టిఎంసిల నీరుంది.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, భద్రాద్రి కొత్తగూడెం నిట్ నం.02/SE/R&B/BKGM/2023-24, తేది: 24.07.2023 ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 4 రోడ్ల పనులకు టెండర్లు కోరబడుతున్నవి. ఆసక్తి గల బిడ్డర్లు ఇ-మార్కెట్ ప్లేస్ www.tender.telangana.gov.in నుండి టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ల చివరి తేది: 08.08.2023 మ.3.30 గం. వరకు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B)
DIPR.No.4732-PP/CL/Advt/1/2023-24, తేది: 28.07.2023



దేవదాయ-ధర్మదాయ శాఖ
శ్రీమత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం
వెంకటాపురం గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ, Cell: 8247267061, 9381824284, Email: eo.matsyagiritemple@gmail.com
సీల్డ్ టెండర్ కం-బహిరంగ వేలం ప్రకటన

సదరు దేవస్థానములో 2023-24 సంవత్సరమునకుగాను (1 సంవత్సర కాలమునకు) 1) బొమ్మలు, క్యాసెట్లు & మణిహారం అమ్ముకొను హక్కు 2) తలనీలాలు సమకూర్చుకొను హక్కు 3) వాహనపూజా సామాగ్రి అమ్ముకొను హక్కు 4) వాహనముల టోల్ గేట్ (మేకలబండ వద్ద) వసూలు చేసుకొను హక్కు 5) ఫోటో స్టూడియో నిర్వహించుకొను హక్కు నిమిత్తం ఆసక్తి గల వారి నుండి సీల్డ్ టెండర్స్ కం-బహిరంగ వేలములు తేది: 08.08.2023 మంగళవారం రోజున మ.2.00 గం.లకు శ్రీయుత కమిషనర్, దేవదాయ ధర్మదాయ శాఖ, బొగ్గులకుంట, హైదరాబాద్ వారి కార్యాలయములో గల "ధాన్యమందిరం" నందు నిర్వహించుటకు నిర్ణయించడమైనది. పాల్గొనదలచినవారు టెండర్ షెడ్యూలు మరియు ఇతర వివరముల కోసం దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించగలరు. శ్రీ స్వామి వారి సేవలో....
DIPR.No.4751-PP/CL/Advt/1/2023-24, తేది: 28.07.2023 సం/- కార్యనిర్వహణాధికారి



తెలంగాణ ప్రభుత్వం
ఫారం-6
ప్రాథమిక ప్రకటన

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ) నాగర్‌కర్నూల్ జిల్లా
భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ. పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19 (1) ప్రకారము
G2/731/2023 తేది: 19.07.2023.
గజిట్ నం. 98/2023

నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలోని గంగారం గ్రామము వద్ద ప్యాకేజి నెం.29 మార్కెండేయ లిఫ్ట్ యొక్క రిజర్వాయర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.34.11గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా మార్కెండేయ లిఫ్ట్ యొక్క రిజర్వాయర్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 34.11 గుం॥ భూమి మార్కెండేయ లిఫ్ట్ యొక్క రిజర్వాయర్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకుగాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము : గంగారం మండలం : బిజినపల్లి జిల్లా : నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ ఎస్.డి. నెం. | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ అబతడి/తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.సెంట్లు/ ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | నిర్మాణములు వర్గము | విస్తీర్ణము |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 474 | పట్టా | మెట్ట | 1.19 | ఆర్.శంకర్ తండ్రి:బల్క్య (0.01 1/2) ఆర్.నీల్య తండ్రి:బల్క్య (0.01 1/2) [illegible] | 475 | 473 | 497/1 | 471 | లేవు | లేవు | బోరు | 2 |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | | | బి.శ్యామల భర్త: బి.మల్లారెడ్డి జి.శ్రీలత భర్త: అంజన్ రెడ్డి బి.లింగారెడ్డి తండ్రి: బి.జనార్ధన్‌రెడ్డి | | | | | | | | |
| 6 | 455 | పట్టా | మెట్ట | 0.02 | టి.రవికుమార్‌శర్మ తండ్రి:రామశర్మ (0.02) నక్క పర్వతాలు తండ్రి: చంద్రయ్య నక్క లక్ష్మీ భర్త: నాగన్న నక్క బచ్చన్న తండ్రి:చంద్రయ్య [illegible] | 454 | 467 | 468 | 453 | లేవు | లేవు | లేవు | లేవు |
| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
| | | | మొత్తం | 34.11 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునః స్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ, విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51, తేది : 25.07.2017 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-II మరియు అధ్యాయము-III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే) (FAC), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్ — సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్ — సం/-జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR.RO.NO: 499/LA/PP/Advt/Pub/2023-24




# గద్దర్‌ను పరామర్శించిన పవన్‌కల్యాణ్

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన ప్రజా గాయకుడు గద్దర్‌ని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శుక్రవారం పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్‌లో చికిత్స పొదుతున్న గద్దర్‌ను పవన్ కలిసి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా గద్దర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలుగు రాష్ట్రాలు, దేశ రాజ కీయ పరిస్థితులపై కాసేపు ముచ్చటించారు. పవన్ తనను పరామర్శించేం దుకు వచ్చినందుకు గద్దర్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాజకీయం పద్మ వ్యూహం వంటిందని అతిజాగ్రత్తగా ముందుకెళ్లాలని పవన్‌కు గద్దర్ సూచించారు.

# డల్లాస్ చేస్తానని చెప్పి హైదరాబాద్ ఖల్లాస్ చేశారు

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరాన్ని డల్లాస్ చేస్తానని చెప్పి ఖల్లాస్ చేశారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ మండిపడ్డారు. శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలతో చాలా ప్రాంతాలు జలమయం అయ్యాయన్నారు. చాలా మంది కొట్టుకుపోయారన్నారు. రోడ్లు కొట్టుకుపోయాయన్నారు. హైవేలు, వంతెనల పైనుంచి నీరు ప్రవహరిస్తుందన్నారు. భూపాలపల్లి, ములుగు, వరంగల్, జనగామ ప్రాంతాలు జలదిగ్బందంలో చిక్కుకున్నాయన్నారు. ప్రజల కష్టాలుచూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయన్నారు. ఐదు లక్షల ఎకరాల పంట నీట మునిగిందన్నారు. దాదాపు 40వేల కుటుంబాలు కట్టు బట్టలతో ఇళ్లు వదలి వెళ్లాల్సి న పరిస్థితి వచ్చిందన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పటి వరకు కనీస సమీక్ష కూడా నిర్వహించకపోవం దారుణం అన్నారు. భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించినా పట్టించుకోవడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు చేతులు ఎత్తేసాయన్నారు. గత రెండేళ్లుగా వర్షాలకు ఇలాంటి ఇబ్బందికరమైన పరిస్థితులు ప్రజలు ఎదుర్కొన్నారన్నారు. అయినా సర్కార్ గుణపాటం నేర్చుకోలేదన్నారు.

వార్త

వృద్ధులు యుద్ధం ప్రకటిస్తే పోరాడేది, మరణించేది మాత్రం యువకులే.

-హెర్బర్ట్ హూవర్

# ఆచరణకు నోచుకోని చట్టాలెందుకు?

జాగ్రత్తలు తీసుకోవడానికి భయపడటానికి చాలా వ్యత్యాసం ఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏమాత్రం సమంజసంకాదు. తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న వానలు, వరదలతోపాటు సీజనల్‌గా వచ్చే వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేసేందుకు పొంచి ఉన్నాయని పాలక పెద్దలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈసారి అధిక వర్షాల వల్ల రకరకాల వ్యాధులతోపాటు డెంగ్యూ,స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి జ్వరాలు వ్యాపించే అవకాశాలున్నట్లు వైద్యులు కూడా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దేశవ్యాప్తంగా కూడా సీజనల్ వ్యాధులు విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ప్రజలకు కనీస ఆరోగ్యవసతులు కల్పించే విషయంలో అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్రాల పాలకులు కానీ అంతగా శ్రద్ధచూపడం లేదేమోననిపిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ అందరికి వైద్యసదుపాయం అందించలేకపోతున్నారు. ఎందుకోఏమోకానీ వైద్యరంగానికి నిధులు కేటాయించడంలో కానీ మౌలికవసతులు కల్పించడంలో కానీ విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. మొన్న కరోనా సమయంలో మన వైద్యరంగం డొల్లతనం స్పష్టంగా బయటపడింది. ఇక వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు రాకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా అధికారగణం విఫలమవుతున్నదేమోననిపిస్తున్నది. పొగ తాగడంవల్ల యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదలే సిగరెట్ పొగను పీల్చినవారు కూడా అధిక సంఖ్యలో రోగాలబారిన పడి ఇలా పరోక్షంగా దాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తులు, కేన్సర్ వంటి రోగాలు విజృంభించిపోతున్నాయి. పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ అవి కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఇందులో ప్రధాన కారణం పాలకుల్లో త్రికరణశుద్ధి లేకపోవడం. అలాని పొగాకు ఉత్పతుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. చట్టాలు చేసేముందు సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు అసలు చట్టాన్ని అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఏనాడో చట్టం చేసింది. ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టి పీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే మరొకటి పిశాచం. ఇందులో మరో వాదనకు తావులేదు. ఊపిరితిత్తుల కేన్సర్ మరెన్నో రోగాలకు ఈ మద్యం, ధూమపానం కేంద్ర బిందువు అని వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ఆదాయం కోసం మద్యాన్ని పెంచి పోషిస్తున్న పాలకులు ధూమపానం విషయంలో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నారే కానీ అవి ఆచరణలో చూపలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ధూమపానంలో దాదాపు 130 కోట్ల మందికిపైగా మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్లమందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో 4వేల800 ప్రమాదకర విష వాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఏనాడో పొగాకును పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. బీడీ కట్టల మీద భయం గొలిపే పుర్రెబొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు. క్రమేణా పొగాకును నిషేధిస్తామని ప్రకటించారు. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది బీడీకార్మికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమయింది. జీవనోపాధి కోల్పోతున్నామని అప్పట్లో ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తున్నదనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరు ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకం అనిపిస్తున్నది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, బీడీఆకుల కాంట్రాక్టర్లు, రాజకీయ నాయకుల ఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. దీనికి తోడు చట్టం అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం లేదు. ఆదాయం కోసమే ప్రభుత్వం లైసెన్సులు ఇచ్చి ప్రోత్సహిస్తూ మరొకపక్క నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో ఆత్మపరిశీలన చేసుకోవాలి. పొగాకు ఉత్పత్తులు, అమ్మకాలు వ్యాపారాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కోట్ల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపించాలి. అంతేకానీ కాగితాల మీద చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.

> కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.



జాన్ టేలర్

> ఒక జాతి బలం, ప్రగతి ఆ జాతి యువత తెలివి తేటల మీద, సౌశీల్యం మీద ఆధారపడి ఉంటాయి.



హావెస్

## ప్రజావాక్కు



### ప్రబలుతున్న సీజనల్ వ్యాధులు

రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. వర్షాకాలంలో అపరిశుభ్రతకు ఏమాత్రం తావుఇచ్చినా మనంమలేరియా, టైఫాయిడ్,జ్వరం, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడటం జరుగుతోంది. వర్షాకాలం రానే వచ్చింది. ఇక మనమంతా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడంతోపాటు మన ఇంటిని, పరిసరాలను సైతం అత్యంత శుభ్రంగా పెట్టుకోవాలి. ఎందుకంటే ఈ వర్షాకాలంలో ఏమాత్రం అపరిశుభ్రతకు తావు ఇచ్చినా ఇంటి ఆవరణలోని గుంతలలోను, తీసి పారేసిన వస్తువులలోను మురికినీరు నిల్వ ఉండేందుకు ఏమాత్రం అవకాశం ఇచ్చినా అవి దోమలకు ఆనవాలుగా మారడంతోపాటు ఇంట్లో తిష్టవేసి తద్వారా డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, డయేరియావంటి వ్యాధులు మనపై దాడిచేసి మన రోగనిరోధక వ్యవస్థను అత్యంత దారుణంగా తీసేందుకు ఎక్కువగా అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దోమకాటు వల్ల ప్రబలే డెంగ్యూ వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. చికిత్స సకాలంలో జరగకపోతే ప్రమాదం పొంచి ఉంటుంది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### గ్రామీణ వైద్యులను గుర్తించాలి

గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందచేస్తున్న ఆర్‌ఎంపి,పిఎంపిలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి శిక్షణతరగతులు నిర్వహించి సర్టిఫికెట్లు అందచేయాలి. కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు చేరువగా ఉండి, వైద్యసేవలు అందించి సుమారు యాభైమంది ఆర్‌ఎంపి, పిఎంపిలు ప్రాణాలు కోల్పోయారు.టిఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో శిక్షణ తరగతులు నిర్వహించి గుర్తింపు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సరికాదు.

-ఎన్.రాజేష్, నిజామాబాద్‌జిల్లా

### భద్రతా మండలిని విస్తరించాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కేవలం ఐదు దేశాలను మాత్రమే శాశ్వత సభ్యదేశాలుగా ప్రకటించి వాటికి వీటో అధికారాన్ని ఇవ్వడం జరిగింది. ఈ అధికారంతో ఈ దేశాలు ప్రపంచాన్నే శాసించాలని చూస్తున్నాయి. న్యూక్లియర్ టెస్టులు కూడా ఈ సూపర్‌పవర్ దేశాలు చేసుకోవచ్చు. వీటితోపాటు పదితాత్కాలిక సభ్య దేశాలు కూడా ఉంటాయి.వాటికి వీటోఅధికారం ఉండదు. కేవలం నామమాత్రంగానే తాత్కాలిక దేశాలు వ్యవహరిస్తాయి. సభ్య దేశాలు చేసే తీర్మానాలను వీటో అధికారం గల దేశాలు తమకి అనుకూలంగా లేకపోతే అడ్డుకుంటున్నాయి.

-చింతమేకల నరేంద్ర, సత్యసాయిజిల్లా

### ఎందుకిన్ని పార్టీలు!

ఒకప్పుడు కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రమే ఉండేవి. ఆ పార్టీనాయకులు పదవులకోసం అధికారం కోసం పాకులాడే వారుకాదు. ప్రజలకోసం నిజాయితీగా పనిచేసేవారు.విలువలకు కట్టుబడి ఉండేవారు. కాని ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పు వచ్చింది.నాయకులకు అధికారదాహం,పదవీవ్యామోహం బాగా ఎక్కువయ్యాయి.వీటికోసం ఎవరు పడితే వారు రాజకీయాల్లోకి వస్తున్నారు.పార్టీలు పెట్టుకుంటున్నారు. తమ చేతులతో మాటలతో పాలన చేస్తున్న వారిని డిస్టర్బ్ చేస్తున్నారు. ప్రజలను కన్‌ఫ్యూషన్‌లో పడేస్తున్నారు.ఏలికలపై ఉన్న కోపాన్ని అయిష్టతని అడుగడుగునా ప్రదర్శిస్తున్నారు. ముఖ్యమంత్రిని తిట్టడమే గొప్పని ఫీలైపోతున్నారు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో పార్టీ నాయకులు ఆలోచించుకోవాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### దళారుల చేతుల్లో నిరుద్యోగులు

వివిధ ప్రభుత్వ శాఖల్లో విద్యాలయాల్లో ఖాళీలున్నాయని, ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నేతలు, దళారులు నిరుద్యోగుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బు గుంజుతున్న వార్తలు నిత్యం పత్రికల్లో వస్తున్నాయి. నిరుద్యోగులు ఇలాంటి వారి ఉచ్చులో పడి డబ్బులు పోగొట్టుకోవద్దు.ఉన్న ఉద్యోగులకే జీతాలు చెల్లించే పరిస్థితి లేదు. ఇంకా కొత్తగా నియామకాలు ఎండమావే. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలన్న దుర్బుద్ధితో నిరుద్యోగులకు వలవేస్తున్నారు.పోలీసుస్టేషన్ల చుట్టూ తిరిగినా పోయిన డబ్బు తిరిగి రాదు. ఎదురు కేసులు పెట్టే దుస్థితి నెలకొంది. వాస్తవ పరిస్థితి గుర్తెరిగి నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలి.

-పి.నాగేంద్ర, కర్నూలు జిల్లా

### ఇళ్ల స్థలాల పంపిణీ మాటలకేనా?

ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధాతప్ప ఎటువంటి ప్రయోజనంలేదు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలుడబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటిఉపయోగం ఉండదు.నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు.ప్రజావేదిక కూలగొట్టారు. కనీసంఆవ్యర్థాలను కూడా తొలగించలేదు.పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మిస్టరీగా మిగులుతున్న మిస్సింగ్ కేసులు!

*కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది. శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా, ఒకవేళ దొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది. అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించి రికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగా తెలుస్తుంది.*

**దామెర్ల సాయిబాబ**

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్‌కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల్లో దర్యాప్తులో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు కూడా పెల్లుబుకుతున్నాయి.వీటిపై పటిష్టమైన చట్టంకూడా లేకపోవడం మరో కారణంగా చెబుతున్నారు. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలోనే గతమూడేళ్లలో పదిలక్షల అరవైఒక్క వేల మంది మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి అజయ్‌కుమార్ మిశ్ర బుధవారం రాజ్యసభలో వెల్లడించారు.ఎన్‌సిపిఎంపి ఫౌజియాఖాన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలు వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరోగణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్ల కాలంలో రెండులక్షల ఇరవైఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019 నుంచి 2021 వరకు 34వేల495 మంది మహిళలు ఎనిమిదివేల 66 మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఆ మూడేళ్లలో 22వేల 278మంది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల పద్దెనిమిది మంది బాలికలు మిస్సయినట్లు ఆయన స్పష్టం చేశారు. ఇదేకాదు అంతకుముందు నుంచి కూడా ఈఅదృశ్యాలు పెరిగిపోతూనే ఉన్నాయి. 2015–19 మధ్య బాలల అదృశ్య ఘటనలు పదహారుశాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే పోలీసువర్గాలు మాత్రం ఈ అంకెలను అంగీకరించడం లేదు. మొన్న కేంద్రమంత్రి రాజ్యసభలో వెల్లడించిన వివరాలను విబేధిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలా తిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్ల రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఎవరు ఏమన్నా ఈ అదృశ్యాల సంఖ్య అంతకంతకు పెరిగిపో తున్నదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు రకరకాల కారణాలు ఉండొచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు.పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. కోర్టులు జోక్యం చేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేకబృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. న్యాయస్థానాలు జోక్యం చేసుకుంటేనే ఏమైన ఫలితం ఉంటుందనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. పోలీసులకు ఫిర్యాదు చేస్తే అంతగా పట్టించుకోరనే విమర్శలు కూడాఉన్నాయి.ఇది పోలీసులకు ఇబ్బందికర పరిస్థితే. అదృ శ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు తెలుగురాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. అనారోగ్యంతోనో, ప్రమాదంతోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలంగడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమంలో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరచిపోతారని చెప్పలేంకానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించి జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు పిండప్రదానాలు చేస్తుంటారు. ఇంకొందరు పెద్దలో,ప్రముఖులను గుర్తుంచుకొని వర్ధంతి కార్యక్రమాల పేరున సభలు, సమావేశాలుపెట్టి వారు చేసిన సేవలను తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలలతరబడి,ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతనను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగివస్తారో,రారో తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసికక్షోభ వర్ణనాతీతం. దురదృష్టవశాత్తు తెలుగురాష్ట్రాల్లో యేటా వేలాదిమంది అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నారు. కుటుంబ సభ్యులు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు

### ఒక్క మాట

చెప్పేదంతా అమలు చేస్తున్నారు.ఇందుకు ఎంత డబ్బు ఖర్చుచేస్తున్నారో చెప్పలేం, ఎన్నోకేసులు అసలు పోలీసులదృష్టికే రాకుండా పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్నప్రాంతాల్లో మారుమూల గ్రామాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు.ఆ అదృశ్యం అటుంచి తీవ్రవాదులతో కలిసి ఉంటారనే అనుమానంతో మిగిలిన కుటుంబ సభ్యులను వేధింపులకుగురి చేస్తారనే భయంతో ఫిర్యాదు చేయడానికి కూడా కొన్నిప్రాంతాల్లో ముందుకు రావడంలేదు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవ ప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందనే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్నసంఘటనలు కోకొల్లలు. యువతిపోయి తిరిగి వచ్చినా,వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లి సంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు.ఇలా ఎన్నోకేసులు నమోదు కావడం లేదు.అయితే నమోదు అయిన కేసులు కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు.వారికి ఉన్న పనులఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యావీటిపై దృష్టి సారించలేక పోతున్నారు. అసలే సిబ్బంది కొరతతోఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికంటే మించి వివిపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపడం లేదు.అయితే వివిపిలోలేక వారి కుటుంబ సభ్యులు మిస్స్ అయినప్పుడు అప్పుడు మాత్రంకొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నట్టు కన్పించినా అంతగా ఫలితాలు రావడంలేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనువడు వికాస్ గతంలో అదృశ్య మైన కేసులో రాష్ట్రపోలీసులు ఆనాడు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ ఫలితం లేకుండాపోయింది.ట్రాన్స్‌పోర్టు విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆయన కుటుంబసభ్యులు కాళ్లకు బలపం కట్టుకొని హోంమంత్రి, ముఖ్యమంత్రి పోలీసు అధికారులచుట్టూ తిరిగినా ఇప్పటికీ ఆచూకిలేదు. అంతకు ముందు కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరో అదృశ్యమైపోతున్నారు. ఆ కుటుంబాలు అనుభవిస్తున్న బాధవర్ణనాతీతం. భర్త బతికిఉన్నాడో లేడో చెప్పలేరు. హిందూసంప్రదాయం ప్రకారం కర్మకాండలు నిర్వహించాలో లేదో తెలియదు. ముత్తయిదువుగా ఉండాలో లేదోతెలియని అయోమయం. ఏ శుభకార్యలకు వెళ్లినా అవమానాలు తప్పవు. ఇవన్నీ ఒకరోజు కాదు, రెండురోజులు కాదు, వారం కాదు సంవత్సరాల తరబడి వేలాదికుటుంబాలు అనుభవిస్తున్న మానసిక వేదన ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక అదృశ్యమైన వ్యక్తికి సంబంధించి వారసత్వ హక్కులు ధృవీకరణ పత్రంరాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు. చట్టం ప్రకారం ఏడు సంవత్స రాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత అప్పటికీ ఆచూకి తెలియకపోతే మరణించినట్లుగా భావించి పింఛన్ ఇతర సౌకర్యాలు ఆ కుటుంబంలోని వారసులకు ప్రభుత్వంఅందిస్తుంది. కొందరు సంఘవిద్రోహశక్తుల బారినపడి మాయమైపోతున్నారు. మాయమాటలతో నమ్మించి మోసంతో తీసుకువెళ్లి మూడోకంటికి తెలియకుండా మట్టుపెట్టి శవాన్ని దొరకకుండా చేస్తే చట్టం నుంచి తప్పించుకోవచ్చనే నమ్మకం నేరస్తుల్లో రోజురోజుకు పెరిగిపోతున్నది.శవం దొరికితే హత్యకేసు కింద నేరం నమోదు అవుతున్నది. దొరకకుండా చేయగలిగినా ఒకవేళదొరికినా శవాన్ని గుర్తుపట్టకుండా చేస్తే మిస్సింగ్ కేసుకే పరిమితమై ఎఫ్ఐఆర్‌తో రికార్డుల్లో ఉంటుంది.అందుకే గుర్తుతెలియని శవాల సంఖ్య పెరుగుతున్నది. ఇక పోలీసు వర్గాలు అన్నట్లు అదృశ్యమైనవారు తిరిగి వస్తే ఆ సమాచారాన్ని సేకరించిరికార్డుల్లో నమోదు చేయడం పెద్దకష్టమైన పనికాకపోవచ్చు. అలా చేయగలిగితే వాస్తవంగా ఎంత మంది అదృశ్యమైపోయారో స్పష్టంగాతెలుస్తుంది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈవిషయంలో శ్రద్ధచూపాలి. అంతేకాని ఇది రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతఅని కేంద్ర పెద్దలు తోసివేయడం ఏమాత్రం న్యాయంకాదు.చట్టంలో అవసరం అనుకుంటే మార్పులు చేయాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా ప్రజాస్వామ్యవ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది. ●

# మేనిఫెస్టోలు, సంక్షేమ పథకాలకే ఓట్లు రాలవు!

**తిరుమలశెట్టి సాంబశివరావు**

మన తెలుగు రాష్ట్రాల్లో జనాకర్షక పథకాలతో గెలుపొందవచ్చని కొందరునేతలు భావిస్తున్నారు. ఎన్ని పథకాలు పెట్టి, వరాలు ప్రకటించినా ప్రజలుమాత్రం ఆనాటి ప్రభుత్వపనితీరు, అవినీతి, అక్రమాలను కూడా దృష్టిలో పెట్టుకొని ఓటేస్తారని గత ఎన్నికలు నిరూపిస్తూనే ఉన్నాయి. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ గతంలో త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ వంటివారు 20 సంవత్సరాలకుపైగా ఏకధాటిగా అధికారంలో ఉండటానికి కారణం వారి నిజాయితీ,నిరాడంబర పాలనేగాని పంచుడు పథకాలు కావు. ఇక 2014సంవత్సరం ఎన్నికల్లో పరిపాలనాదక్షుడు, హైటెక్ ముఖ్యమంత్రిగా పేరొందిన చంద్రబాబుని గెలిపిస్తే తానూ సంక్షేమ పథకాల మాయలోపడి, గతంలో వలె పరిపాలనపై దృష్టిపెట్టకుండా కుల,మత, ఉద్యోగ వర్గాలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించినా ఓడిపోయాడు. అంటే లబ్ధిదారులు కూడా అధికశాతం ఓట్లు వేయలేదు. బాధ్యతారాహిత్యం, తాగుడు, గంజాయి వంటి మత్తుపదార్థాలు, అక్రమాలను పెంచుతున్న ఈ జనాకర్షక పథకాలని, చైతన్యవంతులు హర్షించరు. పాలాభిషేకాలు,పాదపూజలు చేసే వారికంటే ఈ సైలెంట్ ఓటర్ల సంఖ్య వారి ప్రభావం కూడా ఎక్కువే. ఎన్నికల్లో ముంచేది, తేల్చేది వారే. మన ప్రభుత్వ పెద్దలు నిజాయితీ, నిరాడంబరంగా ఉంటే ప్రజానీకం కూడా ఉచితాలు ఆశించరు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో రాజకీయాల్లోకి దిగి సొంత ఆస్తులు, పొలాలు పోగొట్టుకునే వారు అధికంగానే ఉన్నారు. అయితేనేటి విలాస సంస్కృతిలో, నేతలు మేస్తుంటే మనమెందుకు గట్టున ఉండాలనే ధోరణి కొంత పెరిగి స్థితిపరులు కూడా వృద్ధాప్యపు పింఛన్ల వంటి ప్రలోభాలకు లొంగిపోతుంటే సమాజం క్రమంగా అవినీతి మయమైపోతుంది. అందుకే విద్యుత్, పెట్రోల్, గ్యాస్ వంటి పన్నుపోట్లను రాజకీయనాయకుల అవినీతి, అక్రమాలను గట్టిగా వ్యతిరేకించలేని రాజీధోరణిలోకిపోతున్నారు. కొందరు నేతలు కోరేది కూడా అదే. క్రమశిక్షణ లేని జాతి పునాది లేని భవనం వంటిది.ఈ జనాకర్షక పథకాలతో ఒక విపక్షనేత చెప్పినట్లు చాక్లెట్ ఇచ్చి చైన్ లాక్కున్న విధంగా మన వద్ద నుండి పన్నుపోట్లతో రెట్టింపు లాక్కుంటున్నారు. సక్రమ పరిపాలన, పురపాలన లేక అవినీతి,అరాచకాలు పెరిగిపోతున్నాయి.గుడిలో గోల చేయకపోతే గుగ్గిలం వేసినంత పుణ్యం అనే సామెతలా, సమర్థత కలిగిన నేతలైనా నిజాయితీ పాలనతో దుబారా తగ్గించి అవసరమైన సంక్షేమ పథకాలను పేదలకే అందిస్తూ పెంచిన పన్నుల భారం తగ్గించి బీహార్, కేరళలో వలె మద్యపాన నిషేధం విధిస్తామని హామీలిస్తే సమాజం మొత్తానికి ప్రయోజనం గనుక ప్రజలు ముఖ్యంగా మహిళలు తప్పక ఆదరిస్తారు. ఇక ఎన్నికల పొత్తు విషయానికొస్తే టిడిపి పార్టీ కొంత ఊగిసలాటలోఉన్నా,జనసేన, వామపక్షాలతో పొత్తుపెట్టుకుంటే మంచిది. గతంలోవలె బిజెపితో శతృత్వం, ఇప్పుడు స్నేహంగాని అవసరంలేదు. అప్పుడు బిజెపిపై విద్యావంతులు, ప్రజానీకంలో ఇంత వ్యతిరేకత లేదు. గోలగోవింద స్వామి ముడుపులు వెంకటేశ్వర స్వామికి అనే సామెతలా అభివృద్ధి, దేశభక్తి, నిజాయితీ అని గోలచేస్తూ పేద, సామాన్య ప్రజానీకం, అద్వానీ బాట వీడి కార్పొరేట్ పెద్దలకు నిజాయితీగా ప్రజాసంపద,ప్రకృతి సంపదలను చౌకగా కట్టబెట్టుతుందనే అపఖ్యాతి వచ్చింది.బ్రిటిష్ వారి ఈస్ట్ ఇండియా కంపెనీ పోయి వెస్ట్ ఇండియా కంపెనీల హవా పెరిగిపోతుంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులపై ఇంత పన్నుల భారం లేదు. ఓట్లుపోతాయనే భయంతో ఉచిత విద్యుత్,ప్రత్యేకహోదా,ప్రత్యేకప్యాకేజీ వంటి వాటిపై యూటర్న్‌లతో టిడిపి దెబ్బతిన్నది. మళ్లీ యూటర్న్ సమంజసంకాదు. నిర్ణయాలు మంచివైతే, సహేతుకంగా వివరిస్తే ప్రజలు క్రమంగా గ్రహిస్తారు. తాత్కాలిక ప్రయోజనాలకంటే శాశ్వత ప్రయోజనాలే ముఖ్యం.నాయకుని వెంట ప్రజలు నడవాలి గాని,ప్రజల వెంట నాయకుడు కాదు.చివరిగా మన ప్రతిపక్షనేతలు కూడాబాధ్యతగా మాట్లాడాలి.అధికారం కొరకు ఎన్నికల వేళ నేతలు మేనిఫెస్టోల్లో ఎన్నో చెబుతారు. ప్రజలు వాటిని నమ్మిగుడ్డిగా ఓట్లు వేయరు. ఇప్పటికే రాష్ట్రంపై 12లక్షల కోట్లరూపాయల అప్పులభారంఉన్నదని విపక్షాలే ఆరోపించాయి.అన్నీ అమలుచేయాలంటే ఆభారం మళ్లీ ప్రజలే గదామోసేది. లేకపోతే కొన్ని పథకాలైనా రద్దు చేయాలి. కనుక ఇకనైనా మన నేతలు అనుచిత పథకాల వల్ల పెరుగుతున్న దుష్పరిణామాలపై ప్రజలను చైతన్యపరచాలి. ●

# అంతరిస్తున్న పులులను రక్షించుకోలేమా?



రుద్రరాజు

అటవీ ఆవరణ వ్యవస్థకే పులి ఒక శిఖరాయమానం. పర్యావరణ వ్యవస్థ శ్రేయస్సుకు పులులు ఎంతో కీలకం. అనేక జీవరాశుల మనుగడకు పులులు మూలం. అడవులు మన గలగాలన్నా, ఆవరణ వ్యవస్థ సమతౌల్యంగా ఉండాలన్న పులులు ఉండాల్సిందే. ముఖ్యంగా ఆహారగొలుసులో పులుల స్థానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. ఆహార గొలుసులో సమతుల్యతను స్థిరంగా ఉంచుతూ వాతావరణ పరిరక్షణలో పులులు కీలకపాత్ర పోషిస్తాయి.పులుల సంఖ్య తగ్గితే శాకాహార జంతువులు పెరిగి అవన్నీ చెట్లను అతిగా మేయవచ్చు. దీనివల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. అందుకే పులులను సంరక్షించడం అత్యావశ్యకం. అంటే పులులు ఉంటేనే అడవులు బాగుంటాయి.అడవులు బాగుంటేనే జంతుజాలం బాగుంటుంది. పులులు ఆరోగ్యకరమైన జీవావరణ వ్యవస్థకు సూచికలు. పులి చూపే గాంభీర్యం దాని నడక ఒక రాజసం. వన్యప్రాణి పులి మన జాతీయ జంతువు కూడా. అంతేకాదు ప్రపంచంలోనే పులుల జనాభాలో మనదేశానిదే అగ్రస్థానం. వందేళ్లక్రితం వరకు ఈభూమి మీద పులిరాజ్యాలు ఉండేవి. పులులు గణనీయంగా ఉండేవి. అటువంటి పులుల మనుగడ నేడు ప్రశ్నార్థకంగా మారింది. దీనికి పులుల ఆవాసాల ఆక్రమణ, ప్రకృతి విపత్తులు వలన పులుల ఆవాసాలు దెబ్బతినడం, విచక్షణరహితంగా పులులను వేటాడటం, అడవుల నరికివేత, మానవ–వన్యప్రాణి సంఘర్షణ, ఆహార లభ్యత తగ్గడం. అడవుల్లో అగ్నిప్రమాదాలు, పశువుల మేతను నియంత్రించకపోవడం, కలపేతర అటవీఉత్పత్తులను అధికంగా సాగుచేయడం,గనుల తవ్వకం, మౌలిక వసతుల విస్తరణతోపాటు పులి చర్మం, పులి ఎముకలు, గోర్లు, వెంట్రుకలు ఇలా దాని శరీరంలోని అన్ని భాగాలకూ అంతర్జాతీయ మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో వాటిని విశృంఖలంగా వేటాడుతున్నారు. వీటన్నింటి ఫలితంగానే పులుల జనాభా క్షీణించడం ఆరంభమై క్రమేపి అవి అంతరించిపోయే జాతుల జాబితాకు చేరిపోయాయి. ప్రపంచ వ్యాప్తంగా1913లో దాదాపు లక్షవరకు పులులు ఉండేవి. అయితే ప్రస్తుతం వాటి సంఖ్య 3200గా మారిపోయింది. ఈ వందేళ్ల కాలంలో దాదాపు 93శాతం పులులు అంతరించిపోయాయి. ఈ కారణంగానే 1986లోనే పులిని అంతరించిపోతున్న జాబితాలో చేర్చారు. ఈనేపథ్యంలో పులుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు 2020 నుంచి యేటా జులై 29న గ్లోబల్ టైగర్ డేగా పాటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 13 దేశాల్లో పులులు ఉన్నాయి. ఈ దేశాల్లోని



మొత్తం పులుల్లో 75 శాతం భారత్‌లోనే ఉన్నాయి. బంగ్లాదేశ్, భూటాన్, కంబోడియా, చైనా, ఇండోనేషియా, మలేసియా, మయన్మార్ వంటి దేశాల్లో పులులు బాగా కనిపిస్తాయి.2010లో ప్రపంచవ్యాప్తంగా 3200పులులు ఉండగా 2020 ఆనాటికి ఆ సంఖ్య 3,900కి చేరింది. పులుల జనాభాలో పెరుగుదల సుమారు 22శాతం ఉందని గణాంకాల ద్వారా తెలుస్తోంది. అయితే ప్రపంచంలో 690 పులులు పెరగగా, ఒక్క భారత్‌లోనే వాటిసంఖ్య 500 పెరగడం విశేషం. జాతీయ జంతువైన పులి 1947లో 15వేల వరకూ ఉండగా 1972 నాటికి వీటి సంఖ్య 1827కు పడిపోయింది. ఈ సమయంలో పర్యావరణ పిరమిడ్‌లో పెద్దపులిని అగ్రసూచిగా భారత్ గుర్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం 'ప్రాజెక్టు టైగర్'ను ప్రారంభించింది. ప్రాజెక్టులో భాగంగా పులులు అంతరించిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న ఇతర జంతువుల వధపై నిషేధాన్ని దేశవ్యాప్తంగా అమలులోకి తెచ్చారు. దానిని ఉల్లంఘించినవారికి జైలు శిక్షలు, పెద్ద మొత్తాలలో జరిమానాలు విధించారు. 1970సంవత్సరం వరకు పులుల వేటకు వ్యతిరేకంగా ఎటువంటి చట్టాలులేవు. దీంతో వివిధ కారణాల కోసం వేలల్లో వాటిని మట్టుపెట్టారు. 1940లో 40వేల పులులుండగా 1970ప్రారంభం ప్రాంతంలో వాటిసంఖ్య1800కు చేరింది. దాంతో కేంద్రప్రభుత్వం 1971లో పులులను వేటాడటంపై జాతీయస్థాయిలో నిషేధం విధించారు.పర్యావరణ పరిరక్షణకు, ప్రకృతి సమతుల్యతకి పులులు ఎంత ముఖ్యమో గ్రహించిన అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ 1973 ఏప్రిల్ 1న ఈ ప్రాజెక్టుకి శ్రీకారం చుట్టింది. అప్పట్లో అంతరించడానికి సిద్ధంగా ఉన్న జాబితాలో పులులు చేరిపోయాయి. తొలిదశలో 18,278 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో తొమ్మిది టైగర్ రిజర్వ్‌లుఉండేవి. ప్రస్తుతం 75 వేల చదరపు కిలోమీటర్లు (దేశ భౌగోళిక విస్తీర్ణంలో 2.4 శాతం) విస్తీర్ణంలో 53కిపైగా టైగర్ రిజర్వులున్నాయి. పులుల సంఖ్యలో అన్ని రాష్ట్రాల కంటే మధ్యప్రదేశ్ ముందుంది. 2018 గణాంకాల ప్రకారం మధ్యప్రదేశ్ భూభాగంలో 526 పులులు ఉన్నాయి. కర్ణాటక 524 పులులతో రెండవస్థానంలో ఉండగా, ఉత్తరాఖండ్ 444 పులులతో మూడవస్థానంలో నిలిచింది. ప్రపంచంలో మొత్తం పులుల్లో మనదేశంలో 70 శాతం ఉన్నాయంటే ఈ టైగర్ ప్రాజెక్టు ఎంత విజయాన్ని సాధించిందో తెలుస్తోంది. భారత్‌లో పులులసంఖ్య పెరుగుతుందా లేదా అనేది తెలుసుకుని సంరక్షణ చర్యలు చేపట్టడానికి పులుల గణనఅనేది 2006 నుంచి ప్రతి నాలుగేళ్లకోసారి లెక్కిస్తున్నారు.సుమారు ఐదులక్షల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ గణన సాగుతుంది. సృష్టిలోని ప్రతి జీవి విలువైనదే. ప్రతిదాని వల్ల అవసరం. ప్రయోజనం ఉన్నాయన్నది సత్యం. అన్ని జీవరాసులతోపాటు పులులను కూడా సంరక్షించుకోవాలి. జీవవైవిధ్యాన్ని కాపాడుకోవాలి. ఆ దిశగా ప్రభుత్వాలు ప్రజలుకలిసి సాగాలి. దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకునే పులుల దినోత్సవం జరపడం జరుగుతూఉంది.ఇది పులులసహాజ ఆవాసాలను సంరక్షించడం, ప్రాముఖ్యతను గుర్తుచేస్తుంది. ●

## మణిపూర్, అవిశ్వాసంపై చర్చకు విపక్షాల పట్టు
# వారమైనా అదే వాయిదాల పర్వం!

**న్యూఢిల్లీ, జులై 28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మొదలై వారమైనా ఉభయసభల్లో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు జరగడం లేదు. మణిపూర్ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాల డిమాండ్లు, అధికార పక్షం ప్రతివాదనలతో వాయిదాల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం లోక్‌సభ మొదలైన వెంటనే, అవిశ్వాస తీర్మానంపై



తక్షణమే చర్చ జరపాలని డిమాండ్‌చేస్తూ విపక్ష సభ్యులు నిరసన చేపట్టారు. దీనిపై స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఎంతో కీలకమైన ప్రశ్నోత్తరాలను అనుమతించాలని కోరుకోవడం లేదా? అని సభ్యులను ప్రశ్నించారు. ఈ సమయంలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌధురి మాట్లాడుతూ 1978 మే 10న పెట్టిన అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ అనుమతించిన వెంటనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దీనికి పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి బదులిస్తూ, అన్నీ నిబంధనల ప్రకాకరమే జరుగుతున్నాయని, 10 రోజుల్లోపు అవిశ్వాసంపై ఎప్పుడైనా చర్చించవచ్చన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యుల నిరసన కొనసాగడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటలకు,ఆ తర్వాత కొద్దిసేపు చర్చ అనంతరం సభను స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్, ఎంపి డెరెక్ ఒబ్రియన్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మణిపూర్ అంశంపై చర్చించాలని విపక్ష పార్టీలకు చెందిన 47 మంది ఎంపీలు శుక్రవారం నోటీసులు ఇచ్చారు. వారి పేర్లను చదివి వినిపించిన ధన్‌ఖడ్, దీనిపై స్వల్ప చర్చకు అంగీకరిస్తున్నానని అన్నారు. దీనిపై సభ్యుల అభిప్రాయాన్ని చెప్పాలని కోరారు. విపక్ష సభ్యులు అనేక నోటీసులు ఇవ్వడాన్ని ప్రస్తావిస్తూ, ప్రశ్నోత్తరాలు కూడా ఎంతో ముఖ్యమని వివరించారు. ఈ క్రమంలోనే తృణమూల్ నేత డెరెక్ ఒబ్రియన్ కలుగుజేసుకొని, ఆ విషయాలు 'తమకు తెలుసు'నని, విపక్షాలు ఇచ్చిన నోటీసులపై చర్చ జరగాలన్నారు. దీనిపై స్పందించిన చైర్మన్ ఒబ్రెయిన్ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంశాన్ని లేవనెత్తిన ప్రతిసారీ మీరు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. చైర్మన్‌పై కనీస గౌరవం లేకుండా వ్యవహరిస్తున్నారు' అని ఒబ్రెయిన్ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం సభను సోమవారానికి వాయిదా వేశారు. జులై 20న వర్షాకాల సమావేశాలు మొదలైన తొలిరోజు నుంచి మణిపూర్ అంశంపై లోక్‌సభ, రాజ్యసభలు విపక్షాల నినాదాలతో హోరెత్తుతున్నాయి. దీనిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్లమెంటులో ప్రకటన చేయడంతో పాటు ఆ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఈక్రమంలోనే ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఇలా అధికార, విపక్షాల మధ్య వాదోపవాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఉభయసభలు మరోసారి వాయిదా పడ్డాయి.

## దేశంలో కరోనా తాజా కేసులు - 52

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 52 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,486కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,116మంది కోలుకోగా 1455 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,70,109కి చేరగా, 80,21,487మంది వరకు కోలుకున్నారు. 1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,099కి చేరింది. అందులో 68,34,141మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

## 19 సంవత్సరాల తరువాత మొదటి సారి ఓ మహిళకు సింగపూర్‌లో ఉరిశిక్ష అమలు!


**సింగపూర్, జులై 28:** మాదక ద్రవ్యాల అక్రమ రవాణా కేసులో ఓ మహిళను సింగపూర్ ఉరితీసింది. స్థానికంగా ఓ మహిళకు ఉరిశిక్ష అమలు చేయడం దాదాపు 20 ఏళ్లలో ఇది తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయంలో హక్కుల సంఘాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనప్పటికీ ప్రభుత్వం ఈ శిక్షను అమలు చేసింది. సారిదేవి దామని (45)కి విధించిన ఉరిశిక్ష శుక్రవారం అమలయ్యింది అని సెంట్రల్ నార్కోటిక్స్ బ్యూరో ఓ ప్రకటనలో తెలిపింది. 30 గ్రాముల హెరాయిన్‌ను అక్రమంగా రవాణా చేసిన కేసులో సారిదేవి దోషిగా తేలడంతో 2018లో ఆమెకు ఉరిశిక్ష విధించారు. నేరారోపణలు, శిక్షకు వ్యతిరేకంగా ఆమె అప్పీలు చేసుకున్నప్పటికీ 2022 అక్టోబర్‌లో కోర్టు దాన్ని కొట్టివేసింది. అధ్యక్షుడు సైతం ఆమె క్షమాభిక్ష అభ్యర్థనను తిరస్కరించారు. అంతకుముందు 2004లో యెన్ మే వుయెన్ (36) అనే మహిళకు ఇదే తరహా కేసులో ఉరిశిక్ష అమలయింది. ఇదిలా ఉండగా సింగపూర్‌లో ప్రపంచంలోనే అత్యంత కఠినమైన మాదకద్రవ్యాల నిరోధక చట్టాలు అమలులో ఉన్నాయి. 500 గ్రాములకు మించి గంజాయి, 15 గ్రాములకుపైగా హెరాయిన్‌ను రవాణా చేస్తూ పట్టుబడితే మరణశిక్ష విధించవచ్చు. అనేక దేశాలు ఉరిశిక్ష విషయంలో వెనక్కి తగ్గినప్పటికీ సింగపూర్ మాత్రం మానవ హక్కులను కాలరాస్తూ డ్రగ్స్ సంబంధిత నేరాల్లో దోషులను ఉరితీస్తోందని అని హక్కుల సంఘాలు విమర్శిస్తున్నాయి. అయితే మరణశిక్షల అమలు సింగపూర్‌ను ఆసియాలోని సురక్షితమైన దేశాల్లో ఒకటిగా నిలుపుతోందని ప్రభుత్వం వాదిస్తోంది. డ్రగ్ ట్రాఫికింగ్ కేసులో మరో దోషిని ఆగస్టు 3న ఉరితీసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

## ఇండో-పసిఫిక్‌లో భారత్ విడదీయలేని భాగస్వామి: జపాన్



**టోక్యో, జులై28:** ఇండో-పసిఫిక్ జపాన్‌కు భారత్ విడదీయలేని భాగస్వామి అని ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి యోషిమస హయాషి పేర్కొన్నారు. ఆయన రెండు రోజుల పర్యటన నిమిత్తం గురువారం ఢిల్లీకి చేరుకొన్నారు. శుక్రవారం ఇండియా-జపాన్ ఫోరమ్‌లో ప్రసంగించారు. భవిష్యత్తులో భారత్‌తో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని చెప్పారు. ఇండో-పసిఫిక్ క్షేత్రంలో యథాతథ పరిస్థితిని బలవంతంగా మార్చేందుకు యత్నిస్తే ఏమాత్రం సహించేది లేదన్నారు. హిరోషిమాలో మేలో జరిగిన జీ-7 సదస్సులో సభ్యదేశాల నాయకులు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ జీ-20 నాయకత్వాన్ని విజయవంతం చేసేందుకు కలిసి పనిచేయడానికి జపాన్ చాలా ఆసక్తిగా ఉందని హయాషి పేర్కొన్నారు. ఆయన త్వరలో జరగనున్న ఇంటర్ గవర్నమెంటల్ ఫోరమ్‌పై దృష్టిపెట్టామన్నారు. గ్లోబల్ సౌత్‌గా అభివర్ణించే పేద దేశాల సమస్యలను తీర్చకపోతే అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలనే పిలుపు కేవలం నినాదంగా ఉండిపోతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ, భారత్‌కు జపాన్ సహజమిత్ర దేశమని అభివర్ణించారు. క్వాడ్ విషయంలో తాను ఆశాభావంతో ఉన్నట్లు వెల్లడించారు.ప్రతి క్వాడ్ సమావేశం అజెండా ఆధారంగా జరుగుతుంది. మేము వివిధ అంశాలపై పనిచేసేలా చేస్తుంది. మేం ఎటు పయనిస్తున్నామన్న దానిపై చాలా ఆచోచనలున్నాయి. 1945-50 మధ్యలో పుట్టుకొచ్చిన అలయన్స్ వంటి మార్గంలో వెళ్లడంలేదు. మేం క్వాడ్‌ను 2017లో పునరుద్ధరించాం.

## గవర్నర్‌ను వదిలేసి వెళ్లిపోయిన విమానం ఎయిర్ ఏసియా క్షమాపణ




**బెంగళూరు, జులై 28:** బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలోని టెర్మినల్ 2 నుంచి కర్ణాటక గవర్నర్ థావర్ చంద్ గెహ్లోట్‌ను ఎక్కించుకోకుండానే ఎయిర్ ఏసియా విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది. ఈ ఘటన జులై 27 మధ్యాహ్నం చోటు చేసుకుంది. గవర్నర్ టెర్మినల్‌కు చేరుకోవడంలో ఆలస్యమైందని ఎయిర్‌లైన్స్ చెబుతుండగా, గవర్నర్ విమానాశ్రయ లాంజ్‌లో వేచి ఉన్నారని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను ఎక్కించుకోకుండా విమానయాన సంస్థ ప్రోటోకాల్‌ను ఉల్లంగించిందని అధికారులు అన్నారు. గెహ్లోట్ హైదరాబాద్ వెళ్లడానికి ఆ రోజు మధ్యాహ్నం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయన లగేజీని కూడా ఎయిర్ ఏసియాలో ఎక్కించారు. వివిపి లాంజ్ నుంచి ఆయన టెర్మినల్ 2కు చేరుకునేలోపు విమానం టేకాఫ్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. గవర్నర్ టెర్మినల్ వరద్ద బోర్డింగ్ గేట్‌కు చేరుకోవడం ఆలస్యం కావడం వల్ల విమానం వెళ్లిపోయిందన్నారు. గవర్నర్ ప్రోటోకాల్ టీమ్ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, గవర్నర్ సమయానికి ముందవే వివిఐపి లాంజ్‌కు చేరుకుని వేచి ఉన్నారు. గవర్నర్ మధ్యాహ్నం 1.30గంటలకు విమానాశ్రయానికి చేరుకున్నారని, టెర్మినల్ 1 లోని వివిఐపి లాంజ్‌లో వేచి ఉన్నారని, ఆయన రాక గురించి ఎయిర్‌లైన్ గ్రౌండ్ సిబ్బందికి కూడా సమాచారం అందించామని ప్రోటోకాల్ ప్రకారం గవర్నర్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అధికారి తెలిపారు. విమానం 15972, మధ్యాహ్నరం 2.05 గంటలకు టేకాఫ్ కావాల్సి ఉంది. గవర్నర్ మధ్యాహ్నం 2.06 గంటలకు టెర్నిరల్ 12 నుంచి టెర్మినల్ 2 కి చేరుకున్నారు. అయితే ఆలస్యమని పేర్కొంటూ ఎయిర్‌లైన్ సిబ్బంది ఆయన బోర్డింగ్‌ను అనుమతించడానికి నిరాకరించినట్లు అధికారి చెప్పారు. ప్రోటోకాల్ ఆఫీసర్ కథనం ప్రకారం, విమానం మధ్యాహ్నం 2.27గంటలకు బయలుదేరింది. గవర్నర్‌ను అక్కడే వదిలేసి విమానం టేకాఫ్ అయింది. 90 నిమిషాల అనంతరం మరో విమానంలో గవర్నర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఎయిర్ ఏసియా సిబ్బంది నిర్వాకంపై గవర్నర్ ప్రోటోకాల్ అధికారులు విమానాశ్రయంలో ఫిర్యాదు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. దీనికి సంబంధించి విచారణ జరుపుతున్నామని, తగిన చర్యలు తీసుకుంటామని ఎయిర్‌లైన్ సంస్థ ఓ ప్రకటనను విడుదలచేసింది. గవర్నర్‌కు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా మని, ఇందుకు క్షమాపణలు చెబుతున్నామని ఎయిర్ ఏసియా ప్రకటించింది. దర్యాప్తు చేస్తున్నామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. వృత్తిపరంగా అత్యున్నత ప్రమా ణాలు, ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండడానికే ప్రాధాన్యత నిస్తామని తెలిపింది. గవర్నర్ కార్యాలయంతో తమ సంబం ధాలను ఎప్పుడూ గౌరవిస్తామని, ఈ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపింది.

## అంతరిక్ష పరిశోధనలో మరో చరిత్రకు
# ఇస్రో ముందడుగు

- పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో నాలుగో దశ మరింత కిందికి
- ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్
- అంతరిక్ష వ్యర్థాల నిర్మూలనకే ఈ పరిశోధన
- రేపే షార్ నుంచి రాకెట్ ప్రయోగం
- ఏడు సింగపూర్ ఉపగ్రహాలతో రోదసి పయనం
- నేటి ఉదయం 5 గంటల నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం



**శ్రీహరికోట (తడ), జులై 28 ప్రభాతవార్త**

అంతరిక్ష పరిశోధనలో ఎప్పటికప్పుడు కొత్త తరహా ప్రయోగాలు చేపడుతున్న ఇస్రో మరో సరికొత్త పరిశోధనకు సిద్ధమైంది. ఆదివారం ఉదయం జరగనున్న పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లో డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తున్నారు. ఈ రాకెట్ నాలుగో దశ ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత మరింత కిందికి దిగేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇటీవల అంతరిక్షంలో వ్యర్థాల సమస్య ప్రపంచ శాస్త్రవేత్తలకు సైతం ఇబ్బంది కలిగిస్తోంది. ఉపగ్రహాలను విడిచిపెట్టిన తర్వాత అదే ప్రాంతంలో నాలుగో దశ పరిభ్రమిస్తుండటం వల్ల లేదా ఒకచోటే ఉండటం వల్ల ఆ మార్గంలో తిరిగే ఉపగ్రహాలకు అడ్డంకి ఏర్పడుతోంది. ఫలితంగా అంతరిక్షంలోనే కొన్నిసార్లు ఢీకొనడం, ఉపగ్రహాల కాలపరిమితి ముందే తీరిపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. దీన్ని కొంత అడ్డుకునేందుకు అంతరిక్ష పరిశోధకులు కొన్ని కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా మన పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్ నాలుగో దశ పని పూర్తయిన తర్వాత కిందికి తీసుకొచ్చి భూమికి ఎటుచూసినా 300 కిలోమీటర్ల దూరంలో చేరేలా పరిశోధన చేస్తున్నారు. వృత్తాకార కక్ష్యలో ఇది ఆ స్థానంలో పరిభ్రమిస్తుంది. భూమి ఆకర్షణ శక్తికి దగ్గరగా ఉండటం వల్ల కొద్దిరోజులు తిరిగి పడిపోయే అవకాశం కూడా ఉంది. దీనివల్ల ఉపగ్రహాలకు అడ్డంకి లేకుండా ఉంటుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ఆదివారం ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్‌లో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలను వారు కోరుకున్న నిర్ణీత కక్ష్యలోకి చేర్చడం ద్వారా ఇస్రో వాణిజ్య లాభాలను ఆర్జించనుంది. ఈ ఏడు ఉపగ్రహాల బరువు 422.5 టన్నులు మాత్రమే. తక్కువ బరువు గల ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న కారణంగా కోర్ అలాన్ తరహాలో స్ట్రాపాన్లు లేకుండా ఈ రాకెట్‌ను నిర్మించారు. పిఎస్ఎల్‌వి సిరీస్‌లో ఇది 58వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో 17వ ప్రయోగం. ఇందులో సింగపూర్ దేశానికి చెందిన ఏడు ఉపగ్రహాలలో డిఎస్-ఎస్ఎఆర్ ముఖ్యమైనది. సింగపూర్‌లోని ఎస్‌టి ఇంజనీరింగ్ వారు దీన్ని రూపొందించారు. అక్కడి స్పేస్ ఏజన్సీతో కలిసి రూపొందించిన ఈ ఉపగ్రహం రాత్రిపగలు కూడా స్పష్టమైన చిత్రాలు తీసి శాస్త్రవేత్తలకు పంపించే సామర్థ్యం కలిగి ఉంది. ఒక మీటరు రిజల్యూషన్‌తో ఫొటోలు తీయగల ఈ ఉపగ్రహం సింగపూర్ దేశానికి సుదీర్ఘకాలం సేవలు అందిస్తుందని నమ్ముతున్నారు. ఈ ఉపగ్రహం బరువు 352 కిలోలు కాగా, దీన్ని రాడార్ ఇమేజింగ్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌గా అక్కడి శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమి నుంచి 535 కిలోమీటర్ల లోఎర్త్ ఆర్బిట్‌లో డిఎస్‌సార్‌తో పాటు మరో ఆరు ఉపగ్రహాలను ఒకే కక్ష్యలో చేరుస్తున్నారు. ఇందులో నాన్‌యంగ్ టెక్నలాజికల్ యూనివర్శిటీ (ఎన్‌టియు)కు చెందిన ఆర్కేడ్, వెలాక్స్ ఎఎం, స్కూబ్-2 అనే ఉపగ్రహాలు ఉన్నాయి. ఇవి కాకుండా ఎలైనా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఓఆర్‌బి-12, స్ట్రైడర్, ఎన్‌యుఎస్‌కు చెందిన గెలాషియా-2, సింగపూర్‌లోని న్యూస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన నులియన్ ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శనివారం ఉదయం ఐదు గంటలకు ఈ రాకెట్ ప్రయోగానికి సంబంధించి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. ఈ ప్రక్రియలో రెండవ దశ, నాలుగవ దశలో ద్రవ ఇంధనం నింపుతారు. రెండవ దశలో 41 టన్నులు, నాలుగవ దశలో 1.6 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపడంతో పాటు రాకెట్‌లోని అన్ని వ్యవస్థలను సరి చూసుకొని ప్రయోగాన్ని చేపడతారు. పిఎస్ఎల్‌వి సి-56 రాకెట్‌లోని మొదటి దశ 139 టన్నుల ఘన ఇంధనంతో, మూడవ దశ 7.65 టన్నుల ఘన ఇంధనంతో ఇప్పటికే నింపి ఉన్నారు. ప్రయోగ సమయంలో ఈ రాకెట్ 44.4 మీటర్ల ఎత్తు కలిగి ఉంది. ప్రయోగం జరిగిన తర్వాత 535 సెకన్ల వ్యవధిలో ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టాల్సి ఉంది. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఇస్రో ప్రయోగిస్తున్న ఈ రాకెట్ పూర్తిగా కమర్షియల్ అయినప్పటికీ మన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పడానికి డీఆర్బిటింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేస్తోంది. ఈ పరిశోధనలోనూ ఇస్రో శాస్త్రవేత్తలు విజయం సాధించాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## నేడు మణిపూర్‌కు ఇండియా కూటమి ఎంపిల బృందం

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపుర్ అంశంపై పార్లమెంట్ ఉభయసభలు అట్టుడుకుతున్నాయి. ఈ అంశంపై ప్రధాని నరేంద్రమోడీ ప్రకటన చేయాలంటూ విపక్షాలు పట్టుబట్టడంతో ఉభయసభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. ఈశాన్యరాష్ట్రమైన మణిపుర్‌లో ఇద్దరు మహిళల్ని నగ్నంగా ఊరేగించిన అమానవీయ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కల్లోలిత మణిపుర్‌లో పర్యటించేందుకు విపక్ష పార్టీల కూటమి ఇండియా నేతలు సిద్ధమయ్యారు. జులై 29న 20 మంది ఎంపిలతో కూడిన ప్రతినిధి బృందం విమానంలో మణిపుర్ బయల్దేరి వెళ్లనుంది. తొలిరోజు పునరావాస శిబిరాలను సందర్శించి అక్కడి బాధితులతో మాట్లాడనున్నారు. జులై 30న గవర్నర్‌ను కలవనున్నారు. ఈ మేరకు ఇప్పటికే అపాయింట్‌మెంట్ తీసుకున్నట్లు సమాచారం. మణిపుర్‌కు వెళ్లే ఎంపిలు, అధిర్ రంజన్ చౌధురి, గౌరవ్ గగోయ్, రాజీవ్ రంజన్‌సింగ్, సుస్మితాదేవ్, కణిమొళి, సంతోష్ కుమార్, ఎ.ఎ.రహీం, మనోజ్‌కుమార్ ఝా, జావేద్ అలీ ఖాన్, మహువా మజి, పిపి మహమద్ ఫైజల్, అనిల్ ప్రసాద్ హెగ్డే, ఇ.టి.మహ్మద్ బషీర్, ఎన్.కె.పేమ్‌చంద్రన్, సుశీల్‌గుప్తా, అర్వింద్ సావంత్, డి.రవికుమార్, తిరుమవలన్, జయంత్‌సింగ్, పూలోదేవినేతం తదితరులున్నారు.

### ప్రకృతి ఎంతో ఇస్తోంది.. అలాగని మన బాధ్యతలను మరవద్దు
## జి20 సమావేశంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జులై 28:** నదులు తమ నీటిని తాగవు, చెట్లు తమ పండ్లను తినవు. మేఘాలు కూడా తమ నీటి ద్వారా ఉత్పత్తి అయిన ఆహార ధాన్యాలను తినవు. ప్రకృతి మనకు ఎంతో అందిస్తుంది. మనం కూడా ప్రకృతికి ఎంతో కొంత అందించాలి అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మాతృభూమిని రక్షించడం, సంరక్షించడం మన ప్రాథమిక బాధ్యత. ఇవాళ్టి వాతావరణ పరిస్థితులు ఇవే చెబుతున్నాయి. ఎందుకంటే ఈ బాధ్యతను చాలా మంది విస్మరించారు. విపత్తుల లాంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. పర్యావరణ పరిరక్షణ తప్పనిసరి అంటూ ప్రధాని మోడీ మరోసారి గుర్తుచేశారు. శుక్రవారం చెన్నై వేదికగా పర్యావరణం, వాతా వరణ సుస్థిరతపై జి20 మంత్రుల సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రసంగించారు. చరిత్ర, గొప్ప సంస్కృతితో కూడిన చెన్నైకి విచ్చేసిన జి20 మంత్రులకు స్వాగతిస్తున్నట్లు తెలిపారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ మామల్లపురంని అన్వేషించడానికి కొంత సమయం లభిస్తుందని ఆశిస్తున్నానని అక్కడున్న రాతి శిల్పాలు, గొప్పకళలను తప్పక సందర్శించాలని జి20 ప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా సుమారు రెండు వేల సంవత్సరాల క్రితం రాసిన తిరుకురల్ నుంచి ఉటంకిస్తూ సాధువు తిరువల్లువర్ గ్రంథంలో చెప్పిన విషయానలు ప్రధాని మోడీ ఈ సందర్భంగా వివరించారు. జలాలను పైకి లాగిన మేఘం వర్షం రూపంలో తిరిగి ఇవ్వకపోతే మహాసముద్రాలు కూడా కుంచించుకుపోతాయి అని పేర్కొన్నారు. భారతదేశంలో సాంప్రదాయ జ్ఞానం ఆధారంగా, వాతావరణ చర్య తప్పనిసరిగా అంత్యోదయను అనుసరించాలని మోడీ పిలుపునిచ్చారు. గ్లోబల్ సౌత్ దేశాలు ముఖ్యంగా వాతావరణ మార్పు, పర్యావరణ సమస్యలవల్ల ప్రభావితమ వుతాయి. యుఎన్ క్లైమేట్ కన్వెన్షన్, పారిస్ ఒప్పందం కింద ఉన్న కట్టుబాట్లపై మెరుగైన చర్య అవసరం అని ప్రధాని గుర్తుచేశారు. భారతదేశం తన ప్రతిష్టాత్మకమైన విధానాల వైపు పయనిస్తుందని నిర్దేశించిన 2030 లక్ష్యానికి తొమ్మిదేళ్ల ముందుగా శిలాజ రహిత ఇంధన వనరుల నుంచి దాని వ్యవ స్థాపించిన విద్యుత్ సామర్థ్యాన్ని సాధించిందని ప్రధాని మోడీ తెలిపారు. నేడు, వ్యవస్థాపించిన పునరుత్పాదక ఇంధన సామ ర్థ్యం పరంగా ప్రపంచంలోని మొదటి 5దేశాలలో భారతదేశం ఒకటని, 2070 నాటికి నెట్ జీరో సాధించాలనే లక్ష్యాన్ని కూడా నిర్దేశించుకున్నామని మోడీ తెలిపారు. ఇంటర్నేషనల్ సోలార్ అలయన్స్, సిడిఆర్ఐ, లీడర్‌షిప్ గ్రూప్ ఫర్ ఇండస్ట్రీ ట్రాన్సిషన్‌తో సహా భాగస్వామ్యం ద్వారా తమ భాగస్వామ్య దేశాలతో కలిసి పని చేస్తూనే ఉన్నా మన్నారు.



భారత దేశం ఒక పెద్ద వైవిధ్య దేశమని, జీవ వైవిధ్య పరి రక్షణ, రక్షణ, పునరు ద్ధరణ, సుసం పన్న తపై చర్యలు తీసుకోడంలో దేశం నిలకడగా ముం దంజలో ఉందని మోడీ పేర్కొ న్నారు. గాంధీనగర్ ఇంప్లి మెంటేషన్ రోడ్‌మ్యాప్ , ప్లాట్‌ఫారమ్ ద్వారా అడవుల్లో మంటలు, మైనింగ్ కారణంగా ప్రభావతమైన ప్రాధాన్యతా ప్రకృతి దృశ్యాలలో పునరుద్ధరణను గుర్తిస్తు న్నందుకు సంతోషిస్తున్నానన్నారు. మన గ్రహంలోని ఏడు పెద్దపులి జాతుల సంరక్షణ కోసం భారతదేశం ఇటీవల ఇంటర్నేషనల్ బిగ్ క్యాట్ అలయన్స్ ప్రారంభించిందన్నారు. ఇది ప్రాజెక్ట్ టైగర్ నుంచి ఒక మార్గదర్శక పరిరక్షణ చొరవ అని అభిప్రాయపడ్డారు. ప్రాజెక్ట్ టైగర్ ఫలితంగా నేడు ప్రపంచంలోని 70 శాతం పులులు భారత దేశంలోనే ఉన్నాయి. ప్రాజెక్ట్ లయన్ ప్రాజెక్ట్ డాల్ఫిన్ కోసం పనిచేస్తున్నామని మోడీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిషన్ అమృత్‌సరోవర్ నీటి సంరక్షణ కార్యక్రమం గురించి కూడా వివరించారు. ఈ మిషన్ కింద, కేవలం ఒక సంవత్సరంలోనే అరవై మూడువేలకు పైగా నీటి వనరులను అభివృద్ధి చేశారని తెలిపారు. పరస్పర సహకారం, భాగ స్వామ్యం ద్వారా సాంకేతికత సహాయంతో అమలు గురించి మోడీ వివరించారు. ప్రకృతి తల్లిపటబాధ్యతలను మరచి పోకూడదని పునరుద్ఘాటించిన ప్రధాని తల్లి స్వభావం విచ్చి న్నమైన విధానాన్ని ఇష్టపడదని తెలిపారు. వసుదైవ కుటుం బకం ఒకభూమి, ఒక కుటుంబం, ఒకేరకమైన భవిష్యత్తును భూతల్లి ఇష్టపడుతుందని, ఈ సమావేశం విజయవంతం కావాలంటూ మోడీ ఆకాక్షించారు.

### మణిపూర్‌లో హింసాత్మక ఘటనలపై
## ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయని సిబిఐ

**న్యూఢిల్లీ, జులై 28:** మణిపూర్‌లో హింసాత్మక ఘటనలకు సంబంధించిన ఆరు కేసులను దర్యాప్తు చేపట్టిన సిబిఐ ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని శుక్రవారం అధికారులు తెలిపారు. గత నెల రాష్ట్ర పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్‌లను తీసుకున్న సిబిఐ దర్యాప్తు మొదలెట్టిందని వారు అన్నారు. అయితే ఆ ఎఫ్ఐఆర్‌లను మళ్లీ నమోదు చేసుకుని నెల రోజులు కావస్తున్నప్పటికీ, సంబంధిత కేసుల సున్నిత పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని వాటిని వివరాలను సిబిఐ బహిర్గతం చేయలేదు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నుంచి తమకు ఆ ఆరు కేసులను అప్పగించగా వాటిని దర్యాప్తు చేయడానికి గత జూన్‌లోనే డిఐజి ర్యాంకు అధికారి నేతృత్వంలో సిట్‌ను సిబిఐ ఏర్పాటు చేసిందని వారు అన్నారు. అయితే ఈ కేసులను క్లిష్టమైన పరిస్థితుల నడుమ సిట్ బృందాలు దర్యాప్తు చేస్తున్నాయని అధికారులు తెలిపారు.

## కారు పార్కింగ్ కోసం..సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు



**బెంగళూరు, జులై 28:** మెట్రో నగరాల్లో కారు పార్కింగ్ బాధల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా బయటకు వెళ్లినప్పుడు కారు పార్క్ చేసేందుకు స్థలం దొరకడం పెద్ద సవాల్. ఇక విఐపిలు, సెలబ్రిటీలు నివసించే ప్రాంతాల్లో వారిని చూసేందుకు వచ్చే వారితో ఆ ప్రాంతం నిత్యం బిజీగా ఉంటుంది. పలు సందర్భాల్లో చుట్టుపక్కల నివసించే వారికి కూడా ఇబ్బందులు తప్పవు. సరిగ్గా ఇలాంటి పరిస్థితే ఎదురై, విసిగిపోయిన ఓ పెద్దాయన ఏకంగా సిఎం కాన్వాయ్‌నే అడ్డుకున్నాడు. మీ కోసం వచ్చే వారితో ఈ ప్రాంతంలో పార్కింగ్ దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సిఎంకు ఫిర్యాదుచేశాడు. బెంగళూరులో సిఎం సిద్ధరామయ్య ఇంటికి ఎదురుగా నరోత్తమ్ అనే వృద్ధుడు నివాసం ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం సిఎం ఇంటి నుంచి వస్తున్న కాన్వాయ్‌ను అతడు అడ్డుకున్నారు. ఈ ఘటనతో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. అయితే తాను సిఎంతో మాట్లాడాలని కోరడంతో అధికారులు అనుమతించారు. సిఎం ఉన్న కారు వద్దకు వెళ్లిన అతడు, మిమ్మల్ని చూసేందుకు వచ్చే వారు వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్క్ చేయడం వల్ల నేను నా కుటుంబసభ్యులు మా కార్లను బయటికి తీయలేకపోతున్నాం. ఈ ప్రాంతంలో మాకు కారు పార్కింగ్ కోసం స్థల దొరకడం లేదు. గత ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇకపై మేం దీన్ని భరించలేం అని చెప్పడంతో పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. కర్ణాటక సిఎంగా ఎన్నికైన తర్వాత సిద్ధరామయ్య, తన అధికారిక నివాసానికి మారలేదు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన నివాసం ఉంటున్న ఇంటినే ఇప్పటికే ఉపయోగిస్తున్నారు. కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సిఎం అధికారిక బంగ్లాను ఖాళీ చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తినట్లు తెలిసింది. యడియూరప్ప త్వర లోనే అధికారిక బంగ్లాను ఖాళీ చేస్తారని, ఆగస్టులో సిద్ధరామయ్య అందులోకి మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## చాలించండి నాటక ప్రదర్శనలు, టిఎంసి ఎంపిపై రాజ్యసభ చైర్మన్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, జులై28:** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ హింసపై చర్చ జరగాలంటూ ప్రతిపక్ష పార్టీలు ఉభయ సభలను స్తంభింపచేస్తు న్నాయి. కాంగ్రెస్, టిఎంసి, ఆప్ తదితర పార్టీల ఎంపిలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ఘర్షణలపై స్పందించాలని డిమాండ్ చేస్తున్నాయి. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. టిఎంసి ఎంపి డెరెక్ ఒబ్రెయిన్, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖడ్ మధ్య వాడివేడి సంభాషణ జరిగింది. చివరికి సభ అర్థాంతరంగా వాయిదా పడింది. రాజ్యసభలో అన్ని కార్యకలాపాలను వాయిదా వేసి, తాము లేవనెత్తిన అంశంపై చర్చించాలని కాంగ్రెస్, వామపక్షాలు, టిఎంసి, ఎస్పీ, ఆప్, ఎన్సీపి, డిఎంకె పార్టీలకు చెందిన 47 మంది ఎంపిలు శుక్రవారం రూల్ 267 ప్రకారం నోటీసులు ఇచ్చారు. నోటీసులిచ్చిన ఎంపిల పేర్లను రాజ్యసభ చైర్మన్ ధనఖడ్ చదివారు. సభ్యులు లేవనెత్తిన అంశంపై చర్చించేందుకు అంగీకారం తెలిపానని గుర్తుచేశారు. పార్టీలకు అతీతంగా స్వల్పకాలిక చర్చలో పాల్గొనాలని కోరారు. ప్రజలకు స్ఫూర్తిదాయకంగా సభ్యులు ప్రవర్తించాలని కోరారు. ప్రతిరోజు ఒకే విధమైన పరిస్థితి కొనసాగడం వల్ల సభ్యులకు దక్కవలసిన గౌరవం లభించదన్నారు. తాను అనేక విధాలుగా సమాచారాన్ని సేకరించారని, ఈ సమాచారం చాలా బాధాకరంగా ఉందని చెప్పారు. వరుసగా ప్రతి సమావేశాల్లోనూ, ప్రతిరోజూ రూల్267 ప్రకారం అనేక నోటీసులు వస్తున్నాయన్నారు. గడచిన 23 ఏళ్లలో ఇలాంటి ఎన్ని నోటీసులకు అనుమతి లభించిందో సభకు తెలుసన్నారు. ప్రశ్నోత్తరాల సమయం చాలా ముఖ్యమైనది. ఎంపిలు ప్రభుత్వాన్ని ప్రశ్నలు అడుగుతారు. పార్లమెంటరీ కార్యకలాపాలకు ప్రశ్నోత్తరాల సమయం హృదయం వంటిదన్నారు. దీంతో డెరెక్ ఒబ్రెయిన్ స్పందిస్తూ ఇదంతా మాకు తెలుసు అన్నారు. ఈ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి మణిపూర్ సమస్య గురించి ప్రతిపక్షాలు లేవనెత్తుతున్నాయని, దానిని చేపట్టాలని డిమాండ్ చేశారు. ధనఖడ్ స్పందిస్తూ దీని గురించి మీకు తెలుసని నాకు తెలుసు. మీరు చెప్పనక్కర్లేదు. కేవలం వినండి చాలు.

మీరు వింటే మీకు అర్థమవుతుంది అని అన్నారు. కానీ ఒబ్రెయిన్ వెనుకంజ వేయలేదు. అప్పుడు ఆయనను తన స్థానంలో కూర్చోవాలని ధనఖడ్ కోరారు.

# ఆగస్టు మొదటి వారంలో టెట్ నోటిఫికేషన్!

- సెప్టెంబర్ 3వ వారంలో పరీక్ష
- కసరత్తు చేస్తున్న పాఠశాల విద్యాశాఖ
- ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే డిఎస్సీ లేదా టిఆర్‌టి?

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆగస్టు మొదటి వారంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనుంది. సెప్టెంబర్ 3వ వారంలో పరీక్షను నిర్వహించే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించిన కసరత్తును పాఠశాల విద్య శాఖ ప్రారంభించింది. టెట్ పరీక్షకు సంబంధించి నోటిఫికేషన్ నుంచి పరీక్ష నిర్వహణ వరకు మొత్తం 45 నుంచి 50 రోజుల్లోపు పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకు సంబం ధించిన ప్రణాళికను పాఠశాల విద్య శాఖ అధికారులు ఇప్పటికే ప్రారం భించారు. అందులో భాగంగా ఆగస్టు మొదటి వారంలో టెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలని చూస్తున్నారు.
ఆగస్టు 4 లేదా 5వ తేదీల్లో ఏదో ఒక రోజు నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిన అనంతరం 45 రోజుల్లోపే పరీక్ష నిర్వహణను పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు. అందులో భాగంగా సెప్టెంబర్ 17 లేదా 24న టెట్ పరీక్షను నిర్వహించనున్నట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. గతంలో 2016, 2017లో నిర్వహించిన రెండు టెట్ పరీక్షలను కూడా 45 రోజుల వ్యవధిలో నిర్వహించారు. 2016లో మార్చి16లో నోటిఫికేషన్‌ను జారీ చేసి.. మే1న పరీక్షను నిర్వహించాల్సి ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మే 22న పరీక్షను నిర్వహించారు. అలాగే 2017లో జూన్ 10న నోటిఫికేషన్‌ను జారీ చేసి జులై 23న 43 రోజుల్లోనే పరీక్ష నిర్వహణను పూర్తి చేశారు. ఇక 2022లో మార్చి 24న నోటిఫికేషన్‌ను జారీ చేసి జూన్ 12న పరీక్షను నిర్వహించారు. ఈ మూడు పరీక్షల నేపథ్యంలో ఈసారి కూడా టెట్‌ను 45 రోజుల్లోనే పూర్తి చేసే అవకాశం కనిపిస్తోంది. ఆగస్టు 4 లేదా 5 తేదీల్లో నోటిఫికేషన్‌ను జారీ చేసి.. సెప్టెంబర్ 17 లేదా 24న పరీక్షను నిర్వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది.
తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 3 సార్లు టెట్ పరీక్షను నిర్వహించారు. మొదటి సారి 2016 మే 22న నిర్వహించగా.. 2017 జులై 23న తిరిగి 2022 జూన్ 12న టెట్ పరీక్షను నిర్వహించారు. టెట్ పరీక్షను నిర్వహించిన అనంతరం ఉపాధ్యాయుల నియామకం కోసం టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) లేదా డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ(డీఎస్సీ) ద్వారా ఉపాధ్యాయుల నియామకాలను చేపట్టే అవకాశం ఉంటుందని తెలుస్తోంది. అయితే టెట్ పరీక్ష నిర్వహించిన అనంతరం ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ నెలాఖరులో వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్న నేపథ్యంలో అక్టోబర్ నెలాఖరులోపుగా టీఆర్‌టీ లేదా డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

## అస్వస్థతకు మిషన్ భగీరథ నీరే కారణమా?

### ఆ మూడు గ్రామాల్లోనే ఎందుకు తేడా?

**దుబ్బాక, జులై 28, ప్రభాతవార్త:** దుబ్బాక మండల పరిధిలోని బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్లేన్‌గడ్డ, పూరపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డుకు చెందిన సుమారుగా 80 మందికి పైగా ప్రజలు తీవ్ర వాంతులు, విరోచనాలతో అస్వస్థకు గురై దుబ్బాక పట్టణంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రెండు ప్రైవేట్ ఆసుపత్రిలో గురువారం చేరికైనారు. బాధితుల్లో సీరియస్‌గా ఉన్న 8 మందిని సిద్దిపేటలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఇద్దరు అస్వస్థతో శుక్రవారం మృతి చెందడం జరిగింది. మిగిత వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మేరుగైన వైద్య అందిస్తున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బాధితుల రక్త, మూత్ర నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపడం జరిగిందని మరో రెండు రోజుల్లో ఫలితాలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. కొంత మంది మిషన్‌భగిరథ నీటిని త్రాగడం, మరికొంత మంది చెపలు తినడం, కళ్ళు సేవించడం వల్ల అస్వస్థకు గురైనట్లు బాధిలు చెబుతున్నారు. అయితే అస్వస్థకు గురైన బాధితోల్లో అత్యధికులు కళ్ళు సేవించిన వారే కావడం గమనార్హం. ఈ అస్వస్థకు ఒక వేల మిషన్ భగీరథ నీరే కారణం అనుకుంటే ఈ గ్రామాలతో పాటుగా అన్ని గ్రామాల్లోకి నిత్యం భగీరథ నీరు వెల్లడం జరుగుతుందని అన్ని గ్రామల్లో కాకుండా కేవలం బల్వంతాపూర్, పద్మశాలిగడ్డ, నర్లేన్‌గడ్డ, పూరపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులోనే ఎందుకు ఇంత మంది అస్వస్థకు గురైనారు అనే అనుమానాలు కొంత మందిలో వెల్లు వెత్తున్నాయి. ఏదిఏమైనా ఈ మూడు గ్రామాల్లో జరిగిన ఇంతటి అస్వస్థకు గురికావడం పట్ల ఎవరు బాధ్యత వహిస్తారో చూడాలి.

## తెలంగాణ బిల్లుకు జైపాల్ కీలకపాత్ర: మల్లు రవి

### జైపాల్‌కు, బ్రహ్మానందరెడ్డికి కాంగ్రెస్ నేతల నివాళులు



**హైదరాబాద్, జులై 28 ప్రభాతవార్త :** తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టడంలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి జయంతి, మాజీ కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి వర్థంతి ఘనంగా నిర్వహించి నివాళ్ళు అర్పించారు. జైపాల్ రెడ్డి తెలంగాణకు తలమానికం వంటి వాడని ఆయన అన్నారు. జైపాల్ రెడ్డి వర్థంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపకుంటున్నారని ఆయన అన్నారు. టిపిసిసి కోశాధికారి సుదర్శన్‌రెడ్డి, నాయకులు కుమార్ రావు, సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఆదివాసీ కాంగ్రెస్ మీటింగ్ వాయిదా**

ఆదివాసి కాంగ్రెస్ మీటింగ్ శనివవారం జరుగాల్సి నది వాయిదా వేసినట్లు ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్రకమిటి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యానాయక్ తెలిపారు. మణిపూర్ ఆదివాసిలపై జరుగుతున్న మారణహోమం నిరసిస్తూ ఈ సమావేశం జరపాలని నిర్ణయించారు. మణిపూర్ ఆదివాసిలకు మద్దతుగా గాంధీ భవన్‌లో నిర్వహించే మీటింగ్ వర్షలకారణంగా వాయిదా వేశామని తెలిపారు. తిరిగి ఎప్పుడు సమావేశం వుంటదో తేది ప్రకటిస్తామని బెల్లయ్యానాయక్ తెలిపారు.

## మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండండి

### యూసుఫ్‌గూడ బస్తీల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటన


కృష్ణానగర్‌లో ముంపునకు గురైన ప్రాంతంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జులై 28, ప్రభాతవార్త:** ఎడతెరపి లేకుండా 10రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని పలు బస్తీల కాలనీలు వర్షపు నీరు నిలవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విష యం తెలుసుకున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో పర్యటించారు. ఎక్కడ చూసిన డ్రైనేజి పొంగిపొర్లడంతో మురుగు నీరంతా ఇళ్లల్లోకి చేరడంతో స్థానికంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా మంత్రి రహదారుల వెంబడి మోకాళ్ల లోతు నీళ్లల్లో సైతం నడుచుకుంటూ వెళ్లిన బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సారి వర్షాలు పడినపుడు వరద నీరుతో పాటు డ్రైనేజి పొంగిపొర్లి ఇళ్లల్లో చేరుతున్నాయని దీని వలన దుర్వాసనతోపాటు విషజ్వరాలు సోకే ప్రమాదం ఉందని ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే ఫోన్‌లో సంబంధిత ఉన్నత అధికారులతో మాట్లాడి డ్రైనేజి సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అదేవిధంగా మరో రెండురోజుల వరకు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గం పరిధిలో అధికంగా డ్రైనేజి సమస్యతో పాటు రైన్ వాటర్ సరిపడే పైప్‌లైన్‌లు ఏర్పాటుచేయక పోవడం ప్రధాన సమస్యగా ఉందని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారులు ఎప్పటికపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హైదారాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధ్యక్షులు డాక్టర్ గౌతమ్‌రావు, నియోజకవర్గం కన్వీనర్ కుంబాల గంగరాజు, యూసుఫ్‌గూడ డివిజన్ బిజేపి అధ్యక్షులు చంద్ర మోహన్, వెంగళరావునగర్ అధ్యక్షులు నందికాశీ విజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, అట్లూరి రామకృష్ణ, కిలారీ మనోహార్, లంకల దీపక్‌రెడ్డి, బిజేపి సీనియర్ నాయకురాలు జూటూరు కీర్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అప్రజాస్వామికంగా విద్యాశాఖ నోటీసులు

### సమస్యలు పరిష్కరించకుండా బయటి వ్యక్తులు రావొద్దనడం సరికాదు: విద్యార్థి సంఘాలు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు, మోడల్ స్కూల్స్, కేజీబీవీల్లోకి డిఇఓ అనుమతి లేకుండా లోపలికి రావడానికి పర్మిషన్ లేదని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన జారీ చేసిన ఆదేశాలను వెంటనే ఉపసంహారించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభం అయి నెలన్నర కావస్తున్నా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫామ్ ఇవ్వలేదని.. ఆశ్రమ పాఠశాలల్లో, కేజీ బీవీలు పాఠ్యపుస్తకాలు రాలేదని ఇలాంటి సమస్యలు తెలుసుకొని పోరాడే వారిని పాఠశాలలకు రావొద్దని ఆంక్షలు విధించడం సమంజసం కాదని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. వెంటనే ఆదేశాలను ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లోకి మీడియాతోపాటు విద్యార్థి సంఘాలను రానివ్వద్దని అంటూ పాఠశాల విద్య డైరక్టర్ ఆదేశాలు జారీ చేయడం చూస్తే అధికారులకు విద్యార్థి సంఘాలను, మీడియాను చూస్తే ఎంత భయం వేస్తుందో అర్థం అవుతుందని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేసింది ఏమీలేదు.. కాబట్టి విద్యార్థి సంఘాలు, మీడియాను పాఠశాలల్లోకి అను మతించకుండా ఆంక్షలు విధిస్తు న్నారని వారు మండిపడ్డారు. వెంటనే ఆదేశాలను ఉపసంహారించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఆదేశాలను ఉపసంహారించుకోకపోతే.. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాల్సి వస్తుందని విద్యార్థి సంఘాలు హెచ్చరించాయి.


సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య తదితరుల

## ఎస్సీ వర్గీకరణపై కేంద్రమంత్రి వ్యాఖ్యల్ని స్వాగతిస్తున్నాం

### మాల ప్రజాసంఘాల జెఎసి చైర్మన్ చెన్నయ్య

**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** రాజ్యసభలో ఎస్సీ వర్గీకరణపై కేంద్రమంత్రి నారాయణస్వామి చేసిన వ్యాఖ్యల్ని తాము స్వాగతిస్తున్నామని మాల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య అన్నారు. ఈమేరకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని మాలమహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ వర్గీకరణపై హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి నారాయణస్వామి రాజ్యసభలో బిజెపి ఎంపి జీవిఎల్ నర్సింహ్మారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణపై అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన కమిషన్ రాజ్యాంగంలోని 341ని సవరించాలని సిఫారసు చేసిందని గుర్తుచేశారు. ఏడు రాష్ట్రాలు మాత్రమే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని 14రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయని చెప్పడాన్ని మాల ప్రజాసంఘాల జేఏసీ స్వాగతిస్తుందన్నారు. ఇప్పటికైనా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎస్సీ,వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని గౌరవించాలని..కాదని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తే కిషన్‌రెడ్డి ఎక్కడ పోటీ చేస్తే అక్కడ 200 మందితో నామినేషన్లు వేసి ఓడిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ మన్నె శ్రీధర్‌రావు, కన్వీనర్లు బైండ్ల శ్రీనివాస్, బంగి ఆనంద్, కమల్, రాకేష్ ఎల్లస్వామి, గోకుల కళ్యాణ్, బూరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ తదితరులు

## రాజ్యాంగ సవరణచేసి వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలి

### ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం రాజ్యాంగ సవరణ చేసి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ప్రధాన పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంద కృష్ణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత కోసం పార్లమెంట్‌లో వెంటనే బిల్లు పెట్టాలని లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో ఆయా పార్టీలకు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. త్రిబుల్ తాలాక్, 371 ఆర్టికల్ రాజ్యాంగాన్ని సవరణ చేయడం ద్వారా రద్దయ్యాయని ..ఆర్థిక రిజర్వేషన్లు రాజ్యాంగాన్ని సవరణ చేయడం ద్వారానే అమలులోకి వచ్చాయని గుర్తుచేశారు. నిన్న లేనివి...ఇవాళ అమలు తీసుకొచ్చేందుకే రాజ్యాంగ సవరణ ముఖ్యఉద్దేశం అన్నారు. ఆగస్టు రెండోవారంలో నిర్వహించే ఈ సభకు సంబంధించిన తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఉత్తరాదిలో దళితుల పక్షాన పోరాటం చేస్తున్న ఆజాద్ చంద్రశేఖర్ అంటే చాలా గౌరవం ఉందని.. కానీ కెసిఆర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. దళితులు కేవలం కాన్షీరాంను మాత్రమే బహుజనవాదిగా చూస్తారని ...కెసిఆర్ మాత్రం కాదని బహుజన ద్రోహి అని విమర్శించారు.

## గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయ దర్శనానికి టిఎస్ఆర్టీసి కొత్త ప్యాకేజీ

**హైదరాబాద్ జులై 28, ప్రభాతవార్త :** కర్ణాటక ప్రముఖ పుణ్యక్షేత్రమైన గానుగాపూర్ దత్తాత్రేయ ఆలయాన్ని దర్శించుకోవాలని ఎదురుచూస్తున్న వారికి టిఎస్ఆర్టీసి గుడ్‌న్యూస్ తెలిపింది. హైదరాబాద్ నుంచి గానుగాపూర్ చేరు కొనేందుకు బస్సులను ఏర్పాటు చేసింది. గానుగాపూర్‌తోపాటు మహా రాష్ట్రంలోని పండరీపురం, తుల్జాపూర్ వంటి ప్రసిద్ధ ఆలయాలను సందర్శించే అవకాశం ఈ ప్యాకేజీతో కల్పించబడుతుంది. ఈ నెల జులై 31 నుంచి ప్రారంభమై ఆగస్టు 2న ముగుస్తుంది. జులై 31న హైదరాబాద్ ఎంజిబిఎస్‌లో సాయంత్రం ఆరు గంటలకు బస్సు ప్రారంభం అవుతుంది. ఆగస్టు ఒకటిన దత్తాత్రేయస్వామి ఆలయం చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు పండరిపురం బయల్దేరి సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు. అక్కడ పాండురంగస్వామి దర్శించుకుంటారు. తుల్జాపూర్ భవానీఅమ్మవారిని దర్శించుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్ తిరుగు ప్రయాణం అవుతారు. మూడోరోజు ఆగస్టు 2 ఉదయం 8:30 కు ఎంజిబిఎస్ చేరుకుం టారు. మూడురోజులపాటుసాగే ఈ యాత్రలో 2,560 రూపాయలు చార్జిగా నిర్ణయించారు. దర్శనం, భోజనం, వసతి సదుపాయాలు భక్తుల బాధ్యతే అని అధికారులు తెలిపారు.


ప్రసంగిస్తున్న జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాగాల నాగేశ్వరరావు

## మణిపూర్ ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించాలి

### జాతీయ ఎస్సీ హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 28, ప్రభాతవార్త:** మణిపూర్‌లో జరిగిన ఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చే విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, ఈ ఘటనపై యావత్ భారతదేశం ఖండించాల్సిన అవసరం ఉందని జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాగాల నాగేశ్వరరావు అన్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్‌లు కావవాలని మెయితి కులస్తులు తమను ఎస్టీజాబితాలో చేర్చాలని ఉద్యమంచేసిన పాపానికి మెయితీ, కుకీల మధ్య ఘర్షణలకు దారితీయడం అమానుషమని అన్నారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జాతీయ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.
ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడఉ డి.సుదర్శన్‌బాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కె.చెన్నకేశవులు ప్రసంగించారు. సంపన్నవర్గమైన మెయితీలకు, గిరిజన తెగలకు సంబంధించిన రిజర్వేషన్‌లను అన్వయింప చేయడాన్ని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహ రించుకోవాలని, మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు హత్యాకాండలో పాల్గొన్న దోషులందరిని వెంటనే బేషరతుగా ఉరితీయాలని డిమాండ్ చేశారు. రెండు నెలలుగా ఈ ప్రాంతంలో విధ్వంసకర సంఘటనలు జరుగుతున్నా కూడా రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని, వెంటనే వీరిని సస్పెండ్ చేయాలని, ఈ సంఘటనలపై పరోక్షంగా మౌనం వహిస్తూ ప్రోత్స హిస్తున్న మణిపూర్ సీఎం ఎన్.బైరేన్‌సింగ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.


నిందితుడు నామాల నరేందర్, అతని గన్‌మన్ మధుసూదన్‌రెడ్డి

## ఉప్పల్‌లో నకిలీ జడ్జి అరెస్ట్

### పిస్టల్, కారు స్వాధీనం

**హైదరాబాద్ (ఉప్పల్), జులై 28, ప్రభాతవార్త:** జడ్జి పేరుతో చలామణి అవుతూ ప్రజలను మోసం చేస్తున్న పాత నేరస్థుడిని ఉప్పల్ పోలీసులు శుక్రవారం అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మల్కాజిగిరి డిసిపి జానకిదరావత్, ఎస్ఒటి డిసిపి ఆర్.గిరిధర్, ఎసిపి నరేష్‌రెడ్డి, ఎస్ఒటి ఎసిపి ఎన్.వాసు, ఉప్పల్ సిఐ గోవిం దరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్ జిల్లా వేములవాడ, భగవంత రావునగర్‌కు చెందిన నామాల నరేందర్ (31) గ్రాడ్యుయేషన్ వరకు చదువుకుని జులాయిగా తిరుగుతూ రామంతాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారి గతంలో పలు దొంగతనాలు చేశాడు. హైదరా బాద్, కరీంనగర్, సైబరాబాద్ పరిధిలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని తెలిపారు. ఇదే క్రమంలో ఖమ్మంలో అసిస్టెంట్ జడ్జిగా నకిలీ ఐడిలు సృష్టించి ప్రజలను మోసంచేసి జైలుకు వెళ్లి వచ్చినట్లు తెలిపారు. నిందితుడిపై పిడి యాక్ట్ ఉందని తెలిపారు. కాగా కొద్దిరోజుల క్రితం అమీర్‌పేటలో సంతోష్ అనే వెబ్‌డిజైనర్‌ను కలిసి నకిలీ ప్రొఫైల్ తయారుచేసినట్లు తెలిపారు. రాష్ట్ర హై కోర్టులో అడిషనల్ సివిల్‌జడ్జిగా ప్రొఫైల్ రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నాడని తెలిపారు. వనస్థలిపురానికి చెందిన గార్లపల్లి సోమిరెడ్డికి చెందిన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం, ఖానాపూర్‌లోని భూమికి సంబం ధించిన వివాదం పరిష్కరిస్తానని చెప్పి రూ.పది లక్షలు తీసుకున్నట్లు తెలి పారు. రోజులు గడిచినా పని చేయకపోవడంతో సోమిరెడ్డి రామంతాపూర్‌లోని అతని ఇంటికి వెళ్లి ప్రశ్నించగా పిస్టల్‌లో బెదిరించినట్లు తెలిపారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ జడ్జి నామాల నరేందర్‌తోపాటు, అతనికి గన్‌మన్‌గా వ్యవహించిన మాజీ సైనికుడు చిక్కం మధుసూదన్‌రెడ్డి (41)ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి నుంచి .32 పిస్టల్‌తోపాటు, ఐదు రౌండ్ల రెండు మ్యాగజైన్లు, కారు, నకిలీ ఐడికార్డులు, రూ.7500 నగదు, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీ సులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గురుకుల టిజిటి పరీక్షా కేంద్రాల్లో గందరగోళం

### 3 పేపర్లకు 3 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త:** ఆగస్టులో జరగబోయే గురుకుల పరీక్షల నిర్వహణలో గందరగోళం నెలకొంది. గురుకుల ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్(టీజీటీ) పరీక్షా కేంద్రాలను గందరగోళంగా ఏర్పాటు చేశారు. టీజీటీకి సంబంధించి 3 పరీక్షలను నిర్వహిస్తుండగా.. వాటిలో ఒక్కో పరీక్షకు ఒక్కో జిల్లాలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 3 పరీక్షలకు పరీక్షా కేంద్రాలను 3 జిల్లాల్లో ఏర్పాటు చేశారు. దాంతో పరీక్షకు హాజరయ్యే నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనున్నారు. ఆగస్టు 1 నుంచి ప్రారంభం కానున్న టీజీటీ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు గురువారం రాత్రి నుంచే డౌన్‌లోడ్‌కు అవకాశం కల్పించారు. దీంతో అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత పరీక్ష కేంద్రాలను చూసుకొని ఆందోళనకు గురయ్యారు. కొందరు అభ్యర్థులకు 3 పరీక్షలకు గానూ.. 3 జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను వేశారు. పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఒక అభ్యర్థికి ఒక పేపర్‌కు కరీంనగర్‌లో పరీక్షా కేంద్రాన్ని వేశారు.. అదే అభ్యర్థికి మరో పేపర్‌కు పెద్దపల్లిలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా.. మిగిలిన పరీక్షకు హైదరాబాద్‌లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇలా మూడు పేపర్లకు మూడు జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## స్థానిక సంస్థల పదవులకు ఎన్నికల నిర్వహణలో జాప్యంపై హైకోర్టు అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 28:** తెలంగాణలోని స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న స్థానాలకు ఎన్నికల నిర్వహణకు శుక్రవారంనాడు హైకోర్టులో విచారణ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 220 సర్పంచ్, 94 ఎంపీటీసీ, 4 జెడ్పీటీసీ, 5364 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉందని పిటీషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న హైకోర్టు... స్థానిక సంస్థల్లో ఖాళీగా ఉన్న పదవులకు ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రభుత్వం అంగీకరిస్తే ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం హైకోర్టుకు తెలిపింది.

**కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ**

మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎన్నిక వివాదంపై హైకోర్టులో విచారణ జరిగింది. కొప్పుల ఈశ్వర్ తరఫున వాదించిన న్యాయవాది... ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ పిటీషన్ కొట్టివేయాలని పేర్కొన్నారు. వివాదానికి సంబంధించి తన అభ్యంతరాలను మరోసారి పరిశీలించాలని పిటీషనర్ లక్ష్మణ్ కోరారు. ఇద్దరి మధ్యంతర పిటీషన్లపై వాదనలు విన్న ధర్మాసనం...విచారణను ఆగస్టు 2వ తేదీకి వాయిదా వేసింది.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వాహనాల దొంగలు


టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వాహనాల దొంగలు.

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ఇంట్లో పెద్దవారి అజమాయిషీ లేక పోవడంతో ఇద్దరు మైనర్లతో పాటు మరో ఇద్దరు యువకులు కలిసి ఒక ముఠాగా ఏర్పడి చెడు అలవాట్లకు లోనై జల్సాగా జీవించేందుకు ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఈ క్రమం లో కొన్ని నెలల వ్యవధిలోనే ఏడు ప్రాంతాలలో ఏడు ద్విచక్ర వా హనాలను దొంగిలించారు. ఈ ముఠాపై నిఘా వుంచిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏడు ద్విచక్ర వాహనాలను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శుక్రవారం మీడియాకు వెల్లడించారు.
పాతబస్తీలోని హుస్సేని ఆలంకు చెందిన షేక్ ముస్తఫా (21), సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అఫ్సర్ అలియాస్ అఫ్సర్ (28)లతో పాటు వీరుండే ప్రాంతాలకు చెందిన మరో ఇద్దరు మైనర్ బాలురు కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇదే సమయంలో చెడు వ్యసనాలకు లో నయ్యారు. వీటిని అధిగమించేందుకు ద్విచక్ర వాహనాలను దొంగిలించసాగారు. ఇలా దొంగిలించిన వాహనాలను ఇతర ప్రాంతాలలో అమ్ముతూ వచ్చిన సొమ్ముతో జలా స్గా జీవించసాగారు. కాగా ఈ ముఠా కదలికలపై పక్కా సమాచారం అందుకున్న దక్షిణ, తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నేతృత్వంలోని పోలీ సు బృందం గురువారం రాత్రి వీరి స్థావరంపై దాడిచేసింది. ఈ సందర్భంగా ఏడు ద్విచక్ర వాహనాలు లభ్యమయ్యాయి.
ఈ వాహనాలను హుస్సేని ఆలం, బండ్లగూడ, ఖైరతా బాద్, ఐ.ఎస్ సదన్, ఫలక్ నుమా, కాలాపత్తర్ పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఈ దొంగలు దొంగిలించారు. పట్టుబడ్డ నిందితుల్లో మైనర్లయిన ఇద్దరిని జువనైల్ హోంకు తరలించగా, మిగతా ఇద్దరిని హుస్సేని ఆలం పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ ద్విచక్ర వాహనాలను ఆయా ప్రాంతాల పోలీసులకు అప్పగించారు.

# మొహర్రం త్యాగాలకు ప్రతీక: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 28:** ముస్లిం సోదరులు జరుపుకునే మొహర్రం త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తెలిపారు. నాటి కాలంలో ఇమామ్ హసన్. ఇమామ్ హుస్సేన్ సహా పలువురి త్యాగాలను స్మరించుకుంటూ మొహర్రం సాగుతుందన్నారు. త్యాగాలకు గుర్తుగా రాష్ట్ర వ్యాప్తంగా హిందూ,ముస్లిం సోదరులు తరతరాలుగా మొహర్రంను నిర్వహిస్తున్నారని సిఎం తెలిపారు. పీర్ల పండుగ పేరుతో తెలంగాణలో హిందూ,ముస్లింల సాంస్కృతిక ఐక్యతకు చిహ్నంగా మొహర్రం నిలిచిందన్నారు. హిందువులు హసన్,హుస్సేన్‌లను ఆశన్న,ఊశన్నలనే పేర్లతో పీరీలను ఎత్తుకొని పాటలు పాడుకుంటూ,నాటి వారి త్యాగాలను పేరుపేరునా కీర్తిస్తూ,త్యాగానికి చిహ్నంగా నిప్పుల గుండాలపై నడుస్తారని సిఎం తెలిపారు. గంగా జమున తెహాజీబ్‌కు ప్రతీకగా నిలిచి,దేశానికే ఆదర్శంగా లౌకికవాద స్ఫూర్తిని మొహర్రం నింపుతుందన్నారు.

# జీవవైవిధ్యానికి ప్రధాన ఆధారమైన పులలను సంరక్షించుకోవాలి

## ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** జీవ వైవిధ్యానికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్న పులులను సంరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మన పర్యావరణ వ్యవస్థలలో పులులను పోషించే కీలక పాత్రను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.పెద్దపుల్లి అంటే వక్తి, అందం చిహాలు మాత్రమే అన్నారు. అవి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడానికి కీస్టోన్ జాతులు అని అందరం గ్రహించాలన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా ఒక పులిమీద అడవీ,పర్యావరణం, ప్రకృతి, జంతుజాలం, గడ్డిభూములు, జీవవైవిధ్యం వంటివి ఆధారపడి ఉన్నందున పులుల మనుగడ అనేది మానవాళి మనుగడకు కూడా ప్రధానమన్న విషయాన్ని ప్రజలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. పెద్ద పులులను సంరక్షణపై ప్రజలల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతియేటా జూలై 29న ప్రపంచ పులల దినోత్సవాన్ని నిర్వహించుకుంటన్నామని పేర్కొన్నారు. పులుల ఆవాసాల సంరక్షణ, విస్తరణకు ప్రజల మద్దతు అవసరమని, పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.

పెద్దపులుల సంరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, అమ్రాబాద్ టైగర్ రిజర్వు, కవ్వాల్ టైగర్ రిజర్వులను చాలా బాగా నిర్వహించడం వల్ల పులలు సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. రాష్ట్రంలో చేపడుతున్న అటవీ, వన్యప్రాణుల సంరక్షణ చర్యలతో పాటు వీటి సంఖ్య గణనీయంగా పెరుగుతుందన్నారు. మేనేజ్‌మెంట్ ఎఫెక్టీవ్‌నెస్ ఎవల్యూయేషన్ నివేదికలో టైగర్ రిజర్వు నిర్వహణలో రాష్ట్రానికిచెందిన అమ్రాబాద్ 78.7 శాతం స్కోర్‌తో వెరీగుడ్ కేటగిరిలో, కవ్వాల్ 74.2శాతం స్కోర్‌తో గుడ్‌కేటగిరలో నిలిచిందన్నారు. అటవీ ఆవాసాల పునరుద్దరణలో భాగంగా కోర్ ఏరియాలో ఉన్న గ్రామాల తరలింపు ప్రక్రియను వేగవంతంచేశామని మంత్రి తెలిపారు. కవ్వాల్ కోర్ ఏరియాలో ఉన్న రాంపూర్, మైసంపేట గ్రామాలకుచెందిన 142 కుటుబాలకు పునరావాస ప్యాకేజీని కల్పించి రిలోకేట్ చేసినట్లు తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న జిఒలు అమలుచేస్తే 90 లక్షల మంది కార్మికులకు లబ్ధి

## సిఎం వద్దకు సమస్యలను తీసుకెళ్తా: పులిమామిడి నారాయణ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ రంగాల్లో కార్మికుల కనీస వేతనాలకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న జీవోల అంశాన్ని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని తెలంగాణ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ పులిమామిడి నారాయణ తెలిపారు. శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో తెలంగాణ కనీస వేతనాల సలహామండలి మొదటి సమావేశం పి.నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండలి సభ్యులు శివశంకర్, శంకర్‌రెడ్డి, మంచ నర్సింహా, మల్లికార్జున్, నిరంజన్‌రావు, దుర్గాప్రసాద్, చేతన్, బోర్డు కార్యదర్శి, డిప్యూటీ కమిషనర్ శ్యామ్‌సుందర్ జాజు, సీనియర్ సూపరింటెండెంట్ పీసీ.రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ మీడియాప్రతినిధుల సమావేశంలో సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న జీవోలు అమలు చేయడం ద్వారా 90లక్షల మంది సంఘటిత, అసంఘటిత రంగానికి చెందదిన కార్మికులకు మేలు జరుగుతుందని, ఇదే విషయాన్ని సిఎం వద్ద ప్రస్తావిస్తానన్నారు. అనేక రంగాల్లో ఉన్న కార్మికుల వేతనాలు పెంచిన మహానాయకుడు, కార్మికుల పక్షపాతి సిఎం కెసిఆర్‌కు ఆయా రంగాలకు చెందిన వారంతా రుణపడి ఉంటారన్నారు. పరిశ్రమలకు నిరంతరం విద్యుత్తు అందించడంతో కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. కార్మికులకు సేవ చేసే అవకాశం కల్పించిన సిఎం కెసిఆర్‌కు, ఇందుకు కృషి చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సి.మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.



ప్రసంగిస్తున్న తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్

# దాశరథి-సినారెల స్ఫూర్తి నేటి కవులు అందిపుచ్చుకోవాలి

## తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జులై 28, ప్రభాతవార్త:** దాశరథి కృష్ణమాచార్య తన రచనల ద్వారా నిరంకుశ పాలన పట్ల చూపిన ధిక్కార స్వరం, సినారె తన కవితల్లోన్ల చూపిన మానవీయత నేటి కవులు స్ఫూర్తిగా అందిపుచ్చుకోవాలని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్ జూలూరి గౌరీశంకర్ అన్నారు. శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో కార్యక్రమంలో భాగంగా సుప్రసిద్ధ సాహితీ వేత్త, స్వాతంత్ర్య సమరయోధులు దాశరథి కృష్ణమాచార్య, డాక్టర్ సి.నారాయణరెడ్డి యాదిలో కార్యక్రమం శుక్రవారం శ్రీ త్యాగరాయ గానసభలోని అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. సినారె, దాశరథి చిత్రపటాలకు నివాళులు అర్పించిన అనంతరం జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ ఆధునిక కాలంలోనూ ఆధిపత్య శక్తులు సమాజాన్ని విభజించే కుట్రలు చేస్తున్నాయని సినారె మనిషి, మానవత అంశంగా కవితలు అల్లారని అన్నారు. మరోవైపు దాశరథి నిరంకుశత్వంపై అగ్నిధార కురిపించారని ప్రశంసల జల్లుకురిపించారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ సినారెకు గానసభతో ఎంతో అనుబంధం ఎక్కువన్నారు.సాహితీకిరణం ఎడిటర్ పొత్తూరి సుబ్బారావు, జీవిఆర్ ఆరాధన సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, హైకోర్టు న్యాయవాది, గాయనీ తోట శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 6 లక్షలుపైగా ఎకరాలు నీట మునక

## ● రూ.610 కోట్ల పంట నష్టం ● లబోదిబో అంటున్న అన్నదాతలు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** తెలంగాణలో గత కొద్ది రోజులుగా కురిసిన ఎడతెరిపిలేని వర్షాలు రైతన్నలను అతలాకుతలం చేశాయి. వరద ముంపులో పంటలు మునిగి ఉన్నాయి. మరికొన్ని చేలల్లో ఇసుక మేటలు వేయడంతో పంటలు ఇసుక, బురదలో కూరుకుపోయాయి. ఈ వర్షాలకు దాదాపు 7.50 లక్షల ఎకరాల్లోని వరి, పత్తి, మిర్చి, సోయాబీన్, కంది, కూరగాయల తోటలు దెబ్బ తిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో 4 లక్షల ఎకరాల్లో పత్తి, 1.50 లక్షల ఎకరాల్లో వరి, 25 వేల ఎకరాల్లో కంది, 15 వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15 వేల ఎకరాల్లో వేరుశనగ, 5 వేల ఎకరాల్లో పెసర, 15 వేల ఎకరాలోలన కూరగాయల తోటలు వరద ముంపునకు గురయ్యాయి. దెబ్బతిన్న వరి పంటలో 72 వేల ఎకరాలు నాట్లు వేసినవి ఉన్నాయి. వరదలకు అధిక శాతం పైరు కొట్టుకుపోగా, మిగిలిన చోట్ల ఇసుక, బురద మేటలు వేశాయి. వరద ముంపునకు గురయిన పంట నష్టం సుమారు 610 కోట్ల రూపాయలు ఉంటుందని లెక్కకడుతున్నారు. ప్రధానంగా ప్రాజెక్టులు, చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలు తదితర చోటన పంట చేలు నీట మునిగాయి. వివిధ జిల్లాల్లో ఇంకా చేలు చెరువుల్లా కనిపించడంతో పంట నష్టం మరింత భారీగా పెరిగే అవకాశం ఉందని అధికవర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోపక్క ప్రధానమంత్రి పంటల బీమా పథకాన్ని తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో పంట నష్టాలకు సంబంధించి పరిహారం వచ్చే అవకాశాలు లేకుండా పోయాయి. ఇటీవలే విత్తిన, మొలక దశలో ఉన్న వివిధ రకాల పంటలు నీటిలో నానుతున్నాయి. మొలక దశలో ఉన్న సమయంలో కుండపోత వర్షాలతో పత్తి పంటలో వరద నీరు నిలిచిపోయింది.

పత్తి, సోయా, మొక్కజొన్న వంటి పైర్లు ప్రస్తుతం చిన్న మొక్కల దశలో ఉండడంతో ఎక్కువ రోజులు నీటిలో మునిగి ఉన్న కారణంగా తేమను తట్టుకోలేక అవి చనిపోతున్నాయి. అంతేకాకుండా అధిక తేమకు తెళ్ల వ్యాపిస్తున్నాయని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. మొక్కజొన్న పంట ప్రస్తుతం మొలకదశ నుండి మోకాళ్ల ఎత్తు దశలో ఉండగా ఈ దశలో ముంపు నీటిని తట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. ప్రస్తుత వాతావరణం కారణంగా సోయా చిక్కుడుకు చార్కోల్ రాట్ రోగం రావడానికి అనుకూలంగా ఉండడంతో రైతుల్లో నఆందోళన వ్యక్తమవుతోంది. చేలల్లో నీరు చేరంతో పత్తి, పెసర, కంది తదితర ఆరుతడి పంటలు మురిగిపోతున్నాయి. కొన్ని చోట్ల వరద నీటి ప్రవాహానికి వరి నాట్లు, నారు కొట్టుకుపోయాయి. పత్తి మొక్కలు నీట మునిగినా వర్షాలు తగ్గాక కోలుకునే అవకాశాలు తక్కువగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా వరి, సోయాబీన్, మొక్కజొన్న, పెసరతో సహా వివిధ పంటలు చేతికి వచ్చే పరిస్థితి లేకుండా పోయిందని పలువురు కన్నీటి పర్యాంతమవుతున్నారు. రాష్ట్రంలో సాగైన అన్ని రకాల పంటలకూ ఒక్కో ఎకరానికి ఇప్పటి వరకూ రైతులు దాదాపు 8 వేల రూపాయల నుండి 10 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుత వానాకాలం సీజనులో ఇటీవల వరకూ 68.80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. ఇందులో 15.65 లక్షల ఎకరాల్లో వరి, 3.60 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 4 లక్షల ఎకరాల్లో కంది, పెసర, 40 లక్షల ఎకరాల్లో పత్తి, 4.70 లక్షల ఎకరాల్లో సోయాబీన్ పంటలు వేశారు. అయితే వర్షాలకు వీటిలో దాదాపు సగం వరకూ పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారిక అంచనాలు చెబుతున్నాయి. రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో 1.30 లక్షల ఎకరాల్లోని పత్తి, సోయాబీన్, కంది పంటలు పనికిరాకుండా పోయాయి. నిర్మల్ జిల్లాలో 48 వేల ఎకరాల్లోని పత్తి, మొక్కజొన్నలకు నష్టం వాటిల్లింది. నిజామాబాద్ జిల్లాలో 70 వేల ఎకరాలు, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో 1.40 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు, పంట భారీగా దెబ్బతిన్నాయి. ప్రధాన పంటలతో పాటు కూరగాయల తోటలు వరద ముంపులో ఇప్పటికీ నిండిఉన్నాయి. కరీంనగర్ జిల్లాలో 75 వేల ఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న, కూరగాయల తోటలు నీటిలో నానుతున్నాయి. పెద్దపల్లి జిల్లాలో 43 వేల ఎకరాల్లో పత్తి దెబ్బతినగా, వరి, మొక్కజొన్న ముంపులోనే మగ్గిపోతున్నాయి. ఆసిఫాబాద్ జిల్లాలో 70 వేల ఎకరాల్లో పత్తి, 10 వేల ఎకరాల్లో కంది, ఇతర పంటలు ఇదే స్థితిలో ఉన్నాయి. సిరిసిల్లా జిల్లాలో 75 వేల ఎకరాల్లో నాట్లు కొట్టుకుపోయాయ. మొక్కజొన్న, కంది, పెసర ఇప్పటికీ నీటిలో నానుతున్నాయి. జగిత్యాల జిల్లాలో 57 వేల ఎకరాలోలన పత్తి, సోయాబీన్, మొక్కజొన్న పంటలకు నష్టం వాటిల్లింది. మంచిర్యాల జిల్లాల్లో 64 వేల ఎకరాల్లోని పంటలు నీట మునిగాయి.

# వరద బాధిత ప్రాంతాల్లో ముమ్మరంగా శానిటేషన్ పనులు

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి



**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తగ్గుముఖం పట్టినందున వరద బాధిత ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల ప్రభావం ఉన్న జిల్లాలో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు, ముందు జాగ్రత్త చర్యలపై సిఎస్ శాంతికుమారి కలెక్టర్‌లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్సు డిజిపి అంజనీకుమార్, నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వి, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీదేవి, జలమండలి ఎండి దానకిసోర్, జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్ రోస్, ఫైర్ సర్వీసుల శాఖ డిజి నాగిరెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ ఇప్పటి వరకు వరద బాధిత ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు, జిల్లా యంత్రాంగం మొత్తం చేసిన సమిష్టి కృషితో ఆస్తినష్టాన్ని తగ్గించగలిగారని అభినందించారు. మరో 24గంటల పాటు ఇదే రకమైన సహాయ కార్యక్రమాలుచేపట్టాలన్నారు.

# రాష్ట్రంలో వైద్య సేవలు మరింత పటిష్టం

## వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైద్య సేవలు మరింత పటిష్టమయ్యాయని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. అత్యవసర సమయాల్లో ఉపయోగించే 108, 102తో పాటు దురదృష్టవశాత్తు చనిపోయిన వారి పార్థీవ దేహాలను ఉచితంగా తరలించే హర్సె వాహనాలు ఎంతో విలువైన సేవలు అందిస్తున్నాయన్నారు. అయితే కొన్ని వాహనాలకు కాలం చెల్లిపోవడంతో తరచుగా మరమ్మత్తులకు గురవుతున్నాయని.. ఈ నేపథ్యంలో పాత వాహనాల స్థానంలో కొత్తవి సమకూర్చకోవడంతోపాటు.. అవసరమున్నట్టు గురించిన కొత్త ప్రాంతాల్లో వాహనాల సేవలు విస్తరించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు 466 నూన వాహనాలు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. అదనంగా వాహనాలు రావడంతో అత్యవసర సేవలు వెంటనే అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వైద్య సేవల నిమిత్తం ఆసుపత్రి నుంచి ఇంటికి.. ఇంటి నుంచి ఆసుపత్రికి గర్భిణులు, బాలింతలను ఉచితంగా చేర్చే 102 వాహానాలను మరింత సౌకర్యవంతంగా రూపొందించి అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఈ వాహనాలు గర్భిణులు, బాలింతలకు ఎంతో ఉపయోగపడనున్నాయని మంత్రి తెలిపారు.

# హైటెక్స్‌లో గ్రీన్ ప్రాపర్టీ షోను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వ సహకారంతో సిఐఐలో భాగమైన ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ఈనెల 30వ తేది వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మొట్టమొదటి సారిగా ప్రత్యేకమైన ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షోన్‌ను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమాన్ని మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. రాష్ట్రంలో హరితహారం కార్యక్రమ ఫలితంగా పచ్చదనం 24 నుంచి 33శాతానికి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీతో పాటు సిఐఐ తెలంగణ చైర్మన్,ఐజిబిసి, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, కో చైర్మన్ శ్రీనివాసమూర్తి, ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ కెఎస్ వెంకటగిరి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్ ఆనంద్, రియల్ ఎస్టేట్ పరిశ్రమ నాయకుల, ఆర్కిటెక్, ఇంటీరియల్ డిజైనర్లు, గ్రీన్ ఉత్పత్తితయారీదారులు పాల్గొన్నారు. ఐజిబిసి గ్రీన్ ప్రాపర్టీ షో మొదటి ఎడిషన్ సాంప్రదాయ భవనాల కంటే ఐజిబిసి సర్టిఫైడ్, ప్రీ సర్టిఫైడ్ గ్రీన్ ప్రాజెక్టులు, టెక్నాలజీలు, సేవలను ఎంచుకోవడం ద్వారా హరిత భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టడానికి భావి కొనుగోలు దారులకు అవగాహన కల్పించడం, ప్రోత్సాహించడం లక్ష్యంగా పెట్టుకున్న భారతదేశపు మొట్టమొదటి కార్యక్రమం అన్నారు.

తెలంగాణ ప్రభుత్వం పర్యావరణం పట్ల తన నిబద్దతను ధృవీకరిస్తూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం రాష్ట్రంగా నిలిచింది. ఈ ఎక్స్‌పో, గ్రీన్ రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాపర్టీస్, బిల్డింగ్, ప్రొడక్ట, సర్వీసులను ప్రదర్శిస్తుంది. 4200 చదరపు మీటర్ల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న ఎక్స్‌పో స్థంలో 75 కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు పాల్గొన్నారు. మొదటి సారిగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో యువత సృజనాత్మకత, పర్యావరణ స్పృహ, స్థిరత్వాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పేయింటింగ్ పోటీలలో 10 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న యువ కళాకారులు పాల్గొనవచ్చు నన్నారు.

శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రీన్ ప్రాపర్టీ షో ద్వారా ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ వద్ద గ్రీన్ సర్టిఫైడ్, ప్రీ సర్టిఫైడ్ ప్రాజెక్టులతో పాటు పర్యావరణ అనుకూల ఉత్పత్తులను తీసుకురావటం జరిగింద న్నారు. దెవలపర్లు భారతదేశంలోని పర్యావరణ స్పృహ కలిగిన ప్రాపర్టీ కొనుగోలు దారులతో కనెక్ట్ అవ్వడం ఇది సులభతరం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం దూరదృష్టితో కూడిన నాయకత్వంలో అన్ని ప్రభుత్వ భవనాల కోసం పర్యావరణ అనుకూల పద్దతులను అవలంబించడంతో పాటు హరిత భవనాలు, ఆ తరహ నిర్మిత వాతావరణాన్ని ప్రోత్సహించడానికి తగిన విధానపరమైన జోక్యాలను అనుసరించడం ద్వారా హరిత ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిందన్నారు.

కో చైర్మన్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సంభావ్య గృహ కొనుగోలుదారులను వాతావరణ మార్పుల అంశాలను దృష్టిలో ఉంచుకుని తమ ఇళ్లను ఎంచుకోవడం గతంలో కంటే ఈ రోజు చాలా ముఖ్యమైందన్నారు. హరిత, స్థిరమైన జీవన భావన ప్రపంచ వ్యాప్తంగా గణనీయమైన దృష్టిని ఆకర్షించిందన్నారు. భారతదేశం అందుకు




మినహాయింపు ఏమీ కాదన్నారు.

ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ వెంకటగిరి మాట్లాడుతూ ఈ రోజు, తాము భారతదేశపు మొట్టమొదటి, ప్రత్యేకమైన గ్రీన్ ప్రాపర్టీ షో 2023ని హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ప్రాపర్టీ కొనుగోలుదారుల గ్రీన్ సర్టిఫైడ్ ప్రాజెక్టును ఎంచుకోవడానికి, కోనుగోలు చేయడానికి ఒక వినూత్న అవకాశంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల్లో చైతన్యం విపరీతంగా పెరగ నుంది. గ్రీన్ ప్రాపర్టీ షో స్థిరమైన అభ్యాసాలను హైకోర్టుచేస్తుందన్నారు.

# వివిధ ప్రాంతాల్లో 17 మంది మృతి

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భారీ వర్షాలు పెను విషాదాన్ని మిగిల్చాయి. ఈ వర్షాలతో ఎంతో మంది నిరాశ్రయులవ్వగా మరెంతో మంది పునరావాస కేంద్రాల నుంచి ఇంటికెళ్లలేని పరిస్థితి. పలు గ్రామాలు, కాలనీలు, ఏజెన్సీ ప్రాంతాలు జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడు తున్నాయి. కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ, జగిత్యాల, బోయినపల్లి తదితర ప్రాంతాల్లోని 52 గ్రామాలు వరద ముంపులో కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాలు,వరదలతో ఉమ్మడి వరంగల్,ఖమ్మం జిల్లాల్లో మొత్తం 17 మంది మృతి చెందారని, మరో 9 మంది గల్లంతు అయ్యారని సమాచారం. కనిపించకుండా పోయిన వారికోసం ఎన్డీఆర్ఎఫ్ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. వీరి కోసం కొన్ని గంటలుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. వివిధ ప్రాజెక్టులు, కాల్వలు, చెరువులు వంటి నీటి వనరులకు గండ్లు పడడంతో ఇళ్లలోకి సైతం వరద నీరు చేరి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డాబాలు, చెట్లపై తలదాచుకుంటున్నారు. వరదలకు సర్వస్వం కోల్పోయి కట్టుబట్టలతో తిండి, తిప్పలు లేకుండా బాధితులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. పలువురు వరద నీటిలో గల్లంతు కాగా అక్కడక్కడా మృత దేహాలు లభ్యమవుతున్నాయి. పశువులు సైతం వరద నీరిలో కొట్టుకుపోయాయి. రాష్ట్రంలోని ములుగు జిల్లా ఏటూరు నాగారం, కొండయి జల దిగ్బంధంలో ఉంది. కొండయి గ్రామాన్ని జంపన్న వాగు ప్రవాహం ముంచెత్తడంతో వరదల్లో పలువురు చిక్కుకున్నారు. ప్రాణాలు కాపాడుకునేందుకు భవనాలు, ఇళ్లపైకి ఎక్కి బాధితులు తమను ఆదుకునేవారి కోసం ఎదురు చూస్తున్నారు. రాత్రంతా భవనాలు, ఇళ్లు, చెట్ల మీదే జాగారం చేశారు. జంపన్న వాగు వారద ఉధృతికి 8 మంది గల్లంతయ్యారు. వారి మృతదేహాలు లభ్యమయ్యాయి. గ్రామానికి వెళ్లే మార్గాలన్నీ మూసుకుపోవడంతో అధికారులు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కనీసం బోట్లులో కూడా వెళ్లలేక రాత్రి నుండి ఎన్డీఆర్ఎఫ్ బృందాలు శ్రమిస్తున్నాయి. హన్మకొండలో ముగ్గురు,ఉమ్మడి ఖమ్మంలో ముగ్గురు, మహబూబాబాద్ జిల్లాలో ఒకరు,భూపాలపల్లిలో ఒకరు చనిపోయారని సమాచారం. భద్రాచలం ప్రాంతంలో వరదల్లో మరికొందరు చిక్కుకున్నారు. హెలికాప్టర్ల ద్వారా రెస్క్యూ టీమ్ బాధితులకు ఆహారం, మంచినీరును పంపిణీ చేస్తున్నారు. వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట్‌లో మృతదేహం లభ్యమైంది. వరద నీటిలో ఎస్సీ కాలనీలోకి మృతదేహం కొట్టుకు రావడంతో స్థానికులు భయాందోళలకు గురవుతున్నారు. వరదలో చనిపోయిన వ్యక్తి నరంశెట్టి శ్రీను (40)గా గుర్తించారు. వరంగల్ జిల్లా రంగంపేట్‌లో వరద నీటిలో పలువురు చిక్కుకున్నారు. పడవ సహాయంతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది బాధితులను బయటకు తీసుకువస్తున్నారు. భద్రకాళి అన్నదాన సత్రంలో బాధితులు చిక్కుకోగా, ట్రాక్టర్ సాయంతో వారిని సురక్షితంగా తీసుకువచ్చారు. అలాగే జల దిగ్బంధంలోనే భూపాలపల్లి జిల్లా మొరంచపల్లి కొట్టుమిట్లాడుతోంది. ఇళ్లన్నీ మునిగిపోవడంతో సామాగ్రి మొత్తం పనికిరాకుండా పోయాయి. వరద నీటిలో దాదాపు 100కుపైగా పశువులు మృతి చెందాయి. పలు ఇళ్లలో ఇసుక, బురద మేటలు వేశాయి. అక్కడక్కడా వరద బాధితులకు ఆహారం, దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనుబల్లి వాగున అలుగు పారుతోంది. దీంతో వాగు పరిసర ప్రాంతాల్లోకి ప్రజలను వెళ్లనీయకుండా అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేశారు.నగరంలోని పలు కాలనీల్లో వరద నీరు భారీగా చేరింది. హుస్సేన్‌సాగర్ నాలా నుండి కాలనీలోకి వరద నీరు చేరింది. దీంతో రెండు రోజులుగా కాలనీవాసులు వరద నీటిలోనే కాలం గడుపుతున్నారు. హన్మకొండ జిల్లా పరకాల చలివాగుకు వరద ఉధృతి పెరగడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఆత్మకూరు మండలంలో కటాక్షపూర్ చెరువు అలుగు పారింది. చెరువు వరద పోటెత్తడంతో ములుగు వైపు రాకపోకలు బంద్ అయ్యాయి. భూపాపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ వాగు ఉధృతికి మహదేవపూర్-పలిమెల మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మహబూబాబాద్ వద్ద రహదారి కోతకు గురైంది. ఫలితంగా మహబూబాబాద్, నర్సంపేట్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే వట్టివాగు ఉధృతికి కేసముద్రం, గూడూరు మధ్య, బయ్యారం, మొట్లతిమ్మాపురం మధ్య, పాకాల వాగు ఉధృతికి గూడూరు, నెక్కొండ మధ్య, పాకాల వాగు ఉధృతికి రాంపురం, మద్దివంచ మధ్య రాకపోకలు ఆగిపోయాయి. మరోపక్క తొర్రూరు మండలం అమ్మాపురం వద్ద కల్వర్టు తెగిపోవడంతో తొర్రూరు, నల్సంపేట్ మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. జగిత్యాల జిల్లా అనంతారం వద్ద వరద ఉధృతికి వంతెన కొట్టుకుపోయింది. వట్టివాగు, చిరకుంట తెంపెల్లి ఇంకా మరికొన్ని గ్రామాల మధ్య రాకపోకలు కట్ అయ్యాయి. మున్నేరు వాగు ఉధృతికి నల్లగొండ వద్ద హైదరాబాద్ నుండి విజయవాడ వెళ్లే వాహనాలు దారి మళ్లిస్తున్నారు. నార్కట్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వాటిని దారి మళ్లించారు. మున్నేరు వాగు భారీగా వరద నీరు ప్రవహిస్తుండటంతో నల్లగొండ, మిర్యాలగూడ మీదుగా వాహనాలను దారి మళ్లించారు. దీంతో కోదాడ వద్ద ఎన్‌హెచ్‌పై 2 కిలో మీటర్ల మేర ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఖమ్మం జిల్లా జలగం నగర్ వద్ద మున్నేరులో గల్లంతైన వ్యక్తి మృతిదేహం లభ్యమైంది. ఖమ్మంజిల్లాలో దాదాపు 4 వేల మంది బాధితులను, కొత్తగూడెం జిల్లాలో 3,500 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు.

> జలదిగ్బంధంలో 52 గ్రామాలు
>
> పలు కాల్వలు, చెరువులకు గండి
>
> వరదల్లో కొట్టుకుపోయిన పశువులు
>
> తిండితిప్పలు లేకుండా బాధితులు
>
> హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు

# మేఘవరం సముద్రతీరానికి కొట్టుకొచ్చిన తిమింగలం




**సంతబొమ్మాళి (శ్రీకాకుళం జిల్లా) జూలై 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం పాత మేఘవరం సముద్రతీరానికి గురువారం సాయంకాలం భారీ నీలి తిమింగలం తుపాన్‌కి కొట్టుకు వచ్చింది. తుపాన్ ప్రభావంతో ఎగిసి పడుతున్న పెద్దపెద్ద కెరటాలకు 32.5 అడుగుల పొడవు గల తిమింగలం ఒడ్డుకు కొట్టుకొచ్చింది. సుమారు 5 టన్నుల బరువు ఉం టుందని స్థానిక మత్స్యకారులు అంచనా వేశారు. ఈ విషయాన్ని స్థానిక సర్పంచ్ ప్రతినిధి పరపటి శ్రీనివాస్‌రెడ్డి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు టెక్కలి రేంజ్ అటవీ సిబ్బంది శుక్రవారం మేఘవరం సముద్రతీరానికి చేరుకుని కొట్టుకు వచ్చిన తిమింగలం పరిశీలించారు. దీని కొలతలు బట్టి చూస్తే ఇది పిల్ల తిమింగలంగా భావిస్తున్నామని చెప్పారు. ఇటు వంటి జీవులు మన బంగాళాఖాతంలో అరుదుగా కనిపిస్తాయని, ఎక్కువగా నార్త్ అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాలలో సంచరిస్తాయని అన్నారు. అయితే ఇవి గుంపులుగుంపులుగా సంచరిస్తుంటాయని ఈ తిమింగలం సముద్రంలో చనిపోయి కొట్టుకు వచ్చిందా, ఒడ్డుకుచేరి చనిపోయిందా పోస్టుమార్టం ద్వారా తెలుస్తుందని అటవీశాఖ అధికారులు అన్నారు. ఇదిలా ఉండగా పాత మేఘవరం సముద్రతీరానికి కొట్టుకు వచ్చిందని వార్త తెలియడంతో పరిసర గ్రామాల ప్రజలు వేలాది మంది మేఘవరం సముద్ర తీరానికి వెళ్లి తిమిం గలాన్ని తిలకించారు. మరికొందరు ఉత్సాహంగా మృతిచెందిన ఆ తిమింగలం పక్కన నిలబడి ఫోటోలు, వీడియోలు తీసుకున్నారు.

# ఎన్ఎండిసి సిఎండిగా హోల్డ్‌లో సింగరేణి సిఎండి శ్రీధర్

## విచారణకు ఆదేశించిన కేంద్రం

**హైదరాబాద్, జులై 28, ప్రభాతవార్త :** పస్తుత సింగరేణి సిఎండి ఎన్ శ్రీధర్ నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండిసి) సిఎండి పోస్టుకు ఎంపికైన ఆయనకు కేంద్రం షాక్ ఇచ్చింది. ఎన్ఎండిసి సిఎండి పోస్టుకు శ్రీధర్ నియామకాన్ని హోల్డ్‌లో ఉంచినట్లు తెలిసింది. శ్రీధర్‌పై ఆరోపణలు రావడంతో కేంద్రం తెలంగాణ సర్కార్‌ను వివరణ అడిగింది. అయితే ఆ ఆరోపణలు అవాస్తవమని, అందులో ఎంత మాత్రం వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వానికి వివరణ ఇచ్చింది. మరోపక్క నశ్రీధర్ కూడా వ్యక్తిగతంగా కేంద్రుక్కు మంత్రిత్వ శాఖకు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. ఈ వివరణలతో సంతృప్తి చెందని కేంద్రం ఆ ఆరోపణలపై విచారణ చేపట్టాల్సిందిగా యూనియన్ స్టీల్ మినిస్ట్రీని ఆదేశించింది. విచారణ పూర్తి అయ్యేంత వరకూ ప్రస్తుతం ఎన్ఎండిసి ఇంచార్జి సిఎండిగా వ్యవహరిస్తున్న అమితావా ముఖర్జీని కొనసాగిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.



విదేశీ విహారం: ఫ్యామిలీతో సూపర్‌స్టార్ మహేష్‌బాబు

## విజువల్ ట్రీట్‌గా 'ఖుషి' సాంగ్

డాషింగ్ హీరో ది విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటిస్తున్న పాన్‌ఇండియన్ చిత్ర ఖుషి.. శివ నిర్వాణ దర్శకత్వంలో ఈసినిమా రూపొందుతోంది.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈసినిమా సెప్టెంబర్ 1న విడుదల కాబోతోంది.. ఈ మధ్యే ఈ మూవీ షూటింగ్ పూర్తయింది.. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ప్రారంభించారు. ఇపుడు మేకర్స్ మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫుల్



స్వింగ్‌లో చేపడుతున్నారు. ఈచిత్రం థర్డ్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ఖుషి అంటూ సాగే ఈ టైటిల్ సాంగ్ ఇపుడు సంగీత ప్రియులను అలరిస్తోంది.. ఈ పాటకు శివ నిర్వాణ సాహిత్యం అందించారు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈచిత్రాన్ని సెప్టెంబర్ 1న తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయబోతున్నారు..

## దుల్కర్ సల్మాన్ మూవీకి 'లక్కీ భాస్కర్' టైటిల్

దుల్కర్ సల్మాన్ వివిధ భాషల్లో స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు.. ఈ మలయాళ యంగ్‌స్టార్ పాన్‌ఇండియా స్థాయిలో అలరిస్తూ, ప్రస్తుత తరంఒలని ఉత్తమ నటుల్లో ఒకరిగా ఖ్యాతిని పొందారు.. ఆయన ఇపుడు పాన్‌ఇండియా పాపులర్ స్టార్ ..తన గతచిత్రం సీతారామంతో బ్లాక్‌బస్టర్ అందుకున్న ఆయన తన తదుపరి పాన్‌ఇండియా చిత్రం కోసం దర్శకుడు వెంకీ అట్లూరితో చేతులు కలిపారు. ధనుష్‌తో చేసిన సార్.. తో వెంకీ అట్లూరి బిగ్‌బ్లాక్‌బాస్టర్ అందుకున్నారు.. ఈచిత్రం సామాజిక బాధ్యత కలిగిన దర్శకుడిగా ఆయనఖ్యాతిని పెంచింది. సార్‌తో ఘన



విజయాన్ని సొంతం చేసుకున్న వెంకీ అట్లూరి ఇపుడు తన ప్రతిభను పాన్‌ఇండియా స్థాయికి తీసుకెళ్తున్నారు.. ఆయన తదుపరి చిత్రం కోసం సినీ ప్రియులుకూడ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వంశీ అట్లూరి బ్లాక్‌బస్టర్ ఫిల్మ్ సార్ ని కూడ వారే నిర్మించటం విశేషం.. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది. దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈచిత్రాన్ని భారీస్థాయిలో రూపొందిస్తున్నారు.. ఈచిత్రం ద్వారా వెంకీ అట్లూరి మరో విభిన్న కథాంశంతో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. నమ్మశక్యం కాని విధంగా ఉన్నత శిఖరాలకు చేరిన ఒక సాధారణ మనిషి కథగా ఈచిత్రం రూపొందుతోందని ప్రకటన సందర్భంగా చిత్ర నిర్మాతలు తెలిపారు. ఇపుడు ఈచిత్రానికి లక్కీభాస్కర్ అనే టైటిల్‌ను ఖరారుచేసినట్టు ప్రకటించారు.. ఇది సినిమా ప్రేమికులకు థియేటర్లలో గొప్ప అనుభూతిని కల్గించే చిత్రమవుతుందని మేకర్స్ తెలిపారు. జాతీయ అవార్డు గ్రహీత జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు.మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.



vaartha.com

న్యూ ఫోటో షూట్ కాట్యల్ గౌడ

## ఆర్య పాన్‌ఇండియా మూవీ 'మిస్టర్ ఎక్స్'లో శరత్‌కుమార్

స్టార్ హీరోలు ఆర్య అండ్ గౌతమ్ కార్తీక్ ప్రధానపాత్రల్లో మను ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న పాన్‌ఇండియా మూవీ మిస్టర్ ఎక్స్... ప్రముఖ నటి మంజు వారియర్ ఈచిత్రంలో కీలక



పాత్రలో నటిస్తున్నారు. ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్.లక్ష్మణ్ కుమార్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. తాజాగా మేకర్స్ మరో బిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈచిత్రంలో సుప్రీం స్టార్ శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నట్టు మేకర్స్ తెలిపారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో స్టైలిష్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కన్పించారు. హై ఆక్టేవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న మిస్టర్ ఎస్స్ యాక్షన్ సన్నివేశాలను ఇండియా, ఉగాండా, అజర్‌బైజాన్, జార్జియా దేశాల్లో చిత్రీకరిస్తున్నారు.. స్టంట్ సిల్వా యాక్షన్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు. ఈచిత్రం తమిళ, మలయాళ, తెలుగు, కన్నడ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## యూత్‌ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ 'జిలేబి'

ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలను తెరకెక్కించిన చిత్ర దర్శకుడు కె.విజయభాస్కర్ చాలావిరామం తర్వాత చేస్తున్న యూత్‌ఫుల్ ఫన్ అండ్ థ్రిల్లర్ ఎంటర్‌టైనర్ జిలేబి.. ప్రముఖ పారిశ్రామిక వేత్త గుంటూరు రామకృష్ణ, ఎస్‌ఆర్కే బ్యానర్‌పై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. అంజు అశ్రాని చిత్రాన్ని సమర్పిస్తున్నారు. విజయభాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా పరిచ,యం అవుతున్న ఈచిత్రంలో



శివాని రాజశేఖర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నటకిరీటి రాజేంద్రప్రసాద్ కీలకపాత్ర పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈచిత్రం టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. జిలేబి హిలేరి యస్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్ అని టీజర్ భరోసా నిచ్చింది... తాజాగా ఈచిత్రం నుంచి ఆకు పాకు.. అనే పాటను విడుదల చేశారు.. మణిశర్మ సంగీతం ఆకట్టుకుంది.. ఈపాటలోన లీడ్ పెయిర్ కంగారు పడుతూ పరుగులు తీయటం థ్రిల్లింగ్‌గా ఉంది..

## ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' టీజర్ రిలీజ్

నేషనల్ అవార్డు విన్నర్, సూపర్‌స్టార్ ధనుష్ హైబడ్జెట్ పీరియడ్ ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ చిత్రం.2023లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పీరియాడికల్ ఫిల్మ్ 1930–40ల మధ్య నేపథ్యంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్ సెంథిల్ త్యాగ రాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. జి.శరవరణ్, సాయి సిద్ధార్థ సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ధనుష్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ చిత్ర నిర్మాతలు టీజర్‌ను విడుదల చేశ్వారు. హైదరాబాద్‌లోని ఏఏఏ సినిమాస్‌లో జరిగిన టీజర్ లాంచ్ కార్య క్రమంలో హీరో సందీప్ కిషన్‌తోపాటు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు. అనంతరం సందీప్‌కిషన్ మాట్లాడుతూ, టీజర్ లాంచ్ హైదరాబాద్‌లో మాత్రమే జరగుతోందని, ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా అన్నారు. ధనుష్ అన్న స్వయంగా దర్శకత్వం వహించే 'డి50'లో నేను ఒక ప్రధాన పాత్రలో నటిస్తున్నానని, ధనుష్



అన్నకు బర్త్‌డే శుభాకాంక్షలు అంటూ తెలిపారు. టీజర్‌లో ధనుష్ బ్రిలియంట్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. ప్రియాంక మోహన్, సందీప్ కిషన్, డాక్టర్ శివ రాజ్‌కుమార్‌లు టీజర్‌లో పరిచయం కావటంతో సినిమాపైభారీ అంచనాలు నెలకొన్నాయి.. ఈ ఏడాది డిసెంబర్ 15న ఈచిత్రం తెలుగు,తమిళ,హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది..

## సూపర్‌హిట్ కావాలి: 'స్లమ్ డాగ్ హజ్బెండ్' ప్రీరిలీజ్ ఈవెంట్‌లో శ్రీలీల

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటించిన చిత్రం స్లమ్ డాగ్ హజ్బెండ్.. ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ రిలీజ్ చేస్తోంది. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తునానరు.. ఈనెల 29న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో తాజాగా హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ప్రముఖ దర్శకులు బాబీ, బుచ్చిబాబు సానా, కార్తీక్ దండు, స్టార్ హీరోయిన్ శ్రీలీల హాజరయ్యారు.. ప్రముఖ హీరోయిన్ శ్రీలీల మాట్లాడుతూ, భగవంత్ కేసరిలో బ్రహ్మాజీగారు, మేం సీన్స్ చేస్తున్నపుడే ఈచిత్రం గురించి తెలిసిందన్నారు. వాళ్ల అబ్బాయి సంజయ్ హీరోగా నటిస్తున్నారన్నారు బ్రహ్మాజీ గారి లాగే మంచి పెర్ఫామెన్స్ చేసి ఉంటారన్నారు. ప్రణవి తెలుగమ్మాయి



..ఇదొక గౌరవం ఉన్న ఇండస్ట్రీ అన్నారు. మన హద్దుల్లో మనం ఉండి సినిమాలు సెలక్ట్ చేసుకుంటే హద్దేదీ ఉండదన్నారు. ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. టీం అందరికీ ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో బ్రహ్మాజీ, హీరో సంజయ్‌రావు, ప్రముఖ దర్శకుడు బాబీ, హీరోయిన్ ప్రణవి, చిత్ర దర్శకుడు ఏఆర్ శ్రీధర్, దర్శకుడు బుచ్చిబాబు సానా,విరూపాక్ష దర్శకుడు కార్తీక్ చందు, నిర్మాత అప్పిరెడ్డి, నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి, సంగీత దర్శకుడు బీమ్స్, కమెడియన్ సప్తగిరి, హీరో సోహైల్ తదితరులు మాట్లాడారు.

## 'నీతోనే నేను' టైటిల్ పోస్టర్ లాంచ్

'సినిమా బండి' ఫేమ్ వికాష్ వశిష్ట హీరోగా మోక్ష, కుపిత కళ్లపు, హీరో యిన్లుగా శ్రీమామిడి ఎంటర్‌టైన‌మెంట్స్ బ్యానర్‌పై అంజిరామ్ దర్శకత్వంలో ఎం. సుధాకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'నీతోనే నేను'.. ఈసినిమా టైటిల్ పోస్టర్‌ను చిత్ర నిర్మాత ఎం.సుధాకర్‌రెడ్డి బర్త్‌డే సందర్భంగా హైదరా బాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో ఘనంగా ఆవిష్కరించారు. చిత్ర నిర్మాత ఎం. సుధా కర్‌రెడ్డి మాటాడుతూ, చదువు కునే టైంలోనే సినిమా తీయాలనే కల ఉండేదన్నారు. నాకు మంచి టీం దొరకటంతో ఇలా మీ ముందుకు రాగలిగానని అన్నారు. తమ్ముడు ప్రభాకర్‌రెడ్డి, స్నేహితుడు నవీన్‌కు మార్‌లకు థాంక్స్ అన్నారు. అంజి రామ్ గారితో నాగరాజు ఇదివరకు పనిచే శారని, అందువల్లే ఈ ప్రాజెక్టు కుదిరిందన్నారు. ఈచిత్రానికి పనిచేసిన అందరికీ థాంక్స్ అన్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతు న్నాయని, త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామ న్నారు. కార్యక్రమంలో హీరో వికాస్ వశిష్ట, దర్శకుడు అంజిరామ్, హీరోయిన్ మోక్ష, హీరోయిన్ కుషిత, ప్రభాకర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ నవీన్, సినిమాటోగ్రాఫర్ మురళీ మోహన్, మ్యూజిక్ డైరెక్టర్ కార్తీక్ బి.కడగండ్ల, చంద్రశేఖర్‌రెడ్డి, ఆకేళ్ల పాల్గొన్నారు..



## 'మాధవే మధుసూదనా' సక్సెస్ కావాలి: విష్ణు మంచు

ఓ అమ్మాయి అబ్బాయి మనస్ఫూర్తిగా ప్రేమించుకుంటారు. వారి మధ్య అంతరాలు వారి ప్రేమకు అడ్డంకిగా ఎలా మారింది? దాన్ని వారెలా దాటి ముందుకెళ్లారు.. వారి ప్రేమ సక్సెస్ అయ్యిం దా? అనే విషయం తెలుసుకోవాలంటే మాధవే మధుసూదనా..సినిమా చూడాలంటున్నారు దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు.. బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయి రత్న క్రియేషన్స్ పతాకంపై తేజ్ బొమ్మదేవర, రిషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారధ్యంలో తెరకెక్కిన చిత్రమిది.. టీజర్‌ను తాజాగా ప్రముఖ నటుడు విష్ణు మంచు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈచిత్రం టీంకు ఆల్‌దిబెస్ట్ అన్నారు. సినీ ఇండస్ట్రీలో ఓ యాక్టర్‌కి, మేకప్‌మెన్‌కు ఉన్న బంధం భార్యాభర్తల్లాంటిదన్నారు.. నేను చిన్నతనం నుంచే చంద్రగారిని చూస్తున్నానని, ఓ రైటర్‌గా, డైరెక్టర్‌గా నిర్మాతగా సినిమా చేయటం అంత సామాన్య మైన విషయం కాదన్నారు. ఆయన మంచి మనసుకి అంతా మంచే జరుగుతుం దన్నారు.. హీరో తేజకి అభినందనలు అన్నారు.. సినిమా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో దర్శక, నిర్మాత బొమ్మదేవర రామచంద్రరావు మాట్లాడుతూ, నన్ను ఈస్థాయిలో నిలబెట్టిన మా అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థకు, నాగార్జునగారికి రుణపడి ఉంటానని అన్నారు. అలాగే మెహన్‌బాబుగారికి ఫోన్ చేయగానే, నాకు అండగా ఉంటానిని చెబుతూనే సింగపూర్‌లో ఉండటం వల్ల రాలేనని



అన్నారని చెప్పారు. కార్యక్రమంలో కె.దామోదర ప్రసాద్, హీరోయిన్ రిషిక లోక్రే, హీరో తేజ్ బొమ్మదేవర, సంగీత దర్శకుడు వికాస్ బాడిన, దర్శకుడు సముద్ర, ఆదిత్య నిరంజన్, సురేష్ కొండేటి, ప్రసన్నకుమార్, వైవిఎస్ చౌదరి తదితరులు యూనిట్‌కు అభినందనలు తెలిపారు.

# విదేశీయులకు ఆన్‌లైన్‌లో యోగా నేర్పిస్తూ..



పెళ్లై.. ఇద్దరు పిల్లలు పుడితే మన ఆకృతి మన చేతిలో లేదనుకుంటాం. ఆరోగ్య సమస్యల్ని సహజమేలే అని సరిపెట్టుకుంటాం. కరణం దేవిక ఈ అభిప్రాయాన్ని తప్పని నిరూపించారు. యోగాతో తన ఆరోగ్యాన్ని చక్కదిద్దుకోవడమే కాదు చైనాలో ఎంతోమందికి ఈ విద్యని పంచి, యోగా గురువుగా మారారు. ఆ విశేషాలు తెలుసుకుందాం..

పదేళ్ల క్రితం మా పాప పుట్టినప్పుడు. శాస్త్ర చికిత్స జరిగింది. ఆ తర్వాత నుంచీ భరించలేని వెన్నునొప్పి మాత్రలు వేసుకుంటే తగ్గడం. తిరిగి రావడం. ఇదే తంతు. ఇక నా జీవితం ఇంతే అనుకున్నా నిజానికి నాకు ఇంట్లోనే పరిష్కారం ఉందని తెలియలేదు. మావారు కరణం బాబూరావు యోగాసనాలు నేర్పుతారు. నా సమస్య చెబితే యోగా చేయమని సలహా ఇచ్చారు. నొప్పి తగ్గుతుందన్న ఆశతో నేర్చుకున్నా. క్రమం తప్పకుండా వేసిన ఆసనాలు నడుంనొప్పి నుంచి సాంత్వన ఇచ్చాయి. దాంతో యోగాపై ఆసక్తి పెరిగింది. 2014లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిప్లొమా, పిజి డిప్లొమా ఇన్ యోగా కోర్సులు చేశా. ఇవి పూర్తయ్యాక 2016లో చైనా వెళ్లి.. 2019 వరకు అక్కడే యోగా శిక్షకురాలిగా పనిచేశా. చైనాలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు గంట నుంచి రెండు గంటల పాటు యోగా సాధన చేయిస్తారు. దీనివల్ల వారికి ఒత్తిడి దూరమై పనితీరు మెరుగవుతుందని విశ్వసిస్తారు. అలా ఐటి రంగంలో పనిచేసేవారికి యోగా గురువుగా వెళ్లి నాలుగేళ్లపాటు ఆ దేశంలోనే పనిచేశా. కొవిడ్ సమయంలో అనకాపల్లి తిరిగి వచ్చేశా. అక్కడే యోగాలైఫ్ కేంద్రాన్ని ఏర్పాటుచేశా. స్థానిక యువత, ఉద్యోగులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారికీ యోగాసనాలు నేర్పిస్తున్నా. ఎనిమిది నెలలక్రితం మా రెండో పాప పుట్టింది. గతంలో నడుంనొప్పి వచ్చిందన్నా కదా తిరిగి ఆ సమస్య రాకుండా ఉండేందుకు గర్భిణిగా తగు జాగ్రత్తలు తీసుకుంటూ యోగాసనాలు సాధన చేసి రికార్డులు సాధించా. నాకు సాధ్యమైన అసనాలు మీకూ సాధ్యమవుతాయి. కాకపోతే తగిన సాధన అవసరం. ప్రస్తుత జీవనశైలి కారణంగా మహిళలకు ఎన్నో రకాల గైనిక్ సమస్యలు వేధిస్తున్నాయి. దీనికి యోగానే మంచి పరిష్కారం. ప్రస్తుతం నేను లండన్, అమెరికా, ఇండోనేషియా, థాయలాండ్ దేశాల వారికి ఆన్‌లైన్‌లో యోగా నేర్పిస్తూ, ఆదాయం పొందుతున్నా. ❑



## మధ్యాహ్నం కునుకు తీస్తున్నారా ?



మధ్యాహ్నం భోజనం తర్వాత కాసేపు నడుంవాల్చితే ప్రాణానికి ఎంత హాయో! ఆ కాసేపు విశ్రాంతి తర్వాత మెదడు పనిచేసే వేగం పెరగడమే కాదు. బడలిక తీరి శరీరమూ ఉత్తేజితమవుతుంది. అయితే, ఆ నిద్ర పరిమితికి మించితే ఆరోగ్యానికి చేటు అని ఓ తాజా అధ్యయనం. మధ్యాహ్నం నిద్ర ఎక్కువైతే స్థూలకాయం రావొచ్చు. అంతేకాదు, రక్తపోటు పెరగడం, శరీరంలో చక్కెర శాతం ఎక్కువ కావడం, నడుముచుట్టూ కొవ్వు చేరడం. లాంటి పరిణామాలే తలెత్తుతాయి. మొత్తంగా అసాధారణమైన కొవ్వులు పెరగడంవల్ల గుండె జబ్బులు, పక్షవాతం, మధుమేహం వచ్చే ముప్పు ఎక్కువవుతుంది. స్పెయిన్‌కు చెందిన 3275 మందిపైన ఈ పరిశోధన చేశారు. వీరి సగటు వయసు 40 ఏళ్లు. వీళ్లలో మహిళలు 78 శాతం. మధ్యా హ్నం నిద్రతోపాటు, వారి ఇతర జీవనశైలి అలవాట్లనీ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 30 నిమిషాలకు మించి నిద్రపోయే వారిలో బిఎమ్ఐ పెరుగుదల, జీవక్రియ సమస్యలు (రక్తపోటు, పక్షవాతం, టైప్-2 మధుమేహం) వచ్చే ముప్పు ఆ సమయంలో అస్సలు నిద్రపోని వారికంటే ఎక్కువని తేల్చారు. మధ్యాహ్నం నిద్ర ఎక్కువైతే.. రాత్రిళ్లు ఆలస్యంగా తినడం, లేటుగా నిద్రపోవడం లాంటి పరిస్థితులకు దారితీస్తోందట. 30 నిమిషాల్లోపు కునుకు తీసేవాళ్లలో ఈ సమస్యలేవీ లేవట. ❑

# శారీకి క్రాప్‌టాప్‌తో కొత్త లుక్

చీరకట్టు హుందాతనం మనకు సుపరిచితమే. సంప్రదాయ వేడుకలైతే డిజైనర్ బౌజ్‌లే ఇప్పుడు హంగామ, క్యాజువల్ లుక్‌కి ప్లెయిన్ బ్లౌజ్‌తో మ్యాచింగ్ మార్పులెన్ని చేసినా శారీ డ్రేప్ సెల్యూట్ చేయిస్తుంది. క్యాజువల్‌గానూ, పార్టీవేర్‌గానూ మురిపించే శారీ టాప్స్‌తో ఇప్పుడు స్టైలిష్‌గా వెలిగిపోతోంది.









## చెలి చిట్కా



దుస్తుల మీద టమాటా సాస్ పడితే.. ఆ ప్రాంతంలో గ్లిజరిన్, సబ్బు నీళ్ల చల్లి గంటయ్యాక రుద్ది ఉతికితే మరకలు మాయం. ❑

## ఆరోగ్య భాగ్యం

# పిల్లల్లో నోటి సమస్యలు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

**పిల్లల నాలుక, చిగుళ్లు, గొంతు,** దవడ లోపల, పెదవుల లోపల ఎరుపు, పసుపు, బూడిద రంగులో ఉండే చిన్న గుండ్రని పుండ్లు లేదా పొక్కుల్ని వకాత్ అల్సర్స్, నోటి పుండ్లు, నోటి పూత, స్టమటైటిస్ అని అంటారు. ఇవి 1మి.మి. నుండి కొన్ని సెం.మీ. వరకు పెరుగుతాయి. ఇవి ఒకటి లేదా ఎక్కువగా రావచ్చు దీనివల్ల నోటిలోని మ్యూకస్ పొర (ఓరల్ ఎపిథిలియమ్) డామేజ్ అవుతుంది. ఇది దాదాపు 9% పిల్లల్లో కన్పించే సాధారణ సమస్య. ఇవి 6 నెలల పసిపిల్లల నుంచి 5 సంవత్సరాల పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. 10–19 సంవత్సరాల వారిలో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుంది. ఇవి ఎలాంటి హాని కలిగించకపోయినా నోటికి కారం, పులుపు తగిలినా చాలా ఇబ్బందిగా ఉండి తినలేరు. 1–2 వారాలకి తగ్గిపోతుంది. ఇది అంటువ్యాధి కాదు.

**కారణాలు :** చాలా వరకు ఎలాంటి కారణం కన్పించదు. ఇవి ఇన్‌ఫ్లమేషన్, ఇంటేషన్, రేడియేషన్, ఇన్ఫెక్షన్స్ వల్ల వస్తాయి. నోటి అపరిశుభ్రత, మలబద్ధకం, హార్మోన్‌లలో మార్పులు ఎసిడిటీ, విటమిన్ బి,సి, ఐరన్, ఫోలిక్ ఆసిడ్ లోపం, జలుబు, వల్ల, పోషకాహార లోపం, రక్తహీనత వల్ల వస్తుంది. క్షయ, ఎయిడ్స్ ఆస్త్మా, మలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధుల వల్ల, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిలో ఎక్కువగా కన్పిస్తుంది. తినేటప్పుడు, మాట్లాడేటప్పుడు అనుకోకుండా నోటిలోపలి చర్మంను దంతాలతో కొరుక్కోవడం వల్ల, పెదవులు, నోటి చుట్టూ పగలడం వల్ల, పిల్లలు ఆడుకునేటప్పుడు ఆటవస్తువుల్ని నోట్లో పెట్టుకోవడం, మురికి చేతుల్ని నోట్లో పెట్టుకోవడం, కొరకడం వల్ల కూడా నోటి పుండ్లు వస్తాయి. పోతపాలు త్రాగే పిల్లల్లో సరిగా శుభ్రపర్చని బాటిల్ వల్ల కూడా నోటి పొక్కులు వస్తాయి. దంతాలు వచ్చేటప్పుడు, వంకర, పదునుగా ఉండే దంతాలు గ్రుచ్చుకోవడం వల్ల గాట్లు పండి పుండ్లు వస్తాయి. దంతాల్ని ఎక్కువగా రుద్దడం, టూత్ బ్రష్ తగిలి చిగుళ్లకి గాయం కావడం టూత్ పేస్ట్, మౌత్ వాష్‌లోని రసాయనాల వల్ల, ఎలర్జీ, నోటి బాక్టీరియా వల్ల పొక్కులు వస్తాయి. అరుదుగా నోటి కేన్సర్ వల్ల వస్తుంది. కారంగా ఉండే ఆహార పదార్థాల్ని తినడం, మసాలాలు, వేడి సూప్‌లు తీసుకోవడం, సరిపడని పదార్థాలు తినడం వల్ల కూడా పొక్కులు వస్తాయి. జన్యుపరమైన లోపాల వల్ల కూడా నోటి పూత వస్తుంది. చాక్లెట్, వేరు శనగ గింజలు, నట్స్, గ్రుడ్లు, చిక్కుళ్లు, స్ట్రాబెర్రీ, సిట్రస్ పండ్లు, జెల్స్, బాదం, జున్ను వంటి ఆహార పదార్థాల ఎలర్జీ వల్ల కూడ నోటి పూత వస్తుంది. సీలియాక్ డీసీజ్, క్రోన్స్ డిసీజ్, మాల్ అబ్జర్షన్ సిండ్రోమ్, అజీర్తి వంటి జీర్ణాశయ, ప్రేగు వ్యాధులు, ఎసిడిటీ వల్ల కూడా నోటి సమస్యలు వస్తాయి. పెయిన్ కిల్లర్స్, బీటా బ్లాకర్స్, ఆంటి బయాటిక్స్ వంటి వందులు దుష్ప్రభావం వల్ల కూడా నోటి సమస్యలేర్పడతాయి. ఆందోళన, డిప్రెషన్, బత్తిళ్ళ వల్ల, స్ట్రెస్, భయాలవల్ల, నిద్ర సరిగా లేకపోవడం, డీ హైడ్రేషన్ వల్ల కూడా నోటిపూత వస్తుంది. స్ట్రెప్టోకాకస్, హెర్పిస్ వంటి బాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ వల్ల, ఫెమ్ఫిగస్, హిస్టోప్లాస్మోసిస్, ఓరల్ థ్రష్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్స్ వల్ల కూడా నోటి పొక్కులు, పండ్లు కల్గుతాయి. ❑



# ప్రసవ ఇబ్బందుల్ని తీర్చే మునగ

ప్రొటీన్లూ, విటమిన్‌లూ.. ఇతర పోషకాలు ఖరీదైన ఆహారం లో మాత్రమే ఉంటాయనుకోవడం పొరబాటు. అందుబాటులో ఉండే కూరగాయలూ, ఆకుకూరల్లోనూ పుష్కలంగా లభిస్తాయి. అలాంటివాటిల్లో మునగ ప్రత్యేకమైనది. మరిదాని గురించి తెలుసుకుందామా..


- మునగలో క్యాల్షియం, ఐరన్‌లతో పాటు ఇతర ఆరోగ్యకరమైన ప్రొటీన్‌లు, విలువైన ఖనిజాలు అధికమోతాదులో లభిస్తాయి. ఇవి ఎముక బలాన్ని పెంచుతాయి. ముఖ్యంగా మహిళల్లో ఆస్టియో పోరోసిస్ సమస్య రాకుండా కాపాడుగలవు.
- వీటి గింజలకూ రక్త శుద్ధికి తోడ్పడే లక్షణాలు ఉన్నాయి. మధుమేహ బాధితులు మునగాకు తింటే రక్తంలోని గ్లూకోజ్ నిల్వలు నియంత్రణలో ఉంటాయి.
- మునగలోని విటమిన్ సి వ్యాధి నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. నెలసరి సమయంలో వచ్చే నొప్పులు అదుపులో ఉంటాయి.
- శ్వాసకోశ ఇబ్బందులతో బాధపడేవారికి చక్కని ఔషధం మునగ, శరీర వ్యర్థాలను బయటకు పంపించే శక్తి ఇందులోని పోషకాలకు ఉంది. ప్రసవ ఇబ్బందుల్ని తగ్గించగలవు. తల్లిపాలను వృద్ధి చేయగలవు. ❑

## ఆధ్యాత్మికం

# రాజు పదవి



**ఏ రాజ్యానికి, దేశానికి రాజు** అంటే అతనిపై గురుతరమైన బాధ్యత ఉంటుంది. ప్రజల సంక్షేమమే రాజు విధి. తాను ఏ పరిస్థితులలో ఉన్న ప్రజలే ముఖ్యం అనే భావన కలిగి ఉండాలి. అందుకే రాజు పదవి అతి పవిత్రమైనది. ఏలుబడిలో రాజు అంటే శ్రీరాముని తర్వాతనే ఎవరైనా. ప్రజలకు ఏ కష్టం రాకుండా పరిపాలన సాగించింది రాములవారొక్కరే. ఆయన కాలంలో పౌరుల గృహాలకు తాళాలు వేసినట్లు ఎక్కడా కనపడదు. పౌరులు కూడా నీతి వర్తనులయి ఉండే వాళ్ళు. ఎందుచేతనంటే రాజు నీతిమంతుడు, ఆదర్శప్రాయుడు కనుక ప్రజలు కూడా అలాగే ఉండే వాళ్ళు పౌరులకు కావలసిన వస్తువులు కూడా యాదేచ్ఛగా తీసుకుని, వాళ్ళ పని అయిన తరువాత వాళ్లకు ఇచ్చేసేవాళ్ళు. వాళ్లు కూడా ఒక వస్తువు కనపడలేదు అంటే ఎవరైనా ఉపయోగార్థం తీసుకుని వెళ్లారేమో అనుకునే వాళ్ళు. అంటే పౌరులకు వాళ్లపై ఎంత నమ్మకమో అర్థం అవుతుంది. ఇదంత శ్రీ రాముని పరిపాలన మహిమ అనుకునే వాళ్ళు. అసలు శ్రీ రామరాజ్యంలో దోపిడీలు, దొంగతనాలు జరిగినట్లు కనపడదు. కోట్లాటలు, కుటుంబ కలహాలు తక్కువే. ఒక్క చాకలి వాని కుటుంబ కలహం తప్పితే మరెక్కడ కలహాలు కనిపించవు. ఆ చాకలి వాడు ఆ యెర్రి రాముడు కాబట్టి సీతమ్మను ఎలుకున్నాడు. అనే మాట శ్రీరాముల వారి మనస్సు కలచివేసింది అందుకే రాజ్య ప్రజల మనోభావాలు తెలుసుకుని శ్రీరాముల వారు ప్రవర్తించారు. రాజు అన్న తరువాత ఎవరిని కష్టపెట్టకూడదు. ఆ విధంగా రాముల వారు సీతమ్మ వారిని త్యజించాడు. తరువాత సీతమ్మవారు తన ప్రాతివత్యం నిరూపించుకోవడం జరిగింది. ఇక్కడ ప్రజల భావాలు రాముల వారు పాటించారు. అందుకే రాజు పదవి పవిత్రం పరమ పవిత్రం.



**- కనుమ ఎల్లారెడ్డి**

# తెరకు దూరంగా ..



**కొవిడ్ వల్ల ఆన్‌లైన్ విద్యపై ఆధారపడ్డ వారి సంఖ్య పెరిగిపోయింది.** మహమ్మారి ఉద్ధృతిలో తప్పక చేసిన డిజిటల్ పరికరాల వినియోగం ఇప్పుడు కొనసాగించాల్సి వస్తోంది. మారుతున్న సాంకేతికతను పిల్లలు అందిపుచ్చుకోవాలంటూ చాలా పాఠశాలలు ఫోన్లు, ట్యాబ్‌ల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దీనివల్ల ఒత్తిడి, కళ్ల పొడిబారడం, తలనొప్పి లాంటి సమస్యలను పిల్లలు ఎదుర్కొంటున్నారు. వాటి నుంచి బయటపడాలంటే తల్లులు ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే..

- 20 నిమిషాలకు స్క్రీన్ నుంచి విరామం తీసుకోమనండి. డిజిటల్ పరికరాలు చూసే సమయం రెండు గంటల కంటే ఎక్కువగా లేకుండా చూసుకోండి.
- 20/20 నియమాన్ని అమలులోకి తీసుకురండి. 20 నిమిషాలు స్క్రీన్ చూస్తే తర్వాతి 20 సెకన్లు దూరంగా ఉన్న వస్తువులను చూసే విధంగా దృష్టి పెట్టమని పిల్లల్ని ప్రోత్సహించండి. కళ్ల విశ్రాంతికి ఈ వ్యాయామం బాగా పనిచేస్తుంది.
- కంటి ఒత్తిడిని తగ్గించడానికి తెర వెలుతురు, కాంట్రాస్ట్ సెట్టింగులను సర్దుబాటు చేయండి. బ్లూలైట్ ఫిల్టర్‌ను ఉపయోగించండి.
- పిల్లలను స్నేహితులతో బయట ఆడుకునేలా చూడండి. డిజిటల్ పరికరాల వల్ల వచ్చే మయోపియా ప్రమాదాన్ని తగ్గించిన వారవుతారు.
- కళ్లు పొడిబారడం, నీరు కారడం, దురదలు, తలనొప్పి వంటి సమస్యలు వస్తే ప్రాథమిక దశలోనే వైద్యుల్ని సంప్రదించండి. ❑

# స్వీట్‌కార్న్ వడలు

**కావాల్సిన పదార్థాలు :** స్వీట్ కార్న్ పెద్దది- ఒకటి, జీలకర్ర - 1 టేబుల్ స్పూన్, ఎండుమిర్చిపొడి-1 టేబుల్ స్పూన్, సెనగపిండి-3 టేబుల్ స్పూన్, బొంబాయి రవ్వ-1 టేబుల్ స్పూన్, బియ్యపిండి- 1 టేబుల్ స్పూన్, సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్

**తయారీ :** స్వీట్‌కార్న్ ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్‌లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్‌కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి. రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్‌స్టిక్ పాన్‌లో కొద్ది మోతాదులో ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని టమాటా, పుదీనా చెట్నీగానీ, టమాటా కెచప్‌తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా. ❑





# మా ఘోర పరాజయానికి కారణం అదే : షై హోప్




**బ్రిడ్జ్‌టౌన్:** పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఓపికగా బ్యాటింగ్ చేయకపోవడమే టీమిండియాతో తొలి వన్డేలో తమ ఘోర పరాజయానికి ప్రధాన కారణమని వెస్టిండీస్ కెప్టెన్ షైహోప్ అన్నాడు. ఈ దారుణ ఓటమిపై మాట్లాడటానికి మాటలు రావడం లేదన్నాడు.

నిన్న జరిగిన తొలి వన్డేలో టీమిండియా 5 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను చిత్తు చేసింది. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ఆధిక్యంలో నిలిచింది. భారత స్పిన్నర్లు రవీంద్రజడేజా, కుల్దీప్ యాదవ్ ధాటికి ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్ప కూలింది. విండీస్ బ్యాటర్లలో షై హోప్ మినహా అంతా విఫలమయ్యారు. భారత స్పిన్నర్లకు తోడుగా హార్దిక్ పాండ్యా, ముకేష్‌కుమర్, శార్దూల్ ఠాకూర్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్య చేధనకు దిగిన భారత్ 22.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 118 పరుగులుచేసి గెలుపొందింది. ఇషాన్ కిషన్ హాఫ్ సెంచరీతో రాణించాడు. స్వల్ప లక్ష్యం కావడంతో టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది.

ఈ ఘోర పరాజయంపై మ్యాచ్ అనంతరం స్పందించిన షై హోప్ ప్రపంచకప్ క్వాలిఫయర్స్ ప్రదర్శననే మళ్లీ పునరావృతం చేస్తూ చిత్తుగా ఓడిపోవడం తీవ్ర అసహనానికి గురి చేసిందన్నాడు.

ఈ ఓటమిపై ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదు. అసలు మాటలు రావడం లేదు. విజయం కోసం మేం ఆడలేదనేది వాస్తవం. ఇలాంటి పిచ్‌లపై పరుగులు చేయాలంటే కాస్త ఓపికగా ఆడాలి. కానీ మా బ్యాటింగ్‌లో అదే లోపించింది. ఉరుకులాట కొంపముంచింది. సీల్స్ అత్యుత్తమ పేసర్. తప్పకుండా భవిష్యత్తులో వెస్టిండీస్ క్రికెట్‌కు అతను ఆయుధంగా మారతాడు.

ఇక భారత బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఈ తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుని రెండో వన్డేల్లోనైనా కనీస పోటీనిచ్చే ప్రయత్నం చేస్తాం అని షైహోప్ చెప్పుకొచ్చాడు. ఇరు జట్ల మధ్య రెండో వన్డే శనివారం జరగనుంది. వన్డే ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌లోను పేలవ ప్రదర్శన కనబరిచిన వెస్టిండీస్ తొలిసారి వన్డే ప్రపంచకప్ అర్హత సాధించలేకపోయింది.




# మూడు ఓవర్లలో 4 వికెట్లు

## జడేజా, కుల్‌దీప్ ద్వయం అరుదైన ఘనత

**న్యూఢిల్లీ:** వెస్లిండీస్‌తో తొలి వన్డేలో భారత్ భారీ విజయానికి కుల్‌జా ద్వయం అదిరిపోయే బౌలింగ్ ఓ కారణం. ఇద్దరూ కలిపి ఏడు వికెట్లు తీసి వన్డే సిరీస్ శుభారంభానికి కారణమయ్యారు. ఈ మ్యాచ్ తర్వాత కుల్‌దీప్, జడేజాల మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. దానికి సంబంధించిన వీడియోను బిసిసిఐ షేర్ చేసింది. బంతి అందుకోగానే మూడు ఓవర్లు ముగించేలోపే నాలుగు వికెట్లు తీశావ్ ఏంటి సంగతి? అంటూ జడేజా ప్రశ్నలు వేశాడు. దానికి కుల్‌దీప్ గూగ్లీలాంటి సమాధానాలు కూడా ఇచ్చాడు. నా కంటే ముందు బౌలింగ్ చేసిన ఫాస్ట్ బౌలర్లు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. ముకేశ్‌కు తొలి మ్యాచ్ అయినా కూడా చక్కగా బౌలింగ్ చేశారు. ఇక నీ బౌలింగ్‌లో వరుస వికెట్లు తీశావు. నేను కూడా వికెట్లు తీయాలనే బౌలింగ్ చేశాను. అదృష్టం కొద్దీ మూడు ఓవర్లలోనే నాలుగు వికెట్లు పడ్డాయి. ఒక టీమ్‌కు బౌలింగ్ బృందం ఇలా ఉంటేనే బాగుంటుంది అని కుల్‌దీప్ తన వికెట్ల వేట వెనుక ఆలోచన చెప్పాడు. వెస్టిండీస్‌ను తక్కువ పరుగులకే ఆలౌట్ చేయాలనే ఉద్దేశంతోనే బౌలింగ్ చేశా. రెండో ఇన్నింగ్స్‌లో బంతి ఈ విధంగా బౌన్స్ అయితే పరుగులు చేయడం కష్టం అనిపించింది అని జడేజా తన ఆలోచనలను వివరించాడు. విరాట్ కోహ్లి అద్భుతమైన క్యాచ్ పట్టాడని, ఏ బౌలర్‌కైనా తన బౌలింగ్‌లో అలాంటి క్యాచ్ పడితే ఎంతో ఆనందంగా ఉంటుంది.

ఫీల్డర్ల నుంచి ఇలాంటి మద్దతు వస్తే ఖచ్చితంగా బౌలర్లు మరింత ఆత్మవిశ్వాసంతో బౌలింగ్ చేస్తారు అని కోహ్లి క్యాచ్ గురించి జడేజా చెప్పాడు. ఆఖరిగా నీతో కలిసి వికెట్లు తీయడం చాలా ఆనందంగా ఉంది. మనిద్దరం కలిసి వికెట్లు పడగొడుతూనే ఉందాం అంటూ కుల్‌దీప్ తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. కుల్‌చా గురించి ఇన్నాళ్లు అందరూ మాట్లాడుకున్నారు. ఇప్పుడు ఈ మ్యాచ్‌తో కుల్‌దీప్, జడేజాను కలిపి కుల్‌జా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



**హైదరాబాద్, జులై 28,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వ సంస్థ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జులై 28నుంచి 30వరకు జరిగే పవర్‌గ్రిడ్ ఇంటర్ రీజినల్ చెస్ టోర్నమెంట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కలో నిర్వహిస్తున్న ఈపోటీలను సదరన్ రీజియన్ 1 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం ఒక చెస్ గేమ్ లాంటిదని ..ఎటువంటి కదలిక, ఆలోచన ఎక్కడికి దారితీస్తుందో తెలియదన్నారు. ఈసందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులను, తమ విలువైన సమయాన్ని వెచ్చించిన క్రీడాకారులను అభినందించారు. ఈకార్యక్రమంలో ఛీఫ్ జనరల్ మేనేజర్ (అసెట్‌మెంట్) అలోక్‌కుమార్ శర్మ, ఛీఫ్ జనరల్ మేనేజర్ (ప్రాజెక్టు) సంజయ్ కుమార్‌గుప్త, ఛీఫ్ జనరల్ మేనేజర్ (మానవ వనరులు ) పికె హరినారాయణన్‌లతోపాటు టోర్నమెంట్ ఛీఫ్ అర్బిట్రేటర్ ఆర్.చంద్రమౌళి రాష్ట్ర చెస్ అసోసియేషన్ పాల్గొన్నారు.కాగా ఈటోర్నమెంట్‌లో పురుషులు, మహిళలతో కూడిన పవర్‌గ్రిడ్‌లోని అన్ని ప్రాంతాల నుంచి జట్లు పాల్గొంటున్నాయి. 18జట్లు (11పురుషుల -4ఆటగాళ్లు, 7మహిళ జట్లు-ఇద్దరు ఆటగాళ్లు ) మొత్తం పురుషుల-మహిళల విభాగాల్లో వ్యక్తిగత మరియు జట్టు టైటిల్ కోసం పోరాడుతున్నారు. ఈమ్యాచ్‌లన్నింటిని హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ చెస్ అసోసియేషన్ సమన్వయం చేస్తుంది.

# అబ్బెబ్బే నాకు అలాంటి బలహీనత లేదు

## బుకాయిస్తున్న బాబర్!

**కొలంబియా:** శ్రీలంకపై పాకిస్థాన్ టెస్టుసిరీస్ నెగ్గింది. యేడాదిగా టెస్టు విజయం లేని పాక్‌కు ఇది శుభవార్తే. అయితే ఆ టీం కెప్టెన్, స్టార్ ప్లేయర్ బాబర్ ఆజమ్ మాత్రం ఈ సిరీస్‌లో తేలిపోయాడు. ఒక్కటంటే ఒక్క ఇన్నింగ్స్‌లో కూడా పెద్దగా ఆకట్టుకోలేదు. ముఖ్యంగా లంక స్పిన్నర్ ప్రభాత్ జయసూరియను బాబర్ ఏ మాత్రం ఎదుర్కోలేకపోయాడు. ఈ సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌ల్లో బ్యాటింగ్ చేసిన బాబర్ కేవలం 25.33 సగటుతో 76 పరుగులే చేశాడు. ఈ మూడు సార్లు ప్రభాత్ బౌలింగ్‌లోనే బాబర్ అవుటయ్యాడు. దీంతో ప్రభాత్‌ను బాబర్ ఎదుర్కొలేడని విమర్శలు వచ్చాయి. అయితే అలాంటిదేమీ లేదని బాబర్ తేల్చి చెప్పాడు. గతేడాది నుంచి ఇప్పటివరకు ప్రభాత్ బౌలింగ్‌లో బాబర్ ఏకంగా ఆరుసార్లు అవుటయ్యాడు. దీంతో బాబర్ బలహీనతను ప్రభాత్ పట్టేశాడని ఫ్యాన్స్ అంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యలు ఏ మాత్రం కరెక్ట్ కాదని బాబర్ అన్నాడు. ఒక మ్యాచ్‌లో ప్రభాత్ ఏకంగా 50 ఓవర్లు వేస్తే ఏదో ఒక టైంలో నేను పొరపాటు చేయడం సహజమే అని చెప్పాడు. తను శ్రీలంక బెస్ట్ బౌలర్లలో ఒకడు. తన బౌలింగ్‌లో నేను చాలాసార్లు అవుటవడం నిజమే. అయితే దీనిపై నేను కూడా బాగా వర్క్ చేశా. చివరి ఇన్నింగ్స్‌లో పరుగులు కూడా చేశా అని బాబర్ అన్నాడు. అలాగే కేవలం తను మాత్రమే ప్రభాత్ బౌలింగ్‌లో కొంత తడబడ్డానని, మిగతా పాక్ బ్యాటర్లు మాత్రం చెలరేగారని గుర్తుచేశాడు. నేనొక్కడినే ప్రభాత్ బౌలింగ్‌లో అవుటయ్యా. కానీ మా బ్యాటర్లు అతన్ని చక్కగా ఎదుర్కొవడమే కాదు. బాగా డామినేట్ చేశారు కూడా. ఇది ఒక కెప్టెన్‌గా మంచి పాజిటివ్ విషయమే అని నవ్వేశాడు.

# చిల్లర పోగేసి కొన్న లాటరీకి జాక్‌పాట్

**తిరువనంతపురం, జులై28:** అదృష్టం ఎప్పుడు ఎవరి తలుపు తడుతుందో చెప్పలేం. లక్ కలిసొస్తే రాత్రికి రాత్రే కోటీశ్వరులవుతారు. అది కొందరు మహిళల విషయంలో నిజమైంది. కనీసం ఒక్కొక్కరి చేతిలో రూ.25 రూపాయలు కూడా లేని 11 మంది మహిళలు తమ దగ్గరున్న చిల్లరంతా జమచేసి రూ.250తో లాటరీ టికెట్ కొన్నారు. అదృష్టం కలిసి రావడంతో వీరి టికెట్‌కే లాటరీ తగిలి ఏకంగా రూ.10 కోట్ల జాక్‌పాట్ కొట్టేశారు. కేరళలోని మలప్పురం జిల్లాలో గల పరప్పనగాడి మున్సిపాలిటీలో హరిత కర్మ సేన అనే విభాగం ఉంది. ఈ బృందంలోని సభ్యులు భూమిలో కలిసిపోని వ్యర్థాలను ఇళ్లు, ఆఫీసుల నుంచి సేకరించి రీసైక్లింగ్ కోసం యూనిట్లకు పంపిస్తారు. ఇందులో పనిచేస్తున్న 11 మంది మహిళలు కొద్ది వారాల క్రితం లాటరీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నారు. కానీ ఆ లాటరీ టికెట్ ధర రూ.250గా ఉంది. ఆ మహిళలెవరి వద్దా అంత మొత్తం డబ్బు లేదు. దీంతో తమ దగ్గరున్న చిల్లరంతా పోగు చేశారు. ఓ మహిళ అయితే ఆ చిల్లర కూడా లేక తెలిసిన వారి నుండి చేబదులు తీసుకుంది.

అలా ఆ 11 మంది రూ.250 జమచేసి లాటరీ టికెట్ కొన్నారు. కేరళ లాటరీ డిపార్ట్‌మెంట్ డ్రా తీయగా మహిళలు కొన్న టికెట్‌కు జాక్‌పాట్ తగిలింది. ఈ లాటరీ ప్రైజ్ మనీ రూ.10 కోట్లు కావడంతో ఆ మహిళల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. మేం అంతకుముందు కూడా చాలాసార్లు లాటరీ టికెట్ కొన్నాం. కానీ ఈ సారి మేమంతా డబ్బులు జమచేసుకున్న టికెట్‌కు లాటరీ తగిలింది. మాకు జాక్‌పాట్ తగలడం సంతోషంగా ఉంది. మేమంతా కుటుంబం కోసం ఎంతో కష్టపడుతున్నాం. మాకొచ్చే జీతం డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. ఆడపిల్లల పెళ్లిళ్లు,అప్పులు, చికిత్సలు ఇలా ఆర్థికంగా ఎన్నో సమస్యలున్నాయి. ఈ డబ్బుతో మా సమస్యలు తీరుతాయి అని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.


# చైనా కంపెనీ హాయర్ ఆఫీసుల్లో ఐటి సోదాలు!

**చైనా, జులై 28:** ఇటీవలి కాలంలో అనేక చైనా సంస్థలపై భారతదేశంలో ఆదాయపు పన్ను అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కొన్నింటిలో పన్ను అవకతవకలను వారు గుర్తించారు. చైనాకు చెందిన గృహోపకరణాల తయారీ సంస్థ హాయర్ కార్యాయాలపై ఆదాయపు పన్ను శాఖ శుక్రవారం దాడులు నిర్వహించింది. ప్రధానంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, పుణెతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో కంపెనీకి చెందిన ప్రాంగణాల్లో ఈ దాడులు కొనసాగుతున్నాయి. కంపెనీ పెద్దఎత్తున పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు అనుమానాల నేపథ్యంలో దాడులు కొనసాగుతున్నట్లు తెలిసింది. ఆదాయపు పన్ను శాఖ నిబంధనలకు అనుగుణంగా కంపెనీ ఆర్థిక రికార్డులు, లావాదేవీలు కొనసాగుతున్నాయా లేదా దానిపై పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ముంబై, పుణె రెండు ప్రాంతాల్లోనూ ఏకకాలంలో సోదాలు ప్రారంభమయ్యాయి. ఇవి ఇతర ప్రాంగణాల్లో కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. ఈ దాడులపై ఇప్పటి వరకు కంపెనీ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. గృహోపకరణాల మార్కెట్లో దేశంలో మంచి గుర్తింపును పొందిన హాయర్ ఇండియా చైనాకు చెందిన సంస్థ. ఇది ప్రపంచ వ్యాప్తంగా 14 యేళ్లుగా నంబర్‌వన్ బ్రాండ్‌గా కొనసాగుతోంది. ఈ క్రమంలో దేశంలో హాయర్ ఇండియా కోల్డ్ చైన్ సొల్యూషన్స్, మెడికల్ ఫ్రీజర్స్, కమర్షియల్ ఎయిర్ కండిషనింగ్ వంటి అనుబంధ విభాగాలను కూడా పరిశీలిస్తోంది. అలాగే రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ పై కూడా భారీగా పెట్టుబడిపెడుతోంది. ఇక్కడి అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులను ఆవిష్కరిస్తున్నట్లు కంపెనీ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం విదితమే.




# రతన్‌టాటాకు 'ఉద్యోగ రత్న' అవార్డు

**ముంబై, జులై 28:** టాటా గ్రూపు అధినేత రతన్ టాటా దేశానికి అందిస్తున్న సేవల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వివిధ కంపెనీలు నెలకొల్పి, లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ఆ సంస్థలు ఇండియా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. దేశ, విదేశాల్లో పలు అవార్డులు, రివార్డులు ఆయనకు దాసోహం అయ్యాయి. తాజాగా మరో అవార్డు ఆయన ఖాతాలో చేరింది. 'మహారాష్ట్ర భూషణ్' తరహాలో 'ఉద్యోగ రత్న' పేరిట మరో ప్రఖ్యాత అవార్డును ఆ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటాకు తొలి అవార్డును ఇస్తున్నట్లు వెల్లడించింది. పరిశ్రమల విభాగంలో దీనిని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. అయితే రతన్ టాటాకు తొలి అవార్డు ఇవ్వాలన్న నిర్ణయంపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. సాహిత్యం, కళలు, సైన్స్ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మహారాష్ట్ర భూషణ్ అవార్డును ప్రభుత్వం అందచేస్తోంది. ఇదేక్రమంలో ఈ యేడాది నుంచి ఉద్యోగరత్నను కూడా ఇవ్వనున్నారు. ఏదేమైనా మొదటి అవార్డును సరైన లెజెండ్‌కు ఇవ్వడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తంచేస్తున్నాయి. దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో టాటా గ్రూప్ ఒకటి. అంచెలంచెలుగా దానిని అభివృద్ధి చేస్తూ, విజయవంతంగా ముందుకు తీసుకెళ్లడంలో రతన్ టాటా ప్రధాన పాత్ర పోషించారు. ఇప్పటికీ గ్రూప్ గౌరవ చైర్మన్‌గా ఆయన కొనసాగుతున్నారు. అయినప్పటికీ ఎంతో సింపుల్ జీవన విధానంలో పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.



# ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా లాభం రూ.93 కోట్లు

**ముంబై, జులై 28:** ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా కంపెనీ ఈ ఆర్థిక సంవత్సరం ఫలితాలను విడుదల చేసింది. ఫలితాల తర్వాత కంపెనీ షేర్లలో భారీ ర్యాలీకి కారణమైంది. కొత్త ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నికర ఆదాయం యేడాది ప్రాతిపదికన 36 శాతం పెరగడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఇంట్రాడేలో స్టాక్ గరిష్టంగా రూ.689.15 మార్కును తాకింది. దీంతో కంపెనీపై బెట్టింగ్ పెట్టే ఇన్వెస్టర్ల సంఖ్య భారీగా పెరుగుతోంది. కంపెనీ త్రైమాసిక పనితీరు ఆదాయం 19 శాతం పెరిగి రూ.644 కోట్లకు చేరుకున్నట్లు కంపెనీ ప్రకటిం చింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఇంటెలెక్ట్ డిజైన్ ఎరీనా ఆదాయం కేవలం రూ.540 కోట్లుగా ఉంది. అలాగే ఈ యేడాది జూన్ త్రైమాసికం నికర లాభం రూ.93 కోట్లు కాగా, గత యేడాది ఇదే కాలంలో నికర లాభాలు 69 కోట్ల రూపాయలుగా ఉన్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రపంచవ్యాప్తంగా కొత్త డీల్స్ కుదుర్చుకోవడం ఆదాయాల పెరుగుదలకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. ఎవరైనా ఇన్వెస్టర్ ఈ కంపెనీ షేర్లలో ఆరు నెలల కిందట పెట్టుబడి పెట్టి దానిని ఇప్పటి వరకు కొనసాగించి ఉన్నట్లయితే వారు దాదాపు 58 శాతం రాబడిని పొందేవారు. పైగా ప్రపంచవ్యాప్తంగా కొన్ని సెంట్రల్ బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా, దేశ విదేశాలకు చెందిన ప్రైవేటు బ్యాంకులకు అవసరమైన సాఫ్ట్‌వేర్లను ఈ ప్రొడక్ట్ బేస్డ్ కంపెనీ తయారుచేస్తుంటుంది. ఆర్‌బిఐ ఈ సంస్థకు అనేక సంవత్సరాలు నమ్మదగిన కస్టమర్‌గా కొనసాగడం కంపెనీకి మంచి గుర్తింపును తెచ్చిందని చెప్పుకోవచ్చు.




# వాణిజ్యం

# భారత్‌లో 'ఎఎండి' భారీ పెట్టుబడులు


**న్యూఢిల్లీ, జులై 28:** భారత్‌లో వచ్చే ఐదేళ్లలో 400 మిలియన్ డాలర్లు అంటే రూ.3,200 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు సెమీకండక్టర్ల తయారీ దిగ్గజ సంస్థ ఎఎండి (అడ్వాన్స్‌డ్ మైక్రో డివైజెస్) శుక్రవారం ప్రకటించింది. తాజాగా గుజరాత్‌లోని గాంధీనగర్‌లో జరుగుతున్న 'సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023'లో ప్రధాని నరేంద్రమోడీ సమక్షంలో ఎఎండి ఈ ప్రకటన చేసింది. ఈ పెట్టుబడుల్లో భాగంగా బెంగళూరులో ఎఎండి క్యాంపస్ నిర్మించనున్నట్లు పేర్కొంది. దీనిలో కంపెనీకి చెందిన అతిపెద్ద డిజైనింగ్, ఆర్‌అండ్‌డి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2028 నాటికి మూడు వేల మంది ఇంజినీర్లకు ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మార్క్ పేపర్‌మాస్టర్ పేర్కొన్నారు. '2001లో అతి తక్కువ మంది ఉద్యోగులతో ప్రారంభించాం. ఇప్పుడు 6,500 మంది ఉన్నారు. స్థానికంగా మా సమర్థ నాయకత్వంతో భారత్‌లో ఎఎండి తనదైన ముద్ర వేస్తోంది' అని మార్క్ వెల్లడించారు. సరికొత్త ఎఎండి క్యాంపస్‌ను 2023 పూర్తయ్యే లోపు ప్రారంభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేసింది. భారీ ల్యాబ్‌తో పాటు టీమ్ వర్క్‌ను వేగవంతం చేసేందుకు




అవసరమైన అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉంటాయి' అని ఎఎండి వెలువరించిన ప్రకటనలో పేర్కొంది. 5 లక్షల చదరపు అడుగుల్లో నిర్మిస్తున్న ఈ క్యాంపస్ అందుబాటులోకి వస్తే దేశవ్యాప్తంగా బెంగళూరు, ఢిల్లీ, గురుగావ్, హైదరాబాద్, ముంబైల్లో 10 చోట్ల ఎఎండి క్యాంపస్‌లున్నట్లవుతుంది. సెమీకాన్ ఇండియా కాన్ఫరెన్స్ 2023లో ఇన్వెస్టర్లను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించారు. దేశీయంగా సెమీ కండక్టర్ ప్లాంట్ ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వం తరఫున 50శాతం ఆర్థిక సాయం అందిస్తామని ఈ సందర్భంగా మోడీ తెలిపారు. భారతీయుల కోసం సెమీకండక్టర్ల తయారీ వ్యవస్థను నెలకొల్పాలి. తొలుత ఎవరు ముందుకొస్తారో వారికే తొలి అడుగు ఆధిక్యం లభిస్తుంది. భారత్ వేగంగా సాంకేతికతను అందిపుచ్చుకొని అన్వయించుకొంటుంది. గ్రామాల్లో కూడా చౌకగా లభించే ఇంటర్నెట్, నాణ్యమైన డిజిటల్ ఇన్‌ఫ్రా, నిరంతరం విద్యుత్తు సరఫరాతో భారత్‌లో డేటా వినియోగం ఎక్కువగా ఉంది' అని అన్నారు.


# క్రిప్టో బిలియనీర్ దారుణ హత్య!

**అర్జెంటీనా, జులై 28:** అర్జెంటీనాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రిప్టో కరెన్సీ ఇన్ఫ్లుయెన్సర్, బిలియనీర్ ఫెర్నాండో పెరెజ్ అల్గాబా దారుణ హత్యకు గురయ్యాడు. వారం రోజులుగా ఆయన కనిపించకుండా పోయారు. చివరకు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లోని ఒక కాలువ పక్కన విగత జీవిగా కనిపించాడు. ఒక సూట్ కేసులో ముక్కలు ముక్కలుగా చేయబడిన ఆయన శరీర భాగాలను గుర్తించారు. కొంతమంది పిల్లలు ఆడుకుంటుండగా వారికి రెడ్ కలర్ సూట్ కేసు కనిపించింది. ఈ విషయాన్ని వారు వారి తల్లి దండ్రులకు తెలిపారు. వారు ఈ విషయాన్ని పోలీసులకు తెలియచేశారు. పోలీసులు సూట్ కేసును తెరిచి చూడగా అందులో ఫెర్నాండో కాళ్లు, ఒక చేయి, కొన్నిభాగాలు కనిపించాయి. మరో చేయిని కాలువ సమీపంలో పోలీసులు గుర్తించారు. ఆ తర్వాత అతని తల, ఇతర భాగాలను కూడా గుర్తించారు. శరీర భాగాలను అటాప్సీకి పంపించగా కీలక విషయాలు వెలుగుచూశాయి. ఒక ప్రొఫెషనల్ ఆయన శరీరాన్ని ముక్కలు చేశాడని తేలింది. ఆయన శరీరాన్ని ముక్కలుగా నరికే ముందు మూడు సార్లు ఆయనను తుపాకీతో కాల్చారు. ఫింగర్ ప్రింట్స్, శరీరంపై ఉన్న టాటూల ఆధారంగా అది ఫెర్నాండో డెడ్ బాడీ అని నిర్ధారించారు.



# ఇండిగోకు డిజిసిఎ రూ.30 లక్షల ఫైన్

**న్యూఢిల్లీ, జులై 28:** ప్రముఖ దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) జరిమానా విధించింది. కార్యకలాపాలు, శిక్షణ, ఇంజినీరింగ్ విధానాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్‌లో వ్యవస్థీకృత లోపాలను గుర్తించిన డిజిసిఎ, రూ.30 లక్షల జరిమానా చెల్లించాలని ఇండిగోను ఆదేశించింది. ఈ మేరకు నియంత్రణ సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల ఇండిగోకు చెందిన ఏ321 విమానం తోక భాగం రన్‌వేను తాకింది. ఈ యేడాది తొలి ఆరు నెలల్లో ఇలాంటి ఘటన నాలుగు సార్లు చోటు చేసుకుంది. దీంతో డిజిసిఎ ఎయిర్‌లైన్స్‌పై ప్రత్యేక ఆడిట్ చేపట్టింది. ఈ తనిఖీల్లో సంస్థ కార్యకలాపాలు, ఇంజినీరింగ్, శిక్షణ, ఫ్లైట్ డేటా మనిటరింగ్ వంటి విధానాల డాక్యుమెంటేషన్‌ను పరిశీలించింది. ఈ డాక్యుమెంటేషన్‌లో కొన్ని వ్యవస్థీకృత లోపాలు ఉన్నట్లు డిజిసిఎ గుర్తించింది. దీనిపై వివరణ ఇవ్వాలని ఆ మధ్య ఇండిగోకు షోకాజ్ నోటీసులు జారీచేసింది. దీంతో ఎయిర్‌లైన్ తమ స్పందనను సమర్పించింది. దీన్ని పలు స్థాయిల్లో పరిశీలించిన డిజిసిఎ, ఇండగో స్పందనతో సంతృప్తి చెందలేదు. ఈ క్రమంలోనే విమానయాన సంస్థకు 30 లక్షల రూపాయలు ఫైన్ విధిస్తున్నట్లు డిజిసిఎ తాజా ప్రకటనలో వెల్లడించింది.




# స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జులై 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టపోయాయి. ఉదయం సెన్సెక్స్ 66,266 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు చివరికి సెన్సెక్స్ 106.62 పాయింట్లు క్షీణించి 66,160.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.85 పాయింట్లు క్షీణించి 19,646.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో విలువ రూ.82.25గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు క్షీణించాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.